WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శనివారం, సెప్టెంబర్ 28, 2024 | సంపుటి - 21 | సంచిక 11 | వెల - 7 | పేజీలు - 12

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam


## పెండింగ్ బిల్లుల లొల్లి



- అభివృద్ధి పనులు చేసి ఏళ్లు గడిచినా జరగని చెల్లింపులు
- వడ్డీలు కట్టలేక ఆగమవుతున్నాం
- పదవి ఉన్నప్పుడు చేసిన అప్పులతో పరువు పోవట్టే
- ఆందోళనలు చేసినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మాజీ సర్పంచుల ఆవేదన
- రాష్ట్రవ్యాప్తంగా రూ.1300 కోట్లు చెల్లించాల్సి ఉందని వెల్లడి

వివరాలు 3లో..

**పెద్దపల్లి ప్రతినిధి (నినాదం):**
గ్రామాల అభివృద్ధిని కాంక్షించి ప్రథమ పౌరులుగా తమదే బాధ్యత అనుకుని పనులు చేశారు. అభివృద్ధి పనులకు రూ.లక్షల్లో ఖర్చు చేశారు. తీరా బిల్లులు రాక ఘొల్లుమంటున్నారు. పదవిలో ఉన్నప్పుడు చేసిన అప్పులతో పరువు పోయే పరిస్థితి వచ్చిందని పలువురు తాజా మాజీ సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో తాజా మాజీ సర్పంచులు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతం. పదవీకాలం ముగిసి ఎనిమిది నెలల గడిచినా పెండింగ్ బిల్లుల కోసం ఎదురుచూపులు చూస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.1300 కోట్ల మేరకు పెండింగ్ బిల్లులు చెల్లించాల్సి ఉందని సర్పంచుల సంఘం నాయకులు చెబుతున్నారు.

## వంటింట్లో నూనెల మంట

### భారీగా పెరిగిన వంటనూనెల ధరలు

### లీటర్ ఆయిల్‌పై రూ.20 వరకు పెరుగుదల



వివరాలు 4లో..

**న్యూఢిల్లీ, నినాదం:**
పండుగ సీజన్‌లో వంటనూనెలు మంటపెడుతున్నాయి. వంట చేసుకోవాలంటేనే ఆలోచించాల్సి వస్తోంది. దసరా, దీపావళి వంటి కీలక పండుగల సమయంలో వంట నూనెల ధరలు భారీగా పెరగడం ఆందోళనకు గురి చేసింది. లీటర్ సన్‌ఫ్లవర్ ఆయిల్ ప్యాకెట్ ఏకంగా 130 రూపాయలకు చేరింది. రిటైల్‌గా వెల్లుల్లి 450 కిలో అమ్ముతున్నారు.

## మంత్రి పొంగులేటి నివాసాలపై ఈడీ దాడులు

- పలుచోట్ల ఏక కాలంలో దాడులు
- ఢిల్లీ నుంచి వచ్చిన ప్రత్యేక బృందాలతో సోదాలు



తరువాయి 2లో..

**హైదరాబాద్,సెప్టెంబర్27(నినాదం):**
తెలంగాణ రెవెన్యూ, పౌరసరఫరాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి నివాసాల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు సోదాలు చేపట్టారు. ఢిల్లీ నుంచి వచ్చిన అధికారుల బృందం ఏకకాలంలో 15 చోట్ల తనిఖీలు చేస్తోంది. గత ఎన్నికల సమయంలో పొంగులేటి శ్రీనివాస రెడ్డి నివాసాల్లో అధికారులు సోదాలు చేపట్టారు. జూబ్లీహిల్స్‌లోని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఇంట్లో ఈడీ అధికారులు తనిఖీలు చేపట్టారు. హిమాయత్ సాగర్‌లో గల ఫామ్ హౌస్, పొంగులేటి శ్రీనివాస రెడ్డి కూతురు, బంధువుల ఇళ్లలో రైడ్స్ కొనసాగాయి.

## హైడ్రా కమిషనర్‌కు హైకోర్టు నోటీసులు

### అమీన్‌పూర్ కూల్చివేతల ఘటనలో..



**హైదరాబాద్,సెప్టెంబర్27(నినాదం):**
అమీన్‌పూర్ చెరువుకు సంబంధించిన కేసు విషయంలో విచారణ చేపట్టిన హైకోర్టు.. హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు నోటీసులు జారీ చేసింది. హైడ్రా కమిషనర్ సోమవారం విచారణకు హాజరుకావాలని ఆదేశించింది. అమీన్‌పూర్ చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉందని ఇటీవల ఓ భవనాన్ని హైడ్రా సిబ్బంది కూల్చివేశారు. కోర్టులో కేసు పెండింగ్‌లో ఉందని చెప్పినా పట్టించుకోకుండా కూల్చేశారని బాధితుడు హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. దీనిపై హైడ్రా కమిషనర్ వివరణ ఇవ్వాలని సూచించిన హైకోర్టు.. నేరుగా లేదా ఆన్‌లైన్ విచారణకు హాజరు కావాలని ఆదేశించింది.



దేవర బెనిఫిట్ షో ఆలస్యం..

## థియేటర్ ధ్వంసం

- పాల్వంచలో కట్టలు తెంచుకున్న అభిమానుల ఆగ్రహం

- భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి(నినాదం)

2లో..







# నీలి విప్లవంపై నీలి నీడలు..

చేప పిల్లల పంపిణీపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయకపోవడంతో నిరాశలో మత్స్యకారులు

## చేప పిల్లల పంపిణీలో జాప్యం

- నిండిన చెరువులు.. జలాశయాలు
- టెండర్లు పూర్తయినా పంపిణీలో ఆలస్యం
- మూడు మాసాలుగా మత్స్యకారుల ఎదురుచూపులు

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):**
తెలంగాణలో మత్స్యకారులకు ఉచిత చేప పిల్లల పంపిణీపై నీలి నీడలు కమ్ముకున్నాయి. చెరువులు, జలాశయాల్లో చేప పిల్లలు పెంచి మత్స్యకారులకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే సంకల్పంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన ఉచిత చేప పిల్లల పంపిణీ ఆలస్యమవుతోంది. వర్షాకాలం ప్రారంభమైన తర్వాత జూన్, జూలై మాసాల్లోనే ఈ ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉండగా ఈసారి మాత్రం చేప పిల్లల పంపిణీలో ఆలస్యం జరుగుతోంది. తెలంగాణ రాష్ట్రంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలో ప్రతి ఏటా చేప పిల్లల పంపిణీకి జూలై మాసంలోపే టెండర్లు పూర్తి చేసి మత్స్యకారులకు చేప పిల్లలు పంపిణీ చేసేవారు. అధికారికంగా చెరువులు, జలాశయాల్లో చేప పిల్లలను వదిలేవారు. కానీ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ కార్యక్రమ నిర్వహణలో జాప్యం జరుగుతోంది. గత నెల వరకు టెండర్ల ప్రక్రియ పూర్తి కాకపోవడం, చేప పిల్లల పంపిణీపై స్పష్టమైన ప్రకటన ప్రభుత్వం చేయకపోవడంతో మత్స్యకారుల్లో నిరాశ మొదలైంది. గత మూడు మాసాలుగా చేప పిల్లల పంపిణీ ఎప్పుడు చేస్తారనే ఎదురు చూపులే మిగిలాయి.

### టెండర్ల ప్రక్రియలో ఆలస్యం..

**జూన్, జూలై మాసాల్లోనే చేప పిల్లల పంపిణీకి సంబంధించిన టెండర్లు పూర్తి చేయాల్సి ఉండగా ఈసారి ఆలస్యం జరిగింది. గత కొద్ది రోజుల క్రితం టెండర్లు పూర్తి కాగా చేప పిల్లల పంపిణీ ప్రక్రియపై అధికారులు దృష్టి పెట్టారు. అయితే టెండర్ల ప్రక్రియ పూర్తయినప్పటికి సదరు కాంట్రాక్టర్ ఐదు శాతం ముందుగానే డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. కానీ డిపాజిట్ చేయడంలో ఆలస్యం కావడంతో చేపపిల్లల పంపిణీలో జాప్యం జరుగుతున్నట్లు తెలుస్తోంది.**

### రెండు జిల్లాల పరిధిలో 177 సొసైటీలు..

జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల వ్యాప్తంగా 177 మత్స్యకారుల సొసైటీలు ఏర్పాటు చేసుకున్నారు.

2లో..

### ప్రాజెక్టులపై ఆశలు నిరాశేనా..

భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా మత్స్యకారులు ఎక్కువగా ఉపాధి పొందేవారు. కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌లలో నీరు నిండు కుండలా ఉండేది. బరాజ్‌లలో చేప పిల్లలను వేయడం ద్వారా తక్కువ సమయంలో చేపలకు ఎదుగుదల ఉండేది. దీంతో ఎంతో మంది మత్స్యకారులు బరాజ్‌లలో చేపలు పట్టి ఉపాధి పొందేవారు. కానీ ఈసారి బరాజ్‌ల గేట్లు తెరిచి నీటిని దిగువకు వదిలేయడంతో నీరు నిల్వ ఉండటం లేదు. దీంతో మత్స్యకారులు ప్రాజెక్టులపై పెట్టుకున్న ఆశలు నిరాశే అయ్యాయి.

## పర్యాటక ప్రాంతాలుగా చారిత్రక భవనాలు

- హైదరాబాద్ సంస్కృతిని ప్రతిబింబించే కట్టడాల పరిరక్షణ
- పురాతన మెట్ల బావుల పునరుద్ధరణ కోసం సీఐఐ ఒప్పందం
- మూసీ ప్రక్షాళన ప్రతిష్టాత్మకంగా తీసుకున్నామన్న సిఎం రేవంత్



**హైదరాబాద్,సెప్టెంబర్27(నినాదం):**
మూసీ పరివాహక ప్రాంతంలో చారిత్రాత్మక భవనాలను పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ సంస్కృతిని ప్రతిబింబించే కట్టడాల పరిరక్షణకు ముందుకు రావాలని ఆయన పారిశ్రామికవేత్తలకు సూచించారు. రాష్ట్రంలో సంక్షేమంతో పాటు పర్యాటక రంగాన్ని కూడా ముందుకు తీసుకెళతామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ లోని పలు పురాతన మెట్ల బావుల పునరుద్ధరణ కోసం సీఐఐ తో రాష్ట్ర పర్యాటక శాఖ శుక్రవారం ఒప్పందం చేసుకుంది. కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మూసీ ప్రక్షాళన కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. గత ప్రభుత్వాల నిర్లక్ష్యంగా కారణంగా నగరంలోని అనేక చారిత్రక కట్టడాలు శిథిలావస్థకు చేరుకున్నాయని సీఎం అన్నారు.

2లో..

## నేడు నగరానికి రాష్ట్రపతి

### ముర్ము రాక సందర్భంగా ట్రాఫిక్ ఆంక్షలు

**హైదరాబాద్, నినాదం:**
రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఒకరోజు పర్యటనకు శనివారం హైదరాబాద్‌కు రానున్నారు. ఇక్కడ నల్సార్ వర్సిటీ స్నాతకోత్సవంలో పాల్గొంటారు. దీంతో ఆమె పర్యటన సందర్భంగా పలుచోట్ల ఆంక్షలు విధించారు. బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో పోలీస్, రెవెన్యూ, ఆర్ అండ్ బీ, వైద్య ఆరోగ్యశాఖ, అగ్నిమాపక, అటవీ, విద్యుత్, తదితర శాఖల ఏర్పాట్లపై కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సమీక్ష నిర్వహించారు. రోడ్లపై ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నం కాకుండా భద్రతా ఏర్పాట్లు, బందోబస్తును పర్య

▸▸తరువాయి2లో..

## మూసీ ప్రక్షాళన ఉద్రిక్తం

- సర్వేను అడ్డుకున్న నిర్వాసితులు
- పెట్రోల్ పోసుకుని యువకుడి ఆత్మహత్యాయత్నం
- ఏళ్లుగా ఇక్కడే స్థలాలు కొనుక్కుని ఉంటున్నామని వెల్లడి
- రజేంద్రనగర్ వద్ద రోడ్డెక్కి ధర్నాకు దిగడంతో ట్రాఫిక్ జామ్

2లో..



## ఎనుముల కాదు.. ఎగవేతల రేవంత్ రెడ్డి

- అన్ని హామీలను ఎగవేస్తున్న సిఎం
- సిద్దిపేట రైతు ధర్నాలో హరీష్ రావు

**సిద్దిపేట, నినాదం:** ఈ రాష్ట్ర సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి కాదు.. ఎగవేతల రేవంత్ రెడ్డి అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్ర విమర్శలు చేశారు. రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ సర్కార్‌కు హరీశ్‌రావు డెడ్‌లైన్ విధించారు.

2లో..

## పేదల కన్నీళ్లతో ఆడుకుంటే పతనం తప్పదు

- పేదలను రోడ్డున పడేసే చర్యలు ఆపాలి
- హైడ్రా పేరుతో సామాన్యులకు ఇక్కట్లు
- బాధితులకు అండగా నిలిచిన ఎంపి ఈటెల



**హైదరాబాద్, నినాదం:**
హైడ్రా పేరుతో రేవంత్‌రెడ్డి సర్కార్ డ్రామాలు ఆడుతోందని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ విమర్శలు చేశారు. పేదలను రోడ్డున పడేసే చర్యలు ఆపాలని డిమాండ్ చేశారు. ఏళ్లుగా ఉంటున్న వారిని ఎలా ఖాళీ చేయిస్తారని ప్రశ్నించారు. ప్రజలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నారని మండిపడ్డారు. మాజీ ఆర్థిక మంత్రిగా చెబుతున్నాను... రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిపోయింది. అప్పుల ఊబిలో రాష్ట్రం కురుకుపోయిందని అన్నారు.పేదల కన్నీళ్లతో ఆడుకుంటే రేవంత్ ప్రభుత్వానికి పతనం

2లో..

## ఫారెస్ట్ అధికారులపై హత్యాయత్నం

### చెట్లు నరికి వేస్తుండగా అడ్డుకున్న అధికారులు

### అధికారులపై జేసీబీ యజమాని దాడి

- గాయపడ్డ అధికారులను ఆస్పత్రికి తరలింపు
- దాడిని ఖండించిన ఫారెస్ట్ ఉద్యోగుల సంఘం
- ఉద్యోగులపై దాడులు చేస్తే చట్టరీత్య చర్యలు తప్పవు
- కలెక్టర్ దివాకర టి.ఎస్.

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, 27(నినాదం):**
అక్రమంగా చెట్లను నరికివేస్తున్న వారిని అడ్డుకునేందుకు ప్రయత్నించిన ఫారెస్టు అధికారులపై హత్యాయత్నం చేసిన సంఘటన రాష్ట్ర వ్యాప్తంగా కలకలం రేపుతోంది. శుక్రవారం ములుగు జిల్లా తాడ్వాయి రేంజ్ పరిధిలోని దామరవాయి అటవీ ప్రాంతంలో జరిగిన ఈ దాడిలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ వినోద్ కుమార్, బీట్ ఆఫీసర్ శరత్ చంద్రలు తీవ్రంగా గాయపడ్డారు. బీట్ ఆఫీసర్ సుమన్ సెల్‌ఫోన్‌ని ధ్వంసం చేశారు. తీవ్ర గాయాల పాలైన అటవీశాఖ అధికారులను సిబ్బంది వెంటనే వరంగల్ ఆస్పత్రికి తరలించారు. అటవీ అధికారుల కథనం ప్రకారం గురువారం అర్ధరాత్రి తాడ్వాయి రేంజ్ పరిధిలోని దామరవాయి అటవీ ప్రాంతంలో అక్రమంగా చెట్లను నరికి భూమి చదును చేస్తున్నారనే సమాచారం మేరకు ఫారెస్ట్ అధికారులు వినోద్, శరత్ చంద్ర, సుమన్, జీపు డ్రైవర్ రాజేందర్, బేస్‌క్యాంప్ సిబ్బంది ఎట్టి శ్రీనులు ఘటనా స్థలానికి చేరుకున్నారు.

2లో..



వినోద్ కుమార్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్..



సతీష్ చంద్ర, బీట్ ఆఫీసర్



## పర్యాటక ప్రాంతాలుగా చారిత్రక భవనాలు

ప్రస్తుతం పాత అసెంబ్లీ భవనాన్ని పునరుద్దరిస్తున్నామని, త్వరలోనే అందులో శాసన మండలి ఏర్పాటు చేయనున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడిరచారు. ప్రస్తుతం శాసనమండలి ఉన్న జూబ్లీ హాల్ కు చారిత్రక ప్రాధాన్యత ఉందన్నారు. ప్రత్యేక టెక్నాలజీతో ఆ భవనాన్ని నిర్మించారని, భవిష్యత్తులో దాన్ని పరిరక్షించాల్సిన అవసరముందని సీఎం అభిప్రాయపడ్డారు. జూబ్లీహాల్ ను దత్తత తీసుకొని పరిరక్షించాలని ఆయన సీఐఐకి సూచించారు. ఉస్మానియా ఆస్పత్రి భవనాన్ని పరిరక్షిస్తామని, ఇందుకోసం చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఉస్మానియా ఆస్పత్రిని గోషామహల్ స్టేడియానికి తరలిస్తున్నట్లు సీఎం వివరించారు. హైకోర్టు భవనాన్ని కూడా రక్షించాల్సిన అవసరముందని సీఎం అన్నారు. రాజేంద్రనగర్ లో హైకోర్టు నూతన భవనం నిర్మాణం కోసం 100 ఎకరాల స్థలాన్ని కేటాయించినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. హైదరాబాద్ సిటీ కాలేజ్ భవనంతో పాటు పురానాపూల్ బ్రిడ్జి వంటి చారిత్రక కట్టడాలను పరిరక్షించు కోవాల్సిన అవసరముందన్నారు. ఇప్పటికే చార్మినార్ పరిరక్షణ ప్రాజెక్ట్ కొనసాగుతోందన్నారు. నగరంలో పురాతన మెట్ల బావులను పునరుద్ధరించి పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దడానికి పలువురు పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వారు ఒప్పంద పత్రాలు అందజేశారు. ఉస్మానియా యూనివర్సిటీలోని మహాలఖా మెట్ల బావి పునరుద్దరణకు ఇన్ఫోసిస్ సంస్థ ఒప్పందం చేసుకుంది. సాయి లైఫ్ సంస్థ మంచిరేవుల మెట్ల బావిని దత్తత తీసుకుంది. భారత్ బయోటెక్ సంస్థ సాలార్ జంగ్, అమ్మపల్లి బావులను పునరుద్దరించనున్నది. అడిక్‌మెట్ మెట్ల బావిని దొడ్ల డైరీ, ఫలక్ నుమా మెట్ల బావిని టీజీ ఆర్టీసీ, రెసిడెన్సీ మెట్ల బావిని కోఠి ఉమెన్స్ కాలేజీ పునరుద్దరించనున్నది. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఉచితంగా రాష్ట్రంలో పర్యాటక, చారిత్రక ప్రాంతాలను సందర్శించే అవకాశం కల్పిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఇందుకోసం తెలంగాణ దర్శిని కార్యక్రమాన్ని తీసుకువచ్చామని, దానికి సంబంధించిన జీవోను ఇప్పటికే జారీ చేశామన్నారు. చారిత్రక, పర్యాటక ప్రాంతాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం కోసం తెలంగాణ దర్శిని తీసుకుని వచ్చినట్లు సీఎం వివరించారు. కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, టూరిజం ప్రిన్సిపల్ సెక్రటరీ వాణీప్రసాద్, సీఐఐ తెలంగాణ ఛైర్మన్ సాయి ప్రసాద్, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, ముఖ్యమంత్రి ఓఎస్డీ వేముల శ్రీనివాసులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి నివాసాలపై ఈడీ దాడులు

పొంగులేటి శ్రీనివాస రెడ్డికి చెందిన రాఘవ కన్ స్ట్రక్షన్స్ ఇన్ ఫ్రా కార్యాలయాల్లో ఈడీ అధికారులు సోదాలు చేపట్టారు. కంపెనీ ఎండీ, డైరెక్టర్ల నివాసాలు, కార్యాలయాల్లో 15 బృందాలు తనిఖీలు చేపట్టింది. ఖమ్మంలో ఉన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ ఇంటిలో రైడ్స్ కొనసాగుతున్నాయి. ఢల్లీ జోనల్ అధికారులు తనిఖీలు చేపట్టారని తెలిసింది. నారాయణ పేట` కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును రాఘవ కన్ స్ట్రక్షన్ కంపెనీ దక్కించుకుంది. దీనికి సంబంధం లేదని తెలుస్తోంది. గత ఎన్నికలకు ముందు కూడా పొంగులేటి ఇళ్లు, కార్యాలయాలపై దాడులు జరిగిన సంగతి తెలిసిందే. ఇప్పుడు జరుగుతున్న రైడ్స్ దానికి కొనసాగింపు అని తెలుస్తోంది. పొంగులేటి శ్రీనివాస రెడ్డి కుమారుడు హర్ష రెడ్డి చిన్న వయస్సులోనే బిలియనీర్‌గా మారారు. రాఘవ కన్ స్ట్రక్షన్స్ వ్యవహారాలను ఆయనే పర్యవేక్షిస్తున్నారు. హర్ష రెడ్డి పేరుతో రూ.1300 కోట్ల ఆస్తులు ఉన్నాయి. ఇది చర్చానీయాంశం అవుతుంది. ఆ క్రమంలో వరసగా ఈడీ రైడ్స్ జరగడం చర్చకు దారితీస్తోంది.

## పేదల కన్నీళ్లతో ఆడుకుంటే పతనం తప్పదు

తప్పదని ఎంపీ ఈటల రాజేందర్ వార్నింగ్ ఇచ్చారు. హైడ్రాను నియమించిన రోజే ఇది డ్రామా అని చెప్పానని అన్నారు. హైడ్రా అధికారులు చెబుతున్న లెక్కల ప్రకారం చెరువులు, కుంటలు చుట్టూ ఉంది.. ప్రభుత్వ భూమి కాదని స్పష్టం చేశారు. ఎన్నో ఏళ్లుగా ఉన్న పేదల ఇళ్లను కూల్చవద్దని ఎంపీ ఈటల రాజేందర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు. చైతన్యపురి డివిజన్ న్యూ మారుతి నగర్ మూసీ పరిసర ప్రాంతాల్లో ఈటల రాజేందర్ శుక్రవారం పర్యటించి బాధితులకు అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ... పేదలపై కనికరం లేకుండా రేవంత్ ప్రభుత్వ చర్యలు ఉన్నాయని ధ్వజమెత్తారు. జొన్నల బండ వద్ద మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చారని వాటిని కూడా కూల్చేందుకు రేవంత్ ప్రభుత్వం పనులు చేస్తోందని ఈటల రాజేందర్ అన్నారు. మూసీని సుందరీకరణ చేస్తే తమకు ఇబ్బంది లేదు... కానీ ఎన్నడో భూమి కొన్న వారు ఇప్పటికీ ఈఎంఐలు కడుతున్నారని తెలిపారు. లక్షలు పెట్టి కొన్న ఇళ్లకు డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తామనడ భావ్యంకాదని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఈ ప్రాంతాల్లోకి ఏనాడూ మూసీ నుంచి వరద నీరు రాలేదని తెలిపారు. హైడ్రా పేరుతో రేవంత్ ప్రభుత్వం బస్తీ ప్రజలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోందని ఎంపీ ఈటల రాజేందర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ మాటలు నమ్మినందుకు ప్రజలకు ప్రశాంతత లేకుండా చేస్తున్నారని ఎంపీ ఈటల రాజేందర్ మండిపడ్డారు. ఖబడ్దార్ రేవంత్.. ప్రజలను ఇబ్బంది పెట్టే పనులు మానుకోవాలని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వానికి ఈ అంశంపై నివేదిక ఇస్తామని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. చట్టాలు, జడ్జీల మీద నమ్మకం లేకుండా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పని చేస్తున్నారని ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. తెలంగాణ రేవంత్ జాగిర్ కాదని... ప్రజలు ఓట్లు వేస్తే సీఎం అయ్యారన్న విషయం గుర్తుపెట్టుకుని మసలుకోవాలని ఈటల సూచించారు. ప్రజల మీద దౌర్జన్యం చేయడం సరికాదని అన్నారు. అవసరమైతే లక్షలాది మందితో రేవంత్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని వార్నింగ్ ఇచ్చారు. హైడ్రా విషయంలో హైకోర్టుకు వెళ్తామని.. తాము చూస్తూ కూర్చోమని ఎంపీ ఈటల రాజేందర్ హెచ్చరించారు. బాధితులకు న్యాయం జరిగేలా రేవంత్‌రెడ్డి చర్యలు తీసుకోవాలని కోరారు.

## నేడు నగరానికి రాష్ట్రపతి

వేక్షించాలని పోలీసులకు సూచించారు. అనంతరం రాష్ట్రపతి నిలయంలో ఏర్పాటు చేసిన 8 రాష్ట్రాలకు సంబంధించిన స్టాళ్లను, 4 ఫుడ్ కోర్టులను, మీడియా సెంటర్‌ను, ఇతర స్టాళ్లను పరిశీలించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటన సందర్భంగా శనివారం నగరంలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలుంటాయని అడిషనల్ సీపీ ట్రాఫిక్ విశ్వప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 28న ఉదయం 9 గంటల నుంచి బేగంపేట, హెచ్‌పీఎస్, పీఎన్‌టీ జంక్షన్, రసూల్‌పురా, సీటీవో ప్లాజా, టివోలి, కార్ఖానా, తిరుమలగిరి, లోతుకుంట, బొల్లారం రాష్ట్రపతి నిలయం ప్రాంతాల్లో ట్రాఫిక్ మళ్లింపులు ఉంటాయని తెలిపారు.మేడ్చల్ జిల్లా శామీర్‌పేట పరిధిలోని నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయం 21వ స్నాతకోత్సవం 28న నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హాజరవుతున్నారు. గౌరవ అతిథిగా రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, నల్సార్ ఛాన్సలర్, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అలోక్ అరాధే, అలాగే సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నర్సింహులు విచ్చేస్తున్నట్లు విశ్వవిద్యాలయ వీసీ క్రిష్ణదేవరావ్ మీడియాకు వెల్లడిరచారు.

## మాది నిర్మాణం..మీది విధ్వంసం

**డబుల్ ఇళ్ల నిర్మాణమే ఇందుకు సాక్ష్యం- ఎక్స్ వేదికగా కెటిఆర్ విమర్శలు**

హైదరాబాద్ : ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధిలోని అక్రమ నిర్మాణాల కూల్చివేతలే లక్ష్యంగా హైడ్రా దూసుకుపోతోంది. ఇప్పటికే కొన్ని వందల నిర్మాణాలను హైడ్రా కూల్చివేసింది. అనేక మందికి నోటీసులు కూడా ఇచ్చారు. తాజాగా మూసి పరిధిలో అక్రమ నిర్మాణాలపై హైడ్రా కన్నేసింది. గోల్నాక, చాదర్‌ఘాట్, మూసారంబాగ్.. మూసి ఆక్రమణల కూల్చివేతలకు రంగం సిద్ధమైంది. ఈ క్రమంలో 1,350 మందికి హైడ్రా నోటీసులు జారీ చేసింది. ఇప్పటికే ఎఫ్టీఎల్, బఫర్ జోన్‌లో ఇళ్లను హైడ్రా మార్క్ చేసింది. అయితే హైడ్రా కూల్చివేతలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఎక్స్ వేదికగా కేటీఆర్ స్పందిస్తూ.. రాష్ట్ర ప్రభుత్వంపై ఫైర్ అయ్యారు. హైడ్రా టార్గెగా మాజీ మంత్రి విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ విష ప్రచారాలు అబద్దాలు అనడానికి మరో సాక్షం ఇదే అంటూ పేర్కొన్నారు. మేము నిర్మిస్తే ` మీరు కూల్చేస్తున్నారు.. మాది నిర్మాణం ` మీది విధ్వంసం.. లక్షల నిర్మాణాలు మావి ` లక్షల కూల్చివేతలు మీవి. మూసి నది సాక్షిగా ఇదిగిదిగో మహానగరంలో కేసీఆర్ లక్ష డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు. కాంగ్రెస్ విష ప్రచారాలు అబద్ధాలు అనడానికి మరో సాక్షం ఇదే. కట్టలేదన్నారు ` ప్రజలను మభ్యపెట్టాం అన్నారు `కేసీఆర్ లక్ష డబుల్ నిర్మాణాలు నిజం ` కేటాయింపులు నిజం. మీ నాలుకలు తాటి మట్టాలు కాకుంటే ఇంకోసారి అబద్దాలు మాట్లాడకండి‘ అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

# మూసీ ప్రక్షాళన ఉద్రిక్తం



**హైదరాబాద్,సెప్టెంబర్27(నినాదం):**

గ్రేటర్ హైదరాబాద్‌లో ఆపరేషన్ మూసీ ప్రక్రియ శరవేగంగా జరుగుతోంది. మూసీ సుందరీకరణలో భాగంగా నదీ గర్భంతోపాటు పరివాహక ప్రాంతంలో కట్టుకున్న ఇళ్లు, అపార్ట్‌మెంట్లు, ఇతర నిర్మాణాలను తొలగించి వారికి ప్రత్యామ్నాయం చూపించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. దీంతో మహా నగరంలో ఎక్కడ చూసినా మూసీ ప్రక్షాళన అంశం హాట్ టాపిక్‌గా మారింది. అయితే ఏళ్ల తరబడి నివాసముంటున్న తమను నివాసాల నుంచి వెళ్లగొడుతుండడంతో నిర్వాసితులు ఆందోళనకు గురవుతున్నారు. మూసీ ప్రక్షాళనలో భాగంగా పరిపరివాహక ప్రాంతాల్లో రెవెన్యూ అధికారులు సర్వేను వేగవంతం చేశారు. బఫర్ జోన్,మూసీ రివర్ బెడ్ పరిధిలోని ఆక్రమ నిర్మాణాలను గుర్తించి మార్కింగ్ చేస్తున్నారు. ఈ క్రమంలో చైతన్యపురి వినాయక్‌లో మూసీ సర్వేకు వచ్చిన అధికారులను స్థానికులు అడ్డగించారు. మా ఇండ్లు కూల్చొద్దు.మాకు అన్ని రకాల రిజిస్ట్రేషన్ ఉన్నాయి. కరెంట్, వాటర్ సప్లయ్ ఉన్నాయి.ఇప్పుడు ఎందుకు వచ్చారు అంటూ అధికారులను స్థానికులు, కార్పొరేటర్లు నిలదీశారు. ఓ యువకుడు పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. దీంతో ఉద్రిక్తత నెలకొంది. మరోవైపు రాజేంద్రనగర్ తహసీల్దార్ సిబ్బందిని, రెవెన్యూ, మున్సిపల్, ఎలక్ట్రికల్ అధికారులను సర్వే వద్దు వెళ్లి పోండంటూ మహిళలు అడ్డుకున్నారు. లంగర్ హౌస్ పోలీస్ స్టేషన్ పరిధిలో రింగ్ రోడ్డుకు అడ్డంగా కూర్చుని డిఫెన్స్ కాలనీ వాసులు నిరసనకు దిగారు. దీంతో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జాం అయ్యింది. తమకు అన్యాయం చేస్తున్నారని స్థానికులు నినాదాలు చేశారు. మూసీనది లోపల, బఫర్‌జోన్, ఎఫ్‌టీఎల్ పరిధిలోని నిర్మాణాలపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ మేరకు మొదటి విడతలో నదీ గర్భంలోపల కట్టుకున్న ఇళ్లు, నిర్మాణాలను తొలగించేందుకు రెవెన్యూ, మూసీ అధికారులు ముందుకుసాగుతున్నారు. గురువారం లంగర్‌హౌజ్‌లోని ఆశ్రంనగర్, గోల్కొండ, ఇబ్రహీంబాగ్, కిషన్‌బాగ్, శంకర్‌నగర్, మూసారాంబాగ్, చాదర్‌ఘాట్, చైతన్యపురి, తదితర ప్రాంతాల్లో రెవెన్యూ అధికారులు ఇంటింటి సర్వే చేపట్టారు. ఈ మేరకు నిర్వాసితుల నుంచి ఆధార్‌కార్డు, కరెంట్ బిల్లు, నల్లా బిల్లులను సేకరించారు. ఇదే సమయంలో ప్రతి ఇంటిగోడకు ఆర్‌బీ`ఎక్స్ అంటే రివర్‌బెడ్‌లో ఇల్లు ఉందని సూచిస్తూ ముద్రవేశారు. నిర్వాసితులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కేటాయిస్తామని భరోసా కల్పించాలని సూచించింది. కాగా, గతంలో చేపట్టిన సర్వే ప్రకారం.. మూసీ పరివాహకం 55 కిలోమీటర్ల పరిధిలో దాదాపు 12,184పైగా అక్రమ కట్టడాలున్నట్లు రెవెన్యూ, హెచ్‌ఎండీఏ, జీహెచ్‌ఎంసీ, పోలీసు, ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగ అధికారులు తేల్చారు. నదీగర్భంలో 1,595 నిర్మాణాలను గుర్తించారు. ఇందులో 288 భారీ నిర్మాణాలు ఉన్నట్లు తేల్చారు. అలాగే నది సరిహద్దు నుంచి రెండు వైపులా 50 మీటర్ల వరకు ఉన్న నిర్మాణాలను బఫర్‌జోన్ కింద గుర్తించారు. ఇందులో మొత్తం 7,851 అక్రమ నిర్మాణాలు, 1,032 భారీ నిర్మాణాలున్నట్లు గుర్తించారు. ఇదిలా ఉండగా, ఎఫ్‌టీఎల్ పరిధిలో 3,004 అక్రమ కట్టడాలున్నట్లు తేల్చారు. నదీగర్భంలో ఇళ్లు కట్టుకున్న వారికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయిస్తున్న మాదిరిగానే.. బఫర్‌జోన్‌లోని ప్రభుత్వ స్థలంలో ఉన్న నిర్వాసితులకు కూడా రెండు పడకల ఇంటిని ఇవ్వనున్నారు. బఫర్‌జోన్‌లోని ప్రైవేట్ స్థలాల్లో చేపట్టిన భారీ నిర్మాణాలు, అపార్ట్‌మెంట్లు, ఇళ్లకు మాత్రం 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారంతోపాటు ఇంటి వ్యయాన్ని చెల్లించేందుకు ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం.

### ప్రధానంగా చెరువుల బఫర్‌జోన్, ఎఫ్‌టీఎల్

పరిధిలో కొనుగోలు చేసిన వారు హైరానా పడుతున్నారు. ఇదిలా ఉండగా, నదీ సరిహద్దు నుంచి రెండు వైపులా 50 మీటర్ల బఫర్‌జోన్‌లో ప్రభుత్వ, ప్రైవేట్ స్థలాల్లో ఇళ్లు, భారీ నిర్మాణాలు చేపట్టిన వారు ఆందోళనకు గురవుతున్నారు. ప్రధానంగా రూ. లక్షలు, కోట్లు వెచ్చించి అపార్ట్‌మెంట్లు కొనుగోలు చేసిన ఉద్యోగులు, ఇతరులు ఆందోళన చెందుతున్నారు. ఏ సమయంలో తమను ఇక్కడి నుంచి పంపిస్తారోనని టెన్షన్‌కు లోనవుతున్నారు. మూసీ ప్రక్షాళనలో భాగంగా గండిపేట మండలంలో అధికారుల బృందం సర్వే చేపట్టింది. తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో బృందం సభ్యులు బైరాగిగూడ, హైదర్షాకోట్ ప్రాంతంలో ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లలో ఉన్న ఇళ్లను గుర్తించి వాటికి మార్కింగ్ చేశారు. అధికారులు నిర్వహిస్తున్న ఈ సర్వేకు పోలీస్ బందోబస్తును కూడా కల్పించారు.

# నీలి విప్లవంపై నీలి నీడలు..

**మొదటిపేజీ తరువాయి**

భూపాలపల్లి జిల్లాలో 123, ములుగు జిల్లాలో 54 సొసైటీలు ఉన్నాయి. భూపాలపల్లి జిల్లా సొసైటీల్లో 9216మంది, ములుగు సొసైటీల్లో 4420మంది సభ్యులు ఉన్నారు. ప్రతి ఏటా ఉచిత చేప పిల్లల ద్వారా సొసైటీసభ్యులు ఉపాధి పొందుతున్నారు. ఈ ఏడాది చేప పిల్లల పంపిణీలో ఆలస్యం కావడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



### చెరువు విస్తీర్ణం బట్టి చేప పిల్లల పంపిణీ..

రెండు జిల్లాల పరిధిలో ఉన్న చెరువుల విస్తీర్ణం ఆధారంగా చేప పిల్లలను పంపిణీ చేస్తారు. ములుగు జిల్లాలో 484 చిన్న చెరువులకు గాను 87.50లక్షలు, 9 పెద్ద చెరువులకు 69.69లక్షలు, భూపాలపల్లి జిల్లాలోని 826 చిన్న చెరువులకు 194.06లక్షలు, 6 పెద్ద చెరువులకు 99.79లక్షల చేప పిల్లలను పంపిణీ చేయనున్నారు. మూడు మాసాల క్రితం ఈ చేప పిల్లలను చెరువుల్లో వేస్తే ఇప్పటి వరకు సైజు పేరిగేవి. కానీ చేప పిల్లల పంపిణీలో ఆలస్యం కావడంతో వాటి ఎదుగుదల తగ్గి పోయి మత్స్యకారులకు నష్టం జరిగే ప్రమాదం లేకపోలేదు.

### సంవృద్ధిగా వర్షాలు కురిసి..

ఈ ఏడాది వర్షకాల సీజన్‌లో సమయానికి తొలకరి వర్షాలు మొదలు కాగా అడపాదడపా కురిసిన బారీ వర్షాలతో గ్రామీణ ప్రాంతాల్లోని చెరువులు, కుంటలు, వాగులు, జలశయాలు నిండిపోయాయి. గత ఏడాదితో పోల్చితే ఈ సారి వర్షపాతం నమోదు పెరిగింది. అయితే ప్రతి చెరువులోకి సంవృద్ధిగా నీరు చేరి నిండుకుండలా మారి పోయినా ఇప్పటి వరకు చేప పిల్లల పంపిణీపై స్పష్టమైన ప్రకటన చేయకపోవడంతో మత్స్యకారులు నిరాశ వ్యక్తం చేస్తున్నారు.



### ఉచిత చేప పిల్లల కంటే మత్స్యకారబంధు ఇవ్వాలే..

**- అట్టెం రమేష్, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు భూపాలపల్లి**



తెలంగాణలో ప్రభుత్వాలు మత్స్యకారుల సంక్షేమానికి పెద్దపీట వేసినా, సమయానుగుణంగా చేప పిల్లల పంపిణీ చేయక పోవడంతో వాటి పెరుగుదల లేక మత్స్యకారులు నష్టపోతున్నారు. గత ప్రభుత్వం దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లినా పట్టించుకోలే. కానీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి మత్స్యకారుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఉచిత చేప పిల్లల పంపిణీ కంటే మత్స్యకార బంధు ఇస్తే బాగుంటుంది. మా సంఘాల ఖాతాల్లోకి డబ్బులు వేస్తే మేమే నేరుగా చేప పిల్లలు తెచ్చుకుని పెంచుకుంటం. ప్రభుత్వం ఈ విషయంలో ప్రత్యేక చొరవ తీసుకుని అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి మా సమస్యను తీర్చాలే.

### దసరాలోపు చేప పిల్లలు పంపిణీ చేస్తాం..

**ఆర్. అవినాష్, జిల్లా మత్స్యశాఖ అధికారి జయశంకర్ భూపాలపల్లి**




ఇప్పటి వరకు చేపపిల్లల పంపిణీకి సంబంధించిన టెండర్ల ప్రక్రియ పూర్తయింది. కాంట్రాక్టర్‌లు చెల్లించాల్సిన 5శాతం డిపాజిట్లు సైతం చెల్లిస్తున్నారు. ఈ ప్రక్రియ పూర్తి కాగానే ప్రభుత్వ ఆదేశాల మేరకు చేప పిల్లల పంపిణీని చేపడుతాం. దసరాలోపు జిల్లాలో మత్స్యకారులకు చేప పిల్లలను పంపిణీ చేస్తాం.

## ఔటర్‌ను రూ.7,380 కోట్లకు అమ్ముకున్నారు

**పాతబస్తీ మెట్రోను అడ్డుకునే కుట్రలు**
**బిఆర్‌ఎస్ నేతల తీరుపై మండిపడ్డ మంత్రి పొన్నం**

హైదరాబాద్ : కాంగ్రెస్ పార్టీ ఔటర్ రింగ్‌రోడ్డు నిర్మిస్తే.. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం రూ.7,380 కోట్లకు అమ్ముకుందని మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. భారాస హయాంలో హైదరాబాద్‌పై పెట్టిన ఖర్చు వివరాలపై చర్చకు రావాలని సవాల్ విసిరారు. హైదరాబాద్ ప్రజల దాహార్తి తీర్చే ప్రయత్నం చేశారా అని ప్రశ్నించారు. పదేళ్లు అధికారంలో ఉన్నా వాటర్ లాగింగ్ సెంటర్లు అలాగే ఉన్నాయన్నారు. పాతబస్తీలో మెట్రోరైలు నిర్మాణాన్ని అడ్డుకున్నారని విమర్శించారు. 'మూసీ' నిర్వాసితులకు అన్యాయం చేస్తున్నారన్న ప్రతిపక్షం ఆరోపణలను మంత్రి ఖండిరచారు. మూసీ బఫర్ జోన్, ఎఫ్టీఎల్‌ను ఎక్కడ ముట్టుకోలేదని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. మూసీ ప్రజలకు 10వేల డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను మాజీ మంత్రి కేటీఆర్ బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రకటించారని గుర్తుచేశారు. శుక్రవారం సచివాలయం మీడియా పాయింట్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... అధికారంలో ఉంటే ఒకలా.. అధికారం కోల్పోతే మరోలా తాము మాట్లాడమని మంత్రి పొన్నం ప్రభాకర్ తేల్చిచెప్పారు. అక్రమ కట్టడాలు అయినా.. ఇళ్లను కోల్పోయిన వారికి పునరావాసం కల్పిస్తామని చెప్పారు. ఎన్నికలకు ముందు రింగ్ రోడ్డును రూ. 7వేల కోట్లకు అమ్ముకుంది గత బీఆర్ఎస్ పార్టీ కాదా! అని ప్రశ్నించారు.



## ఎనుముల కాదు.. ఎగవేతల రేవంత్ రెడ్డి

దసరా లోపు రైతులందరికీ రుణమాఫీ చేయాలి.. లేదంటే రైతులందరితో కలిసి సచివాలయం ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 2 లక్షల రైతు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ సిద్దిపేట జిల్లా నంగునూరులో రైతులు నిర్వహించిన ధర్నాలో హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు రైతులు ఏ విధంగా ఉండే.. కాంగ్రెస్ పాలనలో రైతుల పరిస్థితి ఎలా ఉంది అనేది అందరికీ అర్థమైందన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రి కాకముందు రైతుల పరిస్థితి ఎలా ఉండే. రైతులకు ఎరువు బస్తా కావాలంటే పొద్దున ఐదు గంటలకు చెప్పులు లైన్లో పెడితే ఒక్క ఎరువు బస్తా దొరికేది. రైతులను ఎరువు బస్తాల కోసం లైన్ల నిలబెట్టింది కాంగ్రెస్. కానీ కేసీఆర్ ప్రతి ఊరికి ఎరువులను లారీల్లో పంపి రైతులకు అందించారు. కేసీఆర్ రాకముందు కాలిపోయే మోటర్లు, పేలిపోయే ట్రాన్స్‌ఫార్మర్లు. కేసీఆర్ వచ్చినంక 24 గంటల కరెంటు ఇచ్చిండు. ట్రాన్స్‌ఫార్మర్లు కాలకుండా కడుపు నిండా రైతులకు కరెంటు ఇచ్చిండు. కాంగ్రెస్ పాలనలో దొంగ రాత్రి కరెంట్ వచ్చేది. కేసీఆర్ 24 గంటలు కరెంట్ అందించాడు. మళ్ళీ కాంగ్రెస్ పాలనలో కాలిపోయే మోటర్లు, పేలిపోయే ట్రాన్స్‌ఫార్మర్లు. రేవంత్ రెడ్డి కాళేశ్వరం కూలిపోయింది అంటున్నాడు. వచ్చి రంగనాయక సాగర్, మల్లన్న సాగర్ చూడు రేవంత్ రెడ్డి. కాళేశ్వరం కూలిపోతే నీళ్లు ఎట్లా వచ్చినాయో చూడు మరి. రేవంత్ రెడ్డికి కూల గొట్టుడు తప్ప కట్టుడు తెలవదు. కాళేశ్వరంలో 100 భాగాలు ఉంటాయి. ఒక్క భాగంలో 160 పిల్లర్లలో రెండు పిల్లర్లకి చిన్న పగుళ్లు వచ్చినాయి దానికి కాళేశ్వరం మొత్తం కూలిపోయిందని అబద్ధ ప్రచారం చేస్తున్నాడు. ఎన్నడైనా ఏదైనా కట్టిన ముఖం అయితే రేవంత్ రెడ్డికి తెలిసేది. కాళేశ్వరంలో మూడు బ్యారేజీలు, 19 పంప్ హౌస్‌లు, 18 రిజర్వాయర్లు, సొరంగాలు, కాలువలు, పైపులైన్లు. ఇండ్ల రెండు పిల్లర్లకు మాత్రమే పగుళ్లు వచ్చాయని హరీశ్‌రావు స్పష్టం చేశారు.

# ఫారెస్ట్ అధికారులపై హత్యాయత్నం...

**మొదటిపేజీ తరువాయి**

ఈ క్రమంలో చెట్లను నరికివేస్తున్న జేసీబీని స్వాధీనం చేసుకుని తాడ్వాయి అటవీశాఖ కార్యాలయంకు తరలిస్తుండగా తాడ్వాయి సమీపంలోకి రాగానే జేసీబీ ఓనర్ గంట సూరజ్‌రెడ్డి అనే వ్యక్తి మరో నలుగురు వ్యక్తులతో కలిసి అటవీ అధికారులపై ఒక్కసారిగా దాడికి దిగారు. ఇసుప రాడ్లతో అధికారులపై విచక్షణా రహితంగా దాడి చేయడంతో పాటు అధికారుల వాహనాలను ధ్వంసం చేశారు. ఈ దాడిలో వినోద్‌కుమార్, శరత్‌లకు తీవ్ర గాయాలు అయ్యాయి. సమాచారం అందుకున్న ఫారెస్ట్ ఉన్నతాధికారులు ఘటనా స్థలానికి చేరుకుని గాయపడ్డ అధికారులను వరంగల్ ఆస్పత్రికి తరలించారు. అటవీ, వన్యప్రాణుల సంరక్షణ విషయంలో అధికారులపై దాడులకు పాల్పడటం తీవ్ర చర్చనీయాంశమైంది.

### ప్రభుత్వం నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి..

తాడ్వాయి అటవీ ప్రాంతంలో అటవీ శాఖ అధికారులపై జరిగిన హత్యాయత్నం సంఘటనపై ఫారెస్ట్ అధికారులు సీరియస్ గా తీసుకున్నారు. ఈ మేరకు ములుగు జిల్లా అటవీశాఖ జూనియర్ అధికారుల సంఘం ఈ ఘటనను తీవ్రంగా ఖండించింది. అడవులు, వన్యప్రాణుల సంరక్షణలో అటవీశాఖ అధికారులపై దాడులకు పాల్పడటం, హత్య ప్రయత్నాలు చేయడంపై ప్రభుత్వం స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని, దాడి, హత్యయత్నానికి పాల్పడిన వ్యక్తులపై చట్టపరంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.

### పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు..

తాడ్వాయి అటవీ ప్రాంతంలో అటవీ అధికారులపై జరిగిన హత్యాయత్నం దాడి సంఘటనపై డీఆర్వో కృష్ణవేణి తాడ్వాయి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ దాడికి పాల్పడిన గంటా సూరజ్‌రెడ్డి@ గున్ను, గంట శశిధర్@చంటి, పాండవుల సాయి, నీరటి శ్రీకాంత్, మాధరి చంటిలపై కేసు నమోదు చేసినట్లు తాడ్వాయి పోలీసులు తెలిపారు.

### విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగులపై దాడులు చేస్తే చట్టరిత్య చర్యలు తప్పవు -

**జిల్లాకలెక్టర్ దివాకర టి.ఎస్...**

విధి నిర్వహణలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులపై ఎవరైనా దాడులు చేస్తే చట్ట రీత్యా చర్యలు తప్పవని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్ తెలిపారు. గురువారం తాడ్వాయి మండలం దామరువాయి అటవీ ప్రాంతంలో అటవీ శాఖకు చెందిన ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ వినోద్ కుమార్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ శరత్ చంద్రులపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేయడం అమానుషం. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటున్నాం. ప్రభుత్వ ఉద్యోగుల భద్రతపై



ముందస్తు చర్యలు తీసుకుంటాం. ఈ సంఘటనపై పోలీస్ శాఖ అధికారులు కేసు నమోదు చేశారు. దాడి చేసిన వారిని త్వరలోనే గుర్తించి చట్టరీత్య చర్యలు తీసుకుంటామని కలెక్టర్ దివాకర చెప్పారు.

# హైడ్రా దూకుడు.. విపక్షాల విమర్శలు !

సంపాదకీయం

హైడ్రా దాడులతో విపక్ష బిఆర్ఎస్, బిజెపిలు లోలోపల ఆనందంగా ఉన్నాయి. హైడ్రా ఎంతగా దూకుడు ప్రదర్శిస్తే ప్రభుత్వంపై అంతగా వ్యతిరేకత వస్తుందన్న భావనలో ఈ రెండు పార్టీలు ఉన్నాయి. అందుకే పేదలకు మద్దతుగా మాట్లాడుతున్నాయి. అగ్గి రాజేసేలా మాట్లాడుతున్నాయి. ఎక్కడ లేని మొసలి కన్నీరు కారుస్తున్నాయి. ప్రజలు తిరుగుబాటు చేయాలని కోరుకుంటున్నాయి. ఈ క్రమంలో ఇప్పుడు గతంలో ఆక్రమణలపై కెసిఆర్ సిఎంగా ఉండగా మాట్లాడిన వీడియోలు కూడా వైరల్ అవుతున్నాయి. ఆక్రమణలు కూల్చాల్సిందే అని ఆనాడు కెసిఆర్ గట్టిగానే అన్నారు. దీనికి సమాధానం చెప్పాలని మరోవైపు కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. మొత్తంగా ఎవరికి వారు రాజకీయ కోణంలో తమకు లాభమా కాదా అనన ధోరణిలో మాట్లాడుతున్నారు. హైదరాబాద్‌లో దశాబ్దాలు గా మూసీ ఆక్రమణలు జరిగాయి. ఓ నది కాస్తా.. చిన్న మురికి కాలువగా మారిపోయింది. ఇప్పుడు అది మొత్తం క్లియర్ చేయబోతున్నారు. అక్కడి నిర్వాసితులకు నష్టపరిహారం... పేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వాలని నిర్ణయించారు. అయినా అక్కడ కూల్చివేతల వల్ల జరిగే నెగెటివ్ ప్రచారం అంతా ఇంతా కాదు. అయినప్పటికీ రేవంత్ రెడ్డి ఏ మాత్రం ఆలోచించడం లేదు. అయితే అందరికన్నా బిఆర్ఎస రాజకీయ లబ్ది పొందేలా చూస్తున్నది. వివిధ అంశాలపై ఎదురుదాడి చేయడం ద్వారా తమపై వచ్చిన అవినీతి, అక్రమాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తోంది. హైడ్రాతో రేవంత్ రెడ్డికి చెడ్డపేరు వస్తుందని, అది తమకు కలసి వస్తుందని భావిస్తోంది. అందుకే రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఇప్పుడు విపక్ష బీఆర్ఎస్ ఏకపక్ష దాడి చేస్తోంది. కూల్చివేతల కారణంగా ప్రభుత్వంపై ప్రజలు తిరగబడే స్థాయికి వచ్చారని అంటున్నారు. అయితే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ విషయంలో ఏ మాత్రం తగ్గడం లేదు. తదుపరి మూసీ పరివాహక ప్రాంతాన్ని టార్గెట్ గా పెట్టుకుంది. కూల్చివేతలకు ముహూర్తం ఖరారు చేసు కుంది. మూసీలో ఆక్రమణలపై మార్కింగ్ చేసేస్తున్నారు. అయితే చాలా కాలంగా మూసీని ఆక్రమించుకుని ఉంటున్నారు కాబట్టి ఉన్న పళంగా వారిని తరిమేయకుండా.. పేదకు ఇళ్లు ఇస్తున్నారు. ఇప్పటికే నిర్మితమైన పదిహేను వేల డబుల్ బెడ్ రూం ఇళ్లు వారికి కేటాయిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. ఇకపోతే ఇప్పుడు సోషల్ మీడియా లో కూల్చివేతలకు వ్యతిరేకంగా జరుగుతున్న ప్రచారం అంతా ఇంతా కాదు. అంతా నేరుగా రేవంత్ రెడ్డినే విమర్శిస్తున్నారు. ఆయనే మా ఇళ్లను కూలగొడు తున్నారని చెబుతున్నారు. మూసీ ఆక్రమణదారుల్లో కొంత మంది అలాగే చెబతున్నారు. ఇదే అదనుగా ఇక ప్రజలు తిరగబడటమే మిగిలిందన్నట్లు బీఆర్ఎస్ నేతల ప్రచారం ఉంటోంది. అయితే సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని సీఎం రేవంత్ రెడ్డి పట్టించుకోవడం లేదు. తాను తీసుకుంటున్న నిర్ణయాలు, అమలు చేస్తున్న కార్యక్రమాల వల్ల ఉపయోగం ఏమిటో ప్రజలకు ఖచ్చితంగా తెలుసని ధీమాగా ఉన్నారు. అందుకే ఆయన తనకు వ్యతిరేకంగా జరుగుతున్న ప్రచారాన్ని లెక్క చేయకుండా పని చేసుకుంటూ పోతున్నారు. ఏదైనా పని ప్రారంభించి నప్పుడు సాఫీగా సాగిపోతే ఆ పనికి లేదా ఆ పని ద్వారా వచ్చే విజయానికి పెద్దగా గుర్తింపు ఉండదు. ఎంతో పోరాటం ద్వారా సాధించే విజయమే గుర్తుండిపోతుంది. ఇప్పుడు రేవంత్ రెడ్డి కూడా హైదరాబాద్ ను తాను అనుకున్నట్లుగా తీర్చి దిద్దడానికి మొదట్లో వ్యతిరేకత కనిపించినా.. తరవాత ప్రజలు అర్థం చేసుకుంటారని గట్టిగా నమ్మతుతున్నారు. నిజంగా మూసీ పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేసి.. అనుకున్న విధంగా ప్రాజెక్టును పట్టాలెక్కిస్తే.. రివర్ సిటీగా హైదరాబాద్ మారిపోతుంది. బ్యూటిఫుల్ లుక్ వస్తుంది. చెరువులు, నాలాల ఆక్రమణలు లేకపోతే.. ఎంత వర్షం పడినా ముంపు ఉండదు. మళ్లీ ప్రజా తీర్పునకు వెళ్లే సరికి ఈ ఫలితాలు కనిపిస్తాయని ప్రజలు ఆశీర్వదిస్తారని రేవంత్ రెడ్డి నమ్ముతున్నట్లుగా ఉంది. నాలుగేళ్ల కిందట హైదరాబాద్‌లో అతి భారీ వర్షం కురిసింది. ఎంత అంటే.. ఎప్పుడూ నీళ్లు చూడని రోడ్లు కూడా నదుల్లా పారాయి. పదుల సంఖ్యలో జనం కొట్టుకుపోయారు. హైదరాబాద్‌లోని సగం ఇళ్లు నీట మునిగాయి. అంత వరద వందేళ్లలో రాలేదని అప్పటి ప్రభుత్వం చెప్పింది. నాలాలు కబ్జాకు గురయ్యాయని.. చెరువుల్ని కబ్జా చేశారని అన్నింటినీ క్లియర్ చేసి..మరోసారి అలాంటి పరిస్థితి రాకుండా చూస్తామని ప్రకటించారు. కానీ ఇప్పుడు అదే బీఆర్ఎస్ పార్టీ ప్రతిపక్షంలో కూల్చివేతల్ని వ్యతిరేకిస్తోంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తప్పు చేస్తోందని అంటోంది. హైడ్రా బాధితులకు అండగా ఉంటామని చెబుతోంది. ఇది ద్వంద్వ నీతి కాక మరోటి కాదు. కేవలం రాజకీయ లబ్ది కోసమే ఇలాంటి ప్రకటనలు చేస్తున్నారు. హైడ్రా ఇప్పటికీ నివాసం ఉన్న ప్రాంతాలను కూలగొట్టడం లేదని.. వారికి సమయం ఇస్తామని చెబుతోంది. కొత్తగా నిర్మాణంలో ఉన్నవాటిని మాత్రం వదిలి పెట్టేది లేదని చెబుతోంది. గత పదేళ్ల కాలంలో చెరువులు, ప్రభుత్వ భూములు విపరీతంగా కబ్జా అయ్యాయి. ఇటీవల కిష్టారెడ్డి పేటలో కూల్చివేసిన ఇళ్లు ఉన్నది ప్రభుత్వ భూమే. అలా వదిలేస్తే కబ్జా దారులకు వదిలేసినట్లవుతుంది. ఆ ధైర్యంతో వారు మరిన్ని కబ్జాలు చేస్తారు. ప్రభుత్వ భూములని తెలిసి కూడా చాలా మంది కొనుగోలు చేశారని ... మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే వస్తే తమ జోలికి రారన్నది వారి ధైర్యమని అనుకుంటున్నారు. కానీ ప్రభుత్వం మారడంతో మొత్తం సీన్ మారిపోయింది. మొన్నటి వరదల కారణంగా ఖమ్మం, విజయవాడ ప్రజలు ఎంతగా నష్టపోయారో చూశాం. అలాంటి పరిస్థితి హైదరాబాద్‌కు రాకుండా చూసుకోవాలి. ఖచ్చితంగా చెరువుల్ని.. నాలాల్ని.. కాపాడుకోవాలని ప్రజలు అంటున్నారు. దీని వల్ల ప్రభుత్వానికి మద్దతు లభిస్తోంది. మూసీ విషయంలో నిరుపేదలకు ప్రత్యామ్నాయం చూపించేందుకు రేవంత్ సర్కార్ రెడీ అయింది కాబట్టి.. అక్కడా వ్యతిరేకత రాదని.. వచ్చినా మిగతా ప్రజల మద్దతు ఎక్కువ ఉంటుందని భావిస్తున్నారు. కానీ దీనిని రాజకీయంగ ఆరాజేయాలని బిఆర్ఎస్, బిజెపిలు చూస్తున్నాయి.

# వంటింట్లో నూనెల మంట



### భారీగా పెరిగిన వంటనూనెల ధరలు
### లీటర్ ఆయిల్‌పై ఏకంగా రూ.20 వరకు పెరుగుదల

న్యూఢిల్లీ:

పండుగ సీజన్‌లో వంటనూనెలు మంట పెడుతున్నాయి. వంట చేసుకోవాలంటేనే ఆలోచించాల్సి వస్తోంది. దసరా, దీపావళి వంటి కీలక పండుగల సమయంలో వంట నూనెల ధరలుభారీగా పెరగడం ఆందోళనకు గురి చేసింది. లీటర్ సన్‌ఫ్లవర్ ఆయిల్ ప్యాకెట్ ఏకంగా 130 రూపాయలకు చేరింది. రిటైల్‌గా వెల్లుల్లి 450 కిలో అమ్ముతున్నారు. ఉల్లి 70పైనే అమ్ముతున్నారు. ఇలా ఒక్కటేమిటి..అన్ని నిత్యావసర ధరలు భారీగా పెరిగాయి. వీటికి తోడు నిత్యం వాడే నూనె ధరలు పెరగడం ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది. ప్రభుత్వ అధికారిక గణాంకాల ప్రకారం, ఈ నెల రోజుల్లో ఆవనూనె ధరలు 9.10 శాతం, పామాయిల్ ధరలు 14.16 శాతం పెరిగాయి. నెల రోజుల్లో, ఆవనూనె ధర ఇటు రిటైల్ మార్కెట్‌లో అటు ఆన్‌లైన్ కిరాణా కంపెనీల పోర్టల్స్‌లో 26 శాతం పెరిగింది. నెల రోజుల క్రితం ఆన్‌లైన్ కిరాణా పోర్టల్‌లో లీటరు ఆవనూనె రూ.139 కి లభించగా, ఇప్పుడు దీని ధర లీటరుకు రూ.176 కి చేరుకుంది. అంటే గత నెలలో ధరలు 26.61 శాతం పెరిగాయి. మస్టర్డ్ ఆయిల్‌ను ఉత్తర భారతదేశంలోని చాలా ప్రాంతాల్లో వంటనూనెగా ఉపయోగిస్తారు. ప్రభుత్వ లెక్కలు కూడా ఎడిబుల్ ఆయిల్ ధరల పెరుగుదల నిజమేనని చెబుతున్నాయి. కేంద్ర వినియోగదార్ల వ్యవహారాల శాఖకు చెందిన ధరల పర్యవేక్షణ విభాగం వెల్లడిరచిన వివరాల ప్రకారం.. నెల క్రితం, 25 ఆగస్టు 2024న లీటరు ఆవాల నూనె రూ.139.19 కి లభించగా, ఇప్పుడు రూ.151.85 కి అందుబాటులో ఉంది. లీటరు ఆవనూనె దిల్లీలో రూ.165, ముంబయిలో రూ.183, కోల్‌కతాలో రూ.181, చెన్నైలో రూ.167 పలుకుతోంది.సాధారణంగా, దక్షిణ భారతదేశంలో వంటనూనెలుగా ఉపయోగించే పొద్దుతిరుగుడు పువ్వుల నూనె, పామాయిల్, సోయా ఆయిల్ రేట్లు కూడా పెరిగాయి. నెల రోజుల క్రితం, సన్‌ఫ్లవర్ ఆయిల్ లీటరు రేటు రూ.119.38 గా ఉండగా, ప్రస్తుతం లీటరు రూ.129.88 కి లభిస్తోంది.

నెల క్రితం లీటరు రూ.98.28 గా ఉన్న పామాయిల్ ఇప్పుడు లీటరుకు రూ.112.2 కి చేరింది. సోయా ఆయిల్ ధరలు కూడా నెల రోజుల్లో లీటరుకు రూ.117.45 నుంచి రూ.127.62 కి పెరిగింది. వెజిటబుల్ ఆయిల్ ధర లీటరుకు రూ.122.04 నుంచి రూ.129.04 కి ఎగబాకింది.డిబుల్ ఆయిల్‌ల దిగుమతి సుంకాన్ని పెంచుతూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల నిర్ణయం తీసుకుంది. దీనివల్లే వంటనూనెల దిగుమతులు ఖరీదయ్యాయి. క్రూడ్ సోయాబీన్ ఆయిల్, క్రూడ్ పామాయిల్, క్రూడ్ సన్‌ఫ్లవర్ ఆయిల్‌పై దిగుమతి సుంకాన్ని 0 నుంచి 20 శాతానికి ఎడిబుల్ ఆయిల్స్ దిగుమతిపై సుంకాన్ని 12.5 శాతం నుంచి 32.5 శాతానికి పెంచింది. ప్రభుత్వ నిర్ణయం వల్ల పామాయిల్ నుంచి సోయా వరకు అన్ని రకాల వంటనూనెల ఖరీదయ్యాయి. దేశీయ రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు దిగుమతి సుంకాన్ని పెంచినట్లు కేంద్ర ప్రభుత్వం చెప్పినప్పటికీ, రేట్ల పెంపు ప్రభావం నేరుగా సామాన్య జనంపై పడిరది. నూనెలను ఎక్కువగా వినియోగించే పండుగ సీజన్‌లో, సరైన టైమ్ చూసి సర్కారు దెబ్బకొట్టింది.

# ఉద్యోగ ఉపాధ్యాయ జీవన్మరణ సమస్య 317జీవో




గత ప్రభుత్వం తీసుకువచ్చిన ఒక చీకటి జీవో త్రీ వన్ సెవెన్ జీవో. ఈ జీవో తీసుకువచ్చిన, మోసుకువచ్చిన కష్టం ఉద్యోగ ఉపాధ్యాయ కుటుంబాలను చెల్లాచెదరు చేసింది. ఉద్యోగులు వారి స్థానికత కోల్పోయి మూడు నాలుగు జిల్లాలు దాటి పరాయి జిల్లాల్లో ఉద్యోగ జీవితం గడుపుతూ నా అన్న వాళ్లందరికీ దూరమై స్థానికతను,ఆరోగ్యాన్ని,కుటుంబాన్ని, సంతోషాన్ని కోల్పోయి బిక్కుబిక్కుమంటూ కాలం వెల్లదీస్తున్నారు.గత ప్రభుత్వం ఈ జీవో చాలా బాగుందని, ఇది చాలా మెరుగైందని, దీని మించిన జీవో లేదని,ఈ జీవో తప్పు అని అన్నవారికి లాగులు పగులుతాయని హెచ్చరించింది. ఈ జీవో వల్ల జరిగిన అనర్ధం తెలపడానికి బాధితులు 18 సార్లు ప్రగతి భవన్ ను ముట్టడించడం జరిగింది.18 సార్లు వారు గత ప్రభుత్వం చే అరెస్ట్ కాబడి పోలీస్ స్టేషన్లలో ఉంచబడ్డారు. అయినను మొక్కవోని ధైర్యంతో పోరాటం కొనసాగిస్తూనే ఉన్నారు.34 మంది 317 బాధితులు చనిపోయినను ఏ ఒక్క సంఘము,ఏ ఒక్క నాయకుడు వీరి గురించి , వీరికి జరిగిన అన్యాయం గురించి మాట్లాడక పోవడము శోచనీయం.అలాంటి పరిస్థితుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలబడతామని మాట ఇచ్చింది కాంగ్రెస్ నాయకులు, పి ఆర్ టి యు తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ గాలి రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి గారు మా పోరాటానికి తోడుగా ఉండి కాంగ్రెస్ వారి మేనిఫెస్టోలో మంత్రి శ్రీ శ్రీధర్ బాబు గారిని ఒప్పించి 317 లో మార్పులు చేర్పులు చేసి స్థానికత కోల్పోయిన ఉద్యోగులకు సమస్యను పరిష్కరిస్తామని చేర్చడం జరిగింది. ప్రభుత్వం పాలనలోకి రావడానికి ఈ ఉద్యోగులు వారి శాయశక్తులు ప్రదర్శించి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ను యుద్ధ ప్రాతిపదికన సెలవులు పెట్టుకొని మరి వేసి వారికోసం నిలబడతామని మాట ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపించుకున్నారు .ఇది అక్షర సత్యం. కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలనలోకి వచ్చిన తర్వాత 317 జీవో పై ఒక సబ్ కమిటీని నియమించింది. ఈ సబ్ కమిటీకి శ్రీ దామోదర రాజనర్సింహ గారిని చైర్మన్ గా, శ్రీ శ్రీధర్ బాబు మరియు శ్రీ పొన్నం ప్రభాకర్ గార్లను సభ్యులుగా నియమించింది. ఈ సబ్ కమిటీ ఏర్పడి 200 రోజులు గడిచినా ఇంకా 317 బాధితులు వారికి పరిష్కారం లభించక ఆరోగ్యాలు చెడి ఆక్సిడెంట్ బారిన పడి ప్రాణాలు కోల్పోతూనే ఉన్నారు. ఇంకను పరిష్కారం చూపించలేక మీనమేషాలు లెక్కబెడుతున్న ఈ తరుణంలో గత ప్రభుత్వపు వారసులు అనునాయులు ఇది ఒక కాలయాపన కమిటీ అని వీరు ఎవ్వరికీ న్యాయం చేయలేరని , స్థానికత కోల్పోయిన వారికి ఎలాంటి న్యాయం జరగబోదని మళ్లీ మ్యూచువల్ , స్పౌస్ లు,మెడికల్ గ్రౌండ్స్ వారినీ మాత్రమే పంపిస్తారని అనునిత్యం వారి వారి సందేశాలతో త్రీ వన్ సెవెన్ బాధితుల మనసుతో ఒక ఆట ఆడుకుంటున్నారు. మనోవ్యధతో ,మనోవేదనతో కాలం వెళ్లబుచ్చుకుంటూ ఇక ఇంతే మా బ్రతుకు ఎవరు వచ్చినా ఇంతేనా? మా సీనియర్ స్థానిక జిల్లాలోనే ఉంటారు ! మా జూనియర్ స్థానిక జిల్లాలోనే ఉంటారు ! మేము చేసిన పాపం ఏంటో ? అని నిరంతరం వేదన చెందుకుంటూ దిక్కు దిక్కు తోచని స్థితిలో ఊగిసలాడుతున్నారు.సబ్ కమిటీకి ఒకటే నివేదించుకుంటున్నాము .కమిటీ రిపోర్ట్,నివేదిక కు సంబంధించి ఒక అధికారిక పత్రికా ప్రకటన చేయగలరు. ఇప్పటి వరకు ఎటువంటి అధికారిక ప్రకటన జరగనందున ఎవరు పడితే వారు ఏదైనా సందేశాలు పంపుతున్నారు. మీరు ఇచ్చిన మాట మరువరని ,సబ్ కమిటీ ఏర్పాటు చేసిందే స్థానికత కోల్పోయిన ఉద్యోగి కోసం అని మీరే చెప్పారు. ఒకవేళ అది నిజం కాకపోతే మీరు చేతులెత్తేస్తే ఇది మీ ప్రతిష్టకు భంగం. మిమ్మల్ని మనసారా నమ్మి మీకోసం పాటుపడిన ప్రతి ఉద్యోగి నమ్మకం కోల్పోతారు. ఒక ఉద్యోగి మానసిక స్థైర్యంతో ఉద్యోగం, పూర్తి ఆరోగ్యంతో ఉద్యోగ నిర్వహణ చేయడం చాలా అవసరం. ప్రభుత్వ ఉద్యోగి ఎంతో నిష్టతతో పనిచేస్తేనే ప్రభుత్వం అన్ని రంగాల్లో, వ్యవస్థలలో అనూహ్యమైన విజయాలు దక్కించుకోగలుగుతుంది. గమనించగలరు.ఈ దసరాకి స్థానికత కోల్పోయిన ప్రతి 317 జీవో బాధితుల్ని వారి వారి స్థానిక జిల్లాలకు చేర్చితే వారు మీకు ఎల్లవేళలా రుణపడి ఉంటారు.మీరు వారికి పునర్జన్మ ప్రసాదించిన భగవంతుడు అవుతారు. దయచేసి వీలైనంత తొందరలో 317 సమస్య పరిష్కారం చేయగలరు. ఎందుకంటే ఎంత ఆలస్యం అవుతుంటే అన్ని ప్రాణాలు గాల్లో దీపాలు లాగా ఉన్నాయి. ప్రాణాలు పోయిన తర్వాత జరిగే న్యాయానికి ఏ విలువ ఉండదు. నిజానికి తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినా బిఆర్ఎస్ వారి ఖాతాలో వేసుకుంది ఎందుకంటే కాలయాపన వలన ఎక్కువ సమయం తీసుకోవడం వలన ఎన్నో ప్రాణాలు పోవడం వలన న్యాయం జరిగి ననూ నిరార్ధకంగా మారింది. అందుకని ఈసారి ఆలస్యం జరగకుండా కుదిరినంత త్వరగా శుభ పరిష్కారాన్ని చేయగలరని మనవి.

- **రత్నమాల**
317 జీవో బాధిత ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు



# నరక కూపంగా సంక్షేమ హాస్టళ్ల తీరు

**కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి ప్రకటనే నిదర్శనం**
**పదేళ్లుగా పట్టించుకోని బిఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పుడే సమస్యలు వచ్చాయన్న తీరుగా విమర్శలు**


హైదరాబాద్:



జ్వరాల భయంతో హాస్టళ్లు వణికిపోతున్నాయి. రక్తీ ఆహారం కూడా కలవర పెడుతోంది. ఇకపోతే హాస్టళ్లలో ఉండేలా పరిస్థితులు లేవని కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి తాజాగా చేసిన ప్రకటన దారుణ పరిస్థితులను కళ్లకు అద్దం పడుతున్నాయి. పదేళ్ల పాటు హాస్టళ్లను సంస్కరించామని చెప్పుకుంటున్న బిఆర్ఎస్ నేతలు దీనిపై కళ్లు తెరవాలి. ఇప్పుడే హాస్ళ్లలో సమస్యలు లేవు. అయితే ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డ తరవాత వీటిని సంస్కరించ లేదు. వాటి మానాన వాటిని వదిలేశారు. ఆర్భాటపు ప్రకటనలతో ప్రజలను మభ్య పెట్టారు. సన్న బియ్యం సరపరా పేరుతో కొన్ని రోజులు ఆరాభాటం చేశారు. అయితే సమస్యలన్నింటికి ..ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కారణమంటూ చేస్తున్న విమర్శలు వారి కుసంస్కారానికి నిదర్శనంగా చూడాలి. అన్ఇన రంగాలను విస్మరించినట్లుగానే వసతి గృహాలను కూడా పదేళ్లుగా పక్కన పెట్టేశారు. హాస్టళ్లలో వసతులు, పరిస్థితులు బాగులేక విద్యార్థులు ఇంటిబాట పడుతున్నారు. ఇటీవలకాలంలో హాస్టళ్లలో విద్యార్థులు మృతి చెందడం అధికారులు, ప్రజాప్రతినిధులను కలవరానికి గురిచేస్తోంది. సీజనల్‌వ్యాధుల ముప్పును తప్పించుకునేందుకు పలుచోట్ల వైద్యశాఖ ఆధ్వర్యంలో చర్యలు తీసుకుంటున్నప్పటికీ పూర్తిస్థాయిలో అదుపులోకి రావడంలేదు. హాస్టళ్లలో కొన్నిచోట్ల మురుగునీరు పారుతోంది. మరికొన్ని చోట్ల డంప్‌యార్డులు, పారిశుధ్య సమస్య, ఇతర ఇబ్బందులుంటున్నాయి. ఇటీవల వర్షాలతో ఒక్కసారిగా దోమలు, ఈగలు ప్రబలడంతో జ్వరాల మోత మోగుతోంది. తలనొప్పి, కడుపునొప్పి, జ్వరం, జలుబు, దగ్గు, బాడీ పెయిన్స్, అలసట తదితరసమస్యలతోనే విద్యార్థులు బాధపడుతున్నారు. సీజనల్‌వ్యాధులబారిన పడుతున్నా యంత్రాంగం ఆశించిన స్థాయిలో చర్యలు తీసుకోవడం లేదు.

(ఆధ్యాత్మిక చింతన)

# ఎప్పటిపని అప్పుడే చేయాలి !



పనిని వాయిదా వేయడం సరికాదు. ఎప్పటి పని అప్పుడే చేయాలి. పని చేయడానికి కార్యాచరణ కూడ ఆముఖ్యమే. రేపటి పనిని నేడు, నేటి పనిని ఇప్పుడే చేయాలని కార్యదీక్ష కలవాళ్లు అనుకుంటారు. అలా చెయ్యడానికి పూనుకొంటారు. అప్పుడే పనులవేగం పెరుగుతుంది. తక్కువ సమయంలో ఎక్కువ పనులు చేయడానికి వీలవుతుంది. మన జీవితకాలంలో ఏమి సాధించామన్నదే జీవన సాఫల్య గణనలోకి వస్తుంది. అంతేతప్ప, ఎన్నాళ్లు జీవించామనేది లెక్కలోకి రాదు.సమయం విలువ తెలిసినవారు క్షణమైనా వ్యర్థం చెయ్యరు. ప్రతి క్షణాన్నీ ఎలా సద్వినియోగం చెయ్యాలో ముందుగానే ప్రణాళిక సిద్ధం చేసుకుంటారు. తాము ఎంచుకున్న రంగంలో మానసికంగా, భౌతికంగా నిమగ్నులై ఉంటారు. ఒక రచయిత, కవి, చిత్రకారుడు భౌతికంగా చేసే కృషి కన్నా ఎన్నో రెట్లు మానసికంగా చేసే భావనాత్మక కృషి ఉంటుంది. నిద్రలో మనసులో మథనం జరుగుతూనే ఉంటుంది. వాటిని చెదిరిపోకుండా పదిలపరచుకోగలిగితే అద్భుత సృజనలుగా ఆవిష్కృతమవుతాయి. బ్రహ్మ సృష్టికర్త అయితే కళాకారుడు, కవి సృజనకారులు. అయితే, దేనికైనా ప్రాతిపదిక పవిత్రంగా ఉండాలి. భావ ప్రసారంలో స్పష్టత ఉండాలి. అప్పుడే అది ఆశించిన ప్రయోజనాన్ని పొందుతుంది.

## సీసీ రోడ్డు పనుల పరిశీలన



**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 27 (నినాదం) ప్రతినిధి**
గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ గోపనపల్లి గ్రామంలో రూ.50 లక్షలతో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను డిఈ విశాలాక్షి కాలనీ వాసులతో కలిసి గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు. కాలనీలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ నాణ్యతా విషయంలో ఎక్కడా కూడా రాజీపడకుండా నిర్ణీత సమయంలో సీసీ రోడ్డు పనులను పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం గోపనపల్లి గ్రామం వాసులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీఈ విశాలాక్షి, వర్క్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్, సీనియర్ నాయకులు రాజు నాయక్, శేఖర్, రంగస్వామి, మురుగ, పల్లపు చంద్రమౌళి, నరసింహ, చిన్న, విక్రమ్ స్థానిక నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 27 నినాదం న్యూస్:**
వికారాబాద్ జిల్లా బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సాయి చరణ్ రెడ్డి తన సొంత గ్రామమైన దన్నారం ప్రభుత్వ పాఠశాల లో తన జన్మదినం సందర్భంగా విద్యార్థు లకు శుక్రవారం నాడు నోటు బుక్స్ పంపిణీ చేశారు. విద్యార్థులు చదువుకు దూరం కాకుండా ఉపాధ్యాయులు చూపించే సన్మార్గంలో నడుస్తూ మంచి స్థాయికి ఎదగాలని, ఏ విద్యార్థికైనా చదువుకు ఆటంకల్పించే పరిస్థితు లు ఎదురవుతే తను అండగా నిలబడతానన్నారు, సాయి చరణ్ రెడ్డి విద్యార్థు లకు నోటు పుస్తకాలు పంపిణీ చేయడం వల్ల పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు ధన్యవాదాలు తెలియజేస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## కూల్చివేతలు ఆపి, అనుమతులిచ్చిన అధికారులపై వేటు వేయండి

**- ఎంబిఎం నాయకులు ఎస్బి గుల్షన్**



**కొడంగల్ సెప్టెంబర్ 27 (నినాదం న్యూస్):**
రాష్ట్ర రాజధాని నడిబొడ్డున హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్లు, భవనాలు కూల్చివేయడం సరికాదని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఇండ్లు, భవన నిర్మాణాలకు ఆనాడు అనుమతులిచ్చిన అధికారు లపై చర్యలు తీసుకోవాలని కొడంగల్ నియోజకవర్గ వర్గ ఎంబిఎం పార్టీ అధ్యక్షుడు ఎస్బి గుల్షన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.నాటి ప్రభుత్వం అనుమతులు ఇవ్వకపోయుంటే వారు కట్టేవారు కాదని, అనుమతులు ఇచ్చిన వారిపై ఖచ్చితంగా వేటు వేయాలన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయలేకనే హైడ్రా పేరుతో ప్రజలను మభ్యపెడుతున్నారనీ ఎద్దేవా చేశారు. హైడ్రా పేరుతో ఇప్పటికే ఇండ్లు, భవనాలు కోల్పోయిన వారికి ఇండ్లు నిర్మించి శాశ్వత నివాసం కల్పించాలన్నారు.

## ఆదర్శప్రాయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ

**- మేయర్ శాంతి కోటేష్ గౌడ్**



**జవహర్ నగర్, సెప్టెంబర్ 27:నినాదం న్యూస్,**
పోరాటకు వెనకడుగువేయని ఆదర్శప్రాయుడు, తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున నిలిచేలా ప్రాణం పోసిన ఆద్యుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని మేయర్ శాంతి కోటేష్ గౌడ్ అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ శాంతి ఆధ్వర్యంలో లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ శాంతి కోటేష్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో పోరాడిన కొండా లక్ష్మణ్ బాపూజీ నేటి తరనికి ఆదర్శమని అన్నారు. కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఆర్వో ప్రభాకర్ యాదవ్, కార్పొరేటర్లు మేక లలితాయాదవ్, శారదామనోధర్ రెడ్డి, పల్లపు రవి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం : హన్మంత్ రెడ్డి

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 27 (నినాదం న్యూస్)**
ప్రజల సమస్యల పరిష్కారమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీ చర్చి గాగ్గిల్లాపూర్ రాజీవగాంధీ నగర్లో తాగునీరు, రోడ్ల, ప్రభుత్వ కళాశాలలో షౌచాలయం (మరుగుదొడ్ల) మరమ్మతు కోసం 15 లక్షల రూపాయల నిధులను ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించారు. గత కొన్ని సంవత్సరాల నుండి చర్చి గాగ్గిల్లాపూర్ రాజీవగాంధీ నగర్ బస్తీ వాసలకు అవసరమైన మేర త్రాగునీరు లభించకపోవడం, సక్రమంగా రోడ్లు లేకపోవడం, ప్రభుత్వ కళాశాలలో షౌచాలయం (మరుగుదొడ్లు ) లేక పోవడంతో కాలానివాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దుండిగల్ మైనారిటి సెల్ అధ్యక్షులు ఎం డి నయీమ్ పాషా,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోలన్ హన్మంత్ రెడ్డితో బస్తీ వాసుల సమస్యలు వివరించారు. సమస్యలు తెలుసుకున్న కొలను హనుమంత రెడ్డి ఇంచార్జి మంత్రి శ్రీధర్ బాబు స్పెషల్ ఫండ్స్ ద్వారా 15లక్షల రూపా యలతో నిధులు మంజూరు చేపించి ప్రజా సమస్యల పరిష్కారానికి సమయ తమయ్యారు. ఈ సందర్భంగా కొలను హనుమంత రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎల్లపుడు ప్రజల కోసం పనిచేస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బి-బ్లాక్ అధ్యక్షులు బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, దుండిగల్ మున్సిపల్ అధ్యక్షులు యం. నవీన్ రెడ్డి, చేర్చి గాగ్గిల్లాపూర్ సీనియర్ నాయకులు వై. శ్రీకర్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, పద్మారావు, విజయ్, సంజీవరెడ్డి, మైనారిటీ నాయకులు. సమీర్ కాన్, ప్రభాకర్, రాజీవగాంధీ నగర్ సీనేయర్ నాయకులు సయ్యద్ అబద్దుల్ రహేమాన్(బాబు), అబద్దుల్ రాఫ్, మహమ్మద్ పాషా(లాలు), సయ్యద్ యూసఫ్ యుదీన్, దుండిగల్ మహిళా జనరల్ సెక్రెటరీ ఇర్ఫానా, సుల్తానా, నాగమణి తదితరులు పాల్గొన్నారు.



# ప్రకృతి విధ్వంసాన్ని సహించం

**- ప్రజా సంఘాల నాయకులు**
**- రాడర్ స్టేషన్‌కు వ్యతిరేకంగా తాండూర్‌లో ర్యాలీ**




**వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 27 నినాదం న్యూస్:**
ప్రకృతి విధ్వంసాన్ని సహించం అని ప్రజా సంఘాల నాయకులు పేర్కొన్నారు. నౌకదళం ర్యాడర్ స్టేషన్‌తో పెను ప్రమాదం జరుగకుండా సేవ్ నేచర్ సేవ్ దామగుండం పేరుతో శుక్రవారం నాడు తాండూర్ లో ర్యాలీ నిర్వహించారు. బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్, విధ్యా వంతుల వేదిక రామ కృష్ణ, స్వేరొస్ జిల్లా ఉపాధ్యక్షులు శివ కుమార్, ప్రజా సంఘాల సేవ్ దామగుండం పేరుతో ర్యాలీ నిర్వహించి తాండూర్ డివిజన్ సబ్ కలెక్టర్‌కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా కందుకూరి రాజ్ కుమార్ పర్యాద రామకృష్ణ మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా, హైదరాబాద్ ప్రాంతానికి స్వచ్ఛమైన ప్రాణవాయువు అందించే ఆక్సిజన్ సిలిండర్‌గా ఉన్న వికారాబాద్ జిల్లా పూడూరు మండలంలో ఉన్న దామగుండం అడవి అని, ఇలాంటి అడవిని రిజర్వ్ ఫారెస్ట్‌లో ఉన్న 2900 వందల ఎకరాల అడవి భూమిని కేంద్రం నేవీ రాడార్ స్టేషన్ నిర్మించే విధంగా అనుమతులు రావడం ప్రస్తుతం రాష్టంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఈ ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వడం సరికాదని అన్నారు.
ఈ ప్రాజెక్టులో భాగంగా 2900 ఎకరాల్లో ఉన్న దాదాపు 12 లక్షల చెట్లు కొట్టి వేయాల్సి వస్తుంది అలాగే ఆ ప్రాంతంలో ఎంతోమంది పూజించే 500 సంవత్సరాల పురాతన రామలింగేశ్వర ఆలయం ఉందని, ఈ అడవిలో సంవత్సరం అంతా నీరు ఉండే సహజ నీటి ఊడలు చాలా ఉన్నాయని అన్నారు. చుట్టుపక్కల 20 గ్రామాలలో ఉంటున్న ప్రజలు వారి పశువులను మెపుకోవడానికి అలాగే ఇతర ఔషధ మొక్కల కోసం వారు ఈ అడవిని వాడుకుంటున్నారని, ఈ అడవి నరికేస్తే తర్వాతి తరానికి స్వచ్ఛమైన ఆక్సిజన్ కూడా అందక కాలుష్యం అవుతుందని అన్నారు. ఈ ప్రాంతమంతా ఆ సిగ్నల్ నుండి వచ్చే రేడియేషన్ ప్రభావం వల్ల చుట్టుపక్కల 100 కిలోమీటర్ల వరకు రేడియేషన్ ప్రభావం ఉంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారని, రేడియేషన్ ప్రభావం వల్ల ఈ ప్రాంతంలో పక్షులు జంతువులు పంట పొలాలే కాకుండా మనుషులకు కూడా హాని జరిగే ప్రమాదం ఉంటుంది కావున ఈ ప్రకృతిని కాపాడాలని ఇక్కడ నిర్మించే నేవీ రాడార్ స్టేషన్ ను వేరే ప్రాంతానికి నిరుపయోగంగా ఉండే ప్రాంతానికి మార్చి దామగుండం అడవిని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ రాష్ట్ర నాయకులు సయ్యద్ శుకుర్, జిల్లా నాయకులు గడ్డం వెంకటేష్, సీఐటీయూ జిల్లా నాయకులు శ్రీనివాస్, బుగ్గప్ప, నాయకులు దత్తాత్రేయ, లక్ష్మణ్ చారి, పరమేశ్, టైలర్ రమేష్, జుంటుపల్లి వెంకట్ రాము ముదిరాజ్, వెంకటేష్, బసంత్ బస్వరాజు, శ్రీనివాస్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాదాపూర్ శ్రీ చైతన్య కాలేజీలో ఫుడ్ పాయిజన్

- గుట్టు చప్పుడు కాకుండా వైద్యానికి పంపించిన యజమాన్యం
- రంగంలోకి విద్యార్థి సంఘాల నాయకులు




**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 27 (నినాదం) ప్రతినిధి**
మాదాపూర్ డివిజన్ కావూరి హిల్స్ శ్రీ చైతన్య కాలేజీ అక్షర కో బాలికల క్యాంపస్‌లో విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. సుమారు 100 మంది అస్వస్థతకు గురికావడంతో వారిని సమీపంలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. వైద్య పరీక్షల అనంతరం వారికి ఫుడ్ పాయిజన్ అయినట్లు తేలింది. దీంతో గుట్టుచప్పుడు కాకుండా వారికి ట్రీట్మెంట్ చేయిస్తున్నారని విద్యార్థి సంఘం నేత నవీన్ యాదవ్ ఆరోపించారు. కనీసం విద్యార్థినుల పేరెంట్స్‌కు కూడా విషయం చెప్పలేదని, కాలేజీ నిర్వాహకులు వారి ఫోన్‌లు కూడా లిఫ్ట్ చేయడం లేదని ఫైర్ అయ్యారు. బాధిత విద్యార్థినిలకు మెరుగైన చికిత్స అందించాలని, లేనియెడల కాలేజీని ముట్టడిస్తామని నవీన్ యాదవ్ హెచ్చరించారు. చైతన్య కాలేజీలో ఇలాంటి ఘటనలు షరామామూలు అయ్యాయని ఆరోపించారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు తరచూ తనిఖీలు జరపాలని డిమాండ్ చేశారు. కాలేజీ యాజమాన్యం మాత్రం ఎవరికి ఫుడ్ పాయిజన్ కాలేదని, వైరల్ ఫీవర్ వచ్చిందని చెబుతున్నారు.

# పర్యాటక కేంద్రంగా మెదక్‌ను తయారు చేయాలి


**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**మెదక్ ప్రతినిధి సెప్టెంబర్ 27 (నినాదం న్యూస్ )**
మెదక్ జిల్లాను పర్యాటక కేంద్రంగా తయారు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. స్థానిక మెదక్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరం లో శుక్రవారం ప్రపంచ పర్యాటక దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ హాజరైనారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ జిల్లా ను పర్యటక కేంద్రం గా తీర్చిదిద్దాలన్నారు. మెదక్ జిల్లా లో ఎన్నో పర్యాటక కేంద్రాలు ఉన్నాయన్నారు. పర్యాటక ప్రాముఖ్యత, సామాజిక, సాంస్కృతిక, రాజకీయ, ఆర్థిక విలువల గురించి అంతర్జాతీయంగా ప్రజలకు అవగాహన కల్పించే దిశగా ఈ టూరిజం డేను నిర్వహిస్తారాన్నారు.నేడు ప్రపంచ వ్యాప్తంగా పర్యాటక రంగం ఎంతో అభివృద్ధి చెందుతూ వస్తోంది. ఎన్నో అందమైన ప్రదేశాలు, చారిత్రాత్మక నిర్మాణాలు పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయని, ప్రజలను ఆకర్షించేందుకు కొన్ని టూరిజం ఆర్గనైజేషన్స్ వివిధ రకాల పోటీలను కూడా నిర్వహిస్తున్నాయి. అందువల్లే అభివృద్ధి చెందుతున్న దేశాలకు టూరిజం ఎక్కువ ఆదాయం తెచ్చిపెడుతోందన్నారు. పర్యాటక దినోత్సవం సందర్భంగా జిల్లా పాఠశాల, కళాశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఉపన్యాస, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీలలో విజేతలైన విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. పర్యాటక దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ఫోటో గ్యాలరీని కలెక్టర్ ,అదికారులు తిలకిం చారు. ఫోటో గ్యాలరీ ఏర్పాటు చేసిన ఫోటోగ్రాఫర్లను సర్టిఫికెట్ మెమెంటో తో సత్కరించారు. ఈ కార్యక్ర మంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు జెడ్పిసి ఎల్లయ్య జిల్లా అటవీ అధికారి జోజో తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యతే లక్ష్మణ్ బాపూజీకి నివాళి

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**మెదక్ ప్రతినిధి సెప్టెంబర్ 27 (నినాదం న్యూస్)**
కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో శుక్రవారం కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి ఉత్సవాలలో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలందరూ ఐక్యంగా ఉండడమే కొండా లక్ష్మణ్ బాపుజికి నిజమైన నివాళి అని పేర్కొన్నారు. కుల, సామాజిక బహిష్కరణలకు తావు లేదన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజి మహోన్నత వ్యక్తి అన్నారు. నిస్వార్ధమైన సేవ అంకితభావం కల్గిన గొప్ప వ్యక్తి అన్నారు. మహనీయుల జయంతి వర్ధంతి కార్యక్రమాలు అధికారికంగా నిర్వహించడం శుభ పరిణామం అన్నారు. ప్రభుత్వం నుంచి రావలసిన అన్ని సంక్షేమ పథకాల్లో బీసీల వాటా తప్పకుండా అమలు చేస్తామన్నారు.ఈ కార్యక్రమం లో వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి నాగరాజుగౌడ్, సామాజిక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**ఆదర్శమూర్తి కొండా లక్ష్మణ్ బాపూజీ**
**- అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్**



శ్రీ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణా ఉద్యమ కారకులు, స్వాతంత్ర్యఉద్యమములో చురుకుగా పాల్గొన్నారని, ప్రతి ఒక్కరు అయన ను స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అన్నారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశము హాలు నందు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆచార్య శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్తానిక సంస్థలు) సుదీర్‌తో కలిసి జ్యోతి ప్రజల్వన గావించి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమములో అదనపు కలెక్టర్ సుదీర్, బిసి సంక్షేమ శాఖ అధికారి ఉపేందర్, డిపిఆర్ఓ చెన్నమ్మ, డిప్యూటీ డిపిఆర్ఓ ప్రభాకర్, దత్తు, సతీష్ వివిధ సంఘాల నాయకులు, సిబంది , తదితరులు పాల్గొన్నారు.

**తెలంగాణ సాధనలో కొండా లక్ష్మణ్ పాత్ర ఘనమైనది**

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 27 (నినాదం న్యూస్)**
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజుల రామారం 125 డివిజన్ ఆక్సిజన్ పార్క్ జిహెచ్ఎంసి స్పోర్ట్స్ కాంప్లెక్స్ పక్కన తెలంగాణ పోరాట యోధులు చిరస్మరణీయులు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా స్థానిక బి ఆర్ ఎస్ పార్టీ నేతలు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ భారత స్వాతంత్రోద్యమంలో, తెలంగాణ సాధనలో వారి పాత్ర ఎంతో ఘనమైనదనీ ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, పి ఎ సి ఎస్ డైరెక్టర్ పర్వ శ్రీనివాస్ యాదవ్, సౌండ్ శేఖర్, మూసాఖాన్, నారాయణ, చెట్లవెంకటేష్, ప్రసాద్, అనిత, డి లక్ష్మణ్, యాదగిరి, నాగభూషణం, జునాయిద్, హనుమంతు, రామారాం సురేష్, వహీద్ ఖురేషి, రాములు గౌడ్ రంజాన్, బద్రినాథ్, పూల మల్లేష్, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**ఆళ్లపల్లి సెప్టెంబర్ 27 నినాదం న్యూస్**
మండల పరిధిలోని జిపిఎస్ రాయపాడు పాఠశాలలో సుదీర్ఘకాలంగా ఉపాధ్యాయ వృత్తి చేపట్టి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు హెచ్ఎం నాగేంద్రబాబు, ఉపాధ్యాయులు హీరలాల్ బదిలీపై వేరొక చోటకు వెళ్ళగా శుక్రవారం నూతన పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంపత్ ఆధ్వర్యంలో గ్రామస్తులు ఘన సన్మానం చేశారు. ఉపాధ్యాయులు శ్రీను మాజీ ఎంపీపీ పెండకట్ల పాపారావు, తదితరులు పాల్గొన్నారు.

## మిస్సింగ్ కేసు నమోదు



**ఆళ్లపల్లి సెప్టెంబర్ 27 నినాదం న్యూస్**
స్థానిక పోలీస్ స్టేషన్లో ఓ వ్యక్తి మిస్సింగ్ కేసు నమోదు అయ్యింది. ఎస్సై రతీస్ తెలిపిన వివరాల మేరకు.. మండల పరిధిలోని మర్కోడు గ్రామానికి చెందిన కడియాల రాజు24వ తేదీన 10 గంటలకు రోజువారిగా ఇంటి నుంచి మంగళ షాప్ తెరవడానికి వెళ్తున్నాను అని ఇంట్లో చెప్పి వెళ్లారు. భార్య లలిత 11 గంటల నుంచి భర్తకు ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ వస్తుందని సాయంత్రం వరకు కూడా ఇంటికి రాకపోవడంతో బంధువుల ఇంటికి కూడా వెళ్లారు ఏమో అనేషి ఫోన్ చేయగా రాలేదని వారి బంధువులు చెప్తున్నారని మా భర్త ఆచూకీ తెలియడం లేదని స్థానిక పోలీస్ స్టేషన్లో భార్య లలిత ఫిర్యాదు చేయగా ఎస్సై రతీష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## సమసమాజంకై పోరాడుదాం : డివైఎఫ్ఐ




**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 27 (నినాదం న్యూస్)**
సమ సమాజంకై పోరాడుదాం అని డివైఎఫ్ఐ నేతలు అన్నారు. సర్దార్ భగత్ సింగ్ 117వ జయంతి వేడుకలను భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో షాపూర్ నగర్ కార్యాలయంలో శుక్రవారం నాడు భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షులు ఆది నాగరాజు, జిల్లా మాజీ ఉపాధ్యక్షులు పసుల అంజయ్య పాల్గొని మాట్లాడుతూ సర్దార్ భగత్ సింగ్1907 సెప్టెంబర్ 27న పంజాబ్ రాష్ట్రంలో జన్మించారు. 13 ఏళ్ల వయసులోనే సహాయ నిరాకరణోద్యమం భగత్ సింగ్ పై ప్రభావం చూపించి ఇంక్విలాబ్ జిందాబాద్ నినాదంతో స్వేచ్ఛని రగిలించి స్వరాజ్య సాధన పోరాటంలో చిరుప్రాయంలోనే ఉరికంబాన్ని సైతం ముద్దాడుతూ ప్రాణాలు వదిలిన ధీరుడని పేర్కొన్నారు. భగత్ సింగ్ ఆశయ సాధన కోసం సమసమాజ స్థాపన కోసం పేద, ధనిక భేదం లేని సమాజం కోసం యువతి యువకులు పోరాడాలని సూచించారు. విద్య, వైద్యం ఉద్యోగ కల్పనలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమవుతున్నాయని దేశంలో సంపదను మొత్తం రాజకీయ నాయకుల ముసుగులో ఉన్న పెద్దపెద్ద కార్పోరేట్ సంస్థలకు అప్పజెప్పి దేశ సంపదను లూటీ చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు కరుణాకర్, శ్రీనివాస్, వంశీ, నగేష్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

**- నివాళులర్పించిన బిజెపి సీనియర్ నాయకులు అడ్డేట్ల శ్రీనివాస్, అతెల్లి అనంతరెడ్డి**



**చేవెళ్ల సెప్టెంబర్ 27(నినాదం న్యూస్):**
స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ కోసం సర్వస్వం ధారపోసిన త్యాగశీలి జాతి గర్వించదగ్గ ఉద్యమకారుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని బిజెపి సీనియర్ నాయకులు అడ్డెట్ల శ్రీనివాస్ మండల ప్రధాన కార్యదర్శి అత్తిలి అనంతరెడ్డి అన్నారు. శుక్రవారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకొని చేవెళ్ల పట్టణ కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ నిరంకుశ నిజాం వ్యతిరేక, తెలంగాణ ఉద్యమ నాయకులలో ప్రముఖుడు కొండా లక్ష్మణ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కృష్ణ గౌడ్, శేర్వలింగం బిజెపి నాయకులు కుంచం శ్రీనివాస్ జయశంకర్, మధుసూదన్ రెడ్డి, శంకరాచారి, చంద్రశేఖర్ రెడ్డి, కృష్ణ, ప్రకాష్ గణేష్,హర్షిత్, ప్రకాష్, భార్గవ్ రెడ్డి జై సింహ, రఘునాథ్ రెడ్డి నవీన్, ఉపేందర్, త్రినేత్ర ,శ్రీతం, చంద్రం, జగదీశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డిజెఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా పొన్నాల రవీంధర్



**కోహెడ, సెప్టెంబర్ 27 (నినాదం న్యూస్):**
డిజెఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా పొన్నాల రవీందర్ ఎన్నికయ్యారు. తెలంగాణ డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జాతీయ, రాష్ట్ర నాయకత్వం ఆదేశాల మేరకు శుక్రవారం డిజెఎఫ్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోల శ్రీనివాస్, రాష్ట్ర క్రమశిక్షణా కమిటీ చైర్మన్ మల్లయ్య మహర్షి, జేపీఎఫ్ రాష్ట్ర కన్వీనర్ చింతకింది సింగరయ్యల అధ్యక్షతన డిజెఎఫ్ సిద్దిపేట జిల్లా కమిటీని నియమించడం జరిగింది. సభ్యులందరి సమక్షంలో సిద్దిపేట జిల్లా కమిటీని అందరి ఆమోదయోగ్యంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డిజెఎఫ్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులుగా పొన్నాల రవీంధర్, జిల్లా ఉపాధ్యక్షులుగా గుర్రపు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా గొర్ల విజయకుమార్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా పొన్నాల సంజీవ్, జిల్లా ప్రచార కార్యదర్శిగా మంద దయాకర్, కార్యదర్శులుగా బోయిని రమేష్, వేల్పుల సామ్యుల్, సహాయ కార్యదర్శిగా బొద్దుల శ్రీనివాస్, అధికార ప్రతినిధిగా జీడికంటి సుధాకర్, కోశాధికారిగా ఎలికట్టె నరసయ్య, కార్యవర్గ సభ్యులుగా తలారి నగేష్, భువనగిరి శేషుకుమార్లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పొన్నాల రవీంధర్ మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్షుడిగా నియమించిన డిజెఎఫ్ జాతీయ రాష్ట్ర నాయకులకు, తన ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన డిజెఎఫ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు రవీంధర్ పేర్కొన్నారు.

## భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

**- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 27 నినాదం న్యూస్**
జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని అటవీ, రెవెన్యూ భూముల మధ్య నెలకొన్న భూ సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో అటవీ, రెవెన్యూ భూ సమస్యలపై రెవెన్యూ, అటవీ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. కాటారం మండలం పోచంపల్లిలోని సర్వే నంబర్ 1లో 660 ఎకరాల భూ సమస్య ఉందని, పరిష్కరించడానికి కాటారం సబ్ కలెక్టర్, అటవీశాఖ అధికారులు సంయుక్త పరిశీలన చేయాలని సూచించారు. అలాగే జిల్లాలో ఉన్న రెవెన్యూ, అటవీ సమస్యలు పరిష్కారానికి గెజిట్ ప్రకారం పక్కా సర్వే నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో డిఎఫ్ఓ వసంత, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డిఓ మంగిలాల్, తహసీల్దార్లు, ఎఫ్ఆర్ఓలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం ధ్వంసం



**కోదాడ, సెప్టెంబర్ 27 (నినాదం న్యూస్):**
కోదాడ పట్టణంలోని ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో 25 కేసుల అక్రమ మద్యాన్ని పోలీసులు శుక్రవారం ధ్వంసం చేశారు. ఎన్నికల సమయంలో సీజ్ చేసినటువంటి ఈ మద్యం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పూర్తిస్థాయిలో నిర్వీర్యం చేసినట్లు పట్టణ సిఐ రాము తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ శంకర్, స్థానిక ఎస్సైలు, కానిస్టేబుల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కుక్కల బెడదను నివారించాలి



**చింతపల్లి , సెప్టెంబరు 27(నినాదం న్యూస్)**
మండల కేంద్రంలో కుక్కల బెడద నుంచి చిన్నారులకు రక్షించాలని కోరుతూ శుక్రవారం ఎంపీడీవోకు గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలో కుక్కల బెడద విపరీతంగా పెరిగిందన్నారు. మూడు రోజుల క్రితం రెండు సంవత్సరాల చిన్నారిపై కుక్కలు దాడి చేయడంతో తలకు 18 కుట్లు వేయించినట్లు తెలిపారు. గ్రామంలో ఇప్పటికే సుమారు 20 మంది వరకు కుక్క కాటుకు గురైనారని తెలిపారు.గ్రామంలో కుక్కల బెడద నివారణకు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. వినతి పత్రం అందించిన వారిలో వెన్నం శేఖర్ ,మోర వెంకటరమణ ,కంచుకట్ల సాయిప్రసాద్ ,గంట జగదీష్ ,సోమరాజు ప్రదీప్, సోమరాజు సాయికుమార్, కంచుకట్ల ప్రవీణ్, లక్ష్మణ్, నరసింహ, శివ ,తదితరులు ఉన్నారు.

## కాటారం మండల విద్యాధికారిగా ఇంజపల్లి శ్రీదేవి



**కాటారం సెప్టెంబర్ 27 నినాదం న్యూస్**
కాటారం మండల విద్యాధికారిగా ఇంజపల్లి శ్రీదేవి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎం.ఆర్.సి. సిబ్బంది శాలువా, పుష్పగుచ్ఛంతో హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## విహారయాత్రకు కేజీబీవీ విద్యార్థులు

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో,(నినాదం):**
తెలంగాణ ప్రభుత్వం పర్యటశాఖ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా జిల్లాలోని వివిధ పాఠశాలల విద్యార్థులను విజ్ఞాన విహార యాత్రకు పర్యాటకశాఖ తరపున తీసుకెళ్లారు. శుక్రవారం ఉదయం జిల్లా కేంద్రంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ మహేందర్ జి జెండా ఊపి విహారయాత్రను ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ ఆదేశాల మేరకు పర్యాటక శాఖ అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ డాక్టర్ క్రిస్మస్ సూర్య కిరణ్ పర్యవేక్షణలో జవహర్ నగర్, మదనపల్లిలోని కేజీబీవీ విద్యార్థులను వరంగల్ కోట, వేయి స్తంభాల గుడి, భద్రకాళి దేవాలయం, రామప్ప దేవాలయం, రామప్ప సరస్సు ప్రదేశాలను చూపించినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ కుసుమ సూర్య కిరణ్, టూరిజం గైడ్స్ గోరంట్ల విజయకుమార్, వెంకటేష్, సేవా టూరిజం సభ్యులు శ్రీకాంత్ , మహేష్ పర్యాటక అభివృద్ధి సంస్థ హరిత హెూటల్ లక్నవరం రామప్ప సిబ్బంది శివ రాము ప్రవీణ్ శ్రావణ్ హటియా తదితరులు పాల్గొన్నారు.




## అంగన్వాడీల్లో పౌష్టికాహార పర్యవేక్షణ అవసరం

**పోషణ అభియాన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాగమయి**



**సత్తుపల్లి, సెప్టెంబర్ 27 (నినాదం న్యూస్)**
అమ్మ ఒడి తరువాత చిన్నారులు వెళ్ళేది అంగన్వాడీ బడికి మాత్రమే అని, అంగన్వాడీ ఉపాధ్యాయులు, ఆయాలు పని తీరు గొప్పదని, గర్భిణులకు, చిన్నారులు పౌష్టిక ఆహారం పర్యవేక్షణ అవసరం ఉందని ఎమ్మెల్యే రాగమయి తెలిపారు. కల్లూరు మండల సీ.డీ.పీ.ఓ జ్యోతి ఆధ్వర్యంలో కల్లూరు ప్రాజెక్ట్ లోని కల్లూరు, చంద్రుపట్ల, పేరువంచ, చిన్న కోరుకొండ గ్రామాల అంగన్వాడి పోషణ అభియాన్ కార్యక్రమంలో సత్తుపల్లి శాసన సభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ పాల్గొన్నారు. గర్భిణీ మహిళలకు పోషకాహార లోపాలు, శిశు మరణాలు, గర్భిణీ మహిళలు, నిర్దిష్టమైన శిశువు బరువు, ఆహార నియమాలు గురించి కల్లూరు మండలం అంగన్వాడీ ఉపాధ్యాయులకు అధికారులతో కలిసి డాక్టర్ రాగమయి ఆరోగ్య సూచనలు, సలహాలు ఇచ్చారు. మాత శిశు సంరక్షణకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలా సహాయ, సహకారాలు అందిస్తుందని అన్నారు. కల్లూరు సీ.డీ.పీ.ఓ ఆధ్వర్యంలో కల్లూరు మండలం నుండి 25 మంది గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం, 20 మంది పిల్లలకు అక్షరాబ్యాసం, ఆరుగురు పిల్లలకి అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. కల్లూరు మార్కెట్ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, కల్లూరు సీ.డీ.పీ.ఓ జ్యోతి, మండల రెవెన్యూ అధికారులు, మెడికల్ అధికారులు, పోషణ అభియాన్ కో ఆర్డినేటర్, ఏ.సీ.డీ.పీ.ఓ, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, సూపర్ వైజర్, అంగన్వాడీ టీచర్స్, ఆయాలు, సీనియర్ నాయకులు పసుమర్తి చంద్ర రావు, కాంగ్రెస్ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## సూర్య నాయక్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుంది

**ఎమ్మెల్యే బాలు నాయక్**



**చింతపల్లి, సెప్టెంబరు 27(నినాదం న్యూస్)**
మండల పరిధిలోని పాలెం తండా గ్రామానికి చెందిన నేనావత్ సూర్య నాయక్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుందని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. ఏడాది క్రితం అన్నదమ్ముల భూ వివాదాల కారణంగా అస్వస్థతకు గురై ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. అట్టి విషయాన్ని రెవెన్యూ శాఖ, పోలీస్ శాఖ అధికారులు స్థానిక ఎమ్మెల్యే బాలు నాయక్ కు తీసుకెళ్లడం జరిగింది. దాంతో ఎంఎల్ఏ బాలు నాయక్ మానవతా దృక్పథంతో భాదిత కుటుంబానికి ప్రభుత్వం నుంచి 3ఎకరాల భూ పట్టా, కుటుంబంలో ఒకరికి ఔట్ సోర్సింగ్ ఉద్యోగ పట్టా పత్రాన్ని అధికారులతో కలిసి శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీరాములు, డి ఎస్ పి. గిరి బాబు, కాంగ్రెసు పార్టీ నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,మాజీ జడ్పీటీసీ హరి నాయక్, ప్రజా ప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వినియోగిస్తే భారీ జరిమానా



**కాటారం, సెప్టెంబర్ 27 నినాదం న్యూస్**
కాటారం మండల కేంద్రంలోని వ్యాపార కూడలిలో పంచాయతీ అధికారి పిల్లి వీరస్వామి ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వినియోగంపై హెూటల్లు పలు షాపులపై గ్రామపంచాయతీ సిబ్బందిలో తనిఖీలు నిర్వహించారు. షాపుల యజమానులు ప్లాస్టిక్ వినియోగిస్తే కఠిన చర్యలు జరిమానా విధిస్తామని హెచ్చరించారు. గ్రామాలల్లో స్వచ్ఛతకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కాటారం గ్రామ పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ షకీర్ ఖాన్ అన్నారు. కాటారం గ్రామ పంచాయతీ పరిధిలో ఎవరూ కూడా ప్లాస్టిక్ వస్తువులను అమ్మవద్దని, కొనవద్దని సూచించారు. ఎవరైనా వ్యాపారులు ప్లాస్టిక్ కవర్లు, ప్లేట్లు, ఇతరత్రా వస్తువులు విక్రయించినట్లైతే భారీ జరిమానా విధించి చర్యలు చేపట్టడం జరుగుతుందని పంచాయతీ కార్యదర్శి షగీర్ ఖాన్ తెలిపారు. గ్రామాలు స్వచ్ఛత దిశలో పయణించాలంటే ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నారు. ప్లాస్టిక్ కవర్లు వాడకుండా బట్ట సంచులను వాడి పర్యావరణానికి హానీ కలుగకుండా చూసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### దుండగుల దాడిలో గాయపడిన

## బీట్ ఆఫీసర్లను పరామర్శించిన మంత్రి కొండా



**వరంగల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 27 (నినాదం న్యూస్)**
ములుగు జిల్లా తాడ్వాయి రేంజ్, గంగారం సెక్షన్ పరిధిలోని దామరవాయి బీట్ -2 లోని అటవీ ప్రాంతంలో దుండగుల దాడిలో గాయపడి, వరంగల్ ములుగు రోడ్ లోని గార్డియన్ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ వినోద్ కుమార్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ శరత్ చంద్రలను అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి కొండా సురేఖ పరామర్శించారు. శుక్రవారం మధ్యాహ్నం గార్డియన్ ఆసుపత్రికి చేరుకుని వారు చికిత్స పొందుతున్న వార్డు లోకి వెళ్ళి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.దుండగులతో ఘర్షణకు దారి తీసిన పరిస్థితులను డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్ మంత్రి సురేఖకు వివరించారు. చికిత్స పొందుతున్న అటవీ అధికారుల కుటుంబ సభ్యులతో మాట్లాడి వారిని ఓదార్చారు. ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని వారికి భరోసానిచ్చారు. వారికి జరిపిన పరీక్షలు, తీసుకోవాల్సిన జాగ్రత్తల పై వైద్యాధికారులతో చర్చించారు. మెరుగైన చికిత్సను అందించాలని వారికి సూచించారు. వారు పూర్తిగా కోలుకునే దాకా పరిస్థితిని నిరంతరం సమీక్షించాలని డిఎఫ్ఓ ను మంత్రి సురేఖ ఆదేశించారు.ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ అటవీ సంపద పరిరక్షణే ధ్యేయంగా సైనికుల్లా పోరాడుతున్న అటవీ అధికారులు, సిబ్బందిని ఇబ్బందులకు గురిచేసేవారు ఏ స్థాయిలో ఉన్నా ఉపేక్షించబోమని తేల్చి చెప్పారు. అడవుల పరిరక్షణే ధ్యేయంగా అహరహం శ్రమిస్తున్న అటవీ సిబ్బందిని కంటికి రెప్పలా కాపాడుకుంటామని అన్నారు. అటవీ అధికారుల పై జరుగుతున్న దాడులు, వారు క్షేత్రస్థాయిలో ఎదుర్కొంటున్న ఇబ్బందుల పై ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. ఈ దిశగా చేపట్టాల్సిన సంస్కరణల పై సీఎం రేవంత్ రెడ్డి, అటవీశాఖ ఉన్నతాధికారులతో చర్చిస్తానని మంత్రి తెలిపారు. అటవీ అధికారుల పై దాడికి తెగబడిన వారి పై హత్యాయత్నం కేసు నమోదు చేసి, కఠిన శిక్షలు పడే విధంగా చర్యలు చేపడతామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.

## ఘనంగా కొండ లక్ష్మణ్ జయంతి



**ఆళ్లపల్లి సెప్టెంబర్ 27 నినాదం న్యూస్**
ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ స్వాతంత్ర సమరయోధుడు జయంతి వేడుకలు మండల పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రభుత్వ వైద్యురాలు సంఘమిత్ర ఆధ్వర్యంలో బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... స్వాతంత్ర సమరయోధుడు, తెలంగాణ కోసం సర్వస్వం దార పోసిన త్యాగశీలి ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ రమాదేవి, ల్యాబ్ టెక్నీషియన్ పార్వతి, స్టాఫ్ నర్స్ సంజీత, ఏఎన్ఎం సుగుణ, సావిత్రి,హెల్త్ అసిస్టెంట్ నరేష్, నాగేశ్వరరావు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

**పినపాక మండలంలో** ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం నాడు ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు నిర్వహించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం ఎంపీడీవో రామకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతానికి దాస్య విముక్తి కల్పించిన నాయకుల్లో కొండా లక్ష్మణ్ బాపూజీ ఒకరు అని అన్నారు. ఎంపీఓ వేంకటేశ్వర రావు, కంప్యూటర్ ఆపరేటర్లు యక్కంటి కొండారెడ్డి, మలకం లలిత, పర్శిక సరస్వతి, సుతారి గోపాల్, భాను ప్రసాద్, మిషన్ భగీరథ కార్మికులు, ఉప్పాక వాల్ ఆపరేటర్ కె పవన్ పాల్గొన్నారు.

**వరంగల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 27 (నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవదాయ, ధర్మాదాయ శాఖల రాష్ట్ర మంత్రి కొండా సురేఖ- మురళీధర్ రావు ఆదేశానుసారం మాన్యశ్రీ కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గం వరంగల్ గోపాల స్వామి టెంపుల్ బస్ స్టాప్ వద్ద కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ లీడర్ గోపాల నవీన్ రాజ్, వరంగల్ తూర్పు సీనియర్ నాయకులు నల్గొండ రమేష్ ,అయూబ్, వరంగల్ జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ సోమ లక్ష్మి, మహిళా నాయకురాళ్లు, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## స్వచ్ఛంద సేవకుడు చంద్రమౌళి మృతి

**-సంతాపం తెలిపిన ఎమ్మెల్యే రాగమయి**





**సత్తుపల్లి, సెప్టెంబర్ 27 (నినాదం న్యూస్)**
కో ఆపరేటివ్ బ్యాంక్ విశ్రాంత ఉద్యోగి స్వచ్ఛంద సేవకులు చంద్రమౌళి (80) శుక్రవారం తెల్లవారుజామున గుండె పోటుతో మృతి చెందారు. పట్టణంలోని విద్యానగర్ నివాసి చంద్రమౌళి. చంద్రమౌళికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. సత్తుపల్లి పట్టణంలో కో-ఆపరేటివ్ బ్యాంక్ ఉద్యోగిగా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ అనంతరం సత్తుపల్లి బస్టాండ్ నందు స్వచ్ఛందంగా బస్సుల రాకపోకలకు సంబంధించిన సమాచారాన్ని ప్రయాణికులకు చేరవేసి తన వంతుగా సమాజానికి సేవ చేయాలని చంద్రమౌళి. భావించారు. ఎటువంటి జీతభత్యాలు తీసుకోకుండా సత్తుపల్లి బస్టాండ్ ప్రాంగణంలో బస్సుల రాకపోకలను మైక ద్వారా తన జీవనాన్ని ప్రయాణికుల సేవకు వినియోగించారు. చంద్రమౌళి మరణం పట్ల సత్తుపల్లి ఆర్టీసీ డి.ఎం రాజ్యలక్ష్మి, సి.ఐ విజయలక్ష్మిలు ఆయన మృతికి సంతాపం వ్యక్తం చేశారు. సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పలువురు స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు సంతాపం తెలియజేశారు.

## ఎంఈఓ శాంతరావుకు ఘన సన్మానం



**ఆళ్లపల్లి సెప్టెంబర్ 27 నినాదం న్యూస్**
మండల పరిధిలోని ఎంపీపీఎస్ లొద్దిగూడెం పాఠశాలలో పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో మర్కోడు కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మండల నూతన ఎంఈఓ శాంతారావు హాజరై కాంప్లెక్స్ సమావేశాలు ప్రభుత్వ నియమాలకు అనుగుణంగా జరగడం అభినందించాల్సిన విషయమని అన్నారు. తదనంతరం నూతన ఎంఈఓ ను కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బాబులాల్ ఆధ్వర్యంలో ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి ప్రేమికులు జాకారం హెచ్ఎం షేక్ మహమ్మద్ పాషా, నాగు,భోజ్య, శంకర్,సమ్మక్క,నరేష్, సత్యనారాయణ, మోహన్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలి

**నేదునూరి జ్యోతి భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు**



**వరంగల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 27 (నినాదం న్యూస్)**
బ్లాక్ మార్కెట్ వ్యవస్థను రూపుమాపి ఇతర నిత్యవసర వస్తువులు కూరగాయల ధరలు తగ్గించాలని భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, సిపిఐ సీనియర్ నాయకులు మోతె డిమాండ్ చేశారు. హసన్ పర్తి మండల కేంద్రంలో శుక్రవారం భారత కమ్యూనిస్టు పార్టీ మండల సమితి కార్యదర్శి మెట్టు శ్యామసుందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిలు గా భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, సిపిఐ సీనియర్ నాయకులు మోతిలింగారెడ్డి హాజరై మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగు చర్యలు చేపట్టి ధరలను తగ్గించాలని,తద్వారా వినియోగదారులను ఆదుకోవాలని కోరారు. కనీస మద్దతు ధర గిట్టుబాటు ధర లేక పండించినటువంటి రైతాంగాన్ని ఒకవైపు మధ్య దళారీ వ్యవస్థ దోపిడీ చేస్తుండగా బ్లాక్ మార్కెట్ చేసి కృత్రిమ కొరత సృష్టిస్తూ విపరీతంగా ధరలు పెంచి వినియోగదారులను విపరీతంగా దోచుకోవడం జరుగుతుందని ఈ దోపిడి పై ప్రజలు తిరుగుబడక ముందే ధరలను తగ్గించి పేదలని ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శి నేదునూరి రాజమౌళి, మైనార్టీ నాయకులు షేక్, బాబు, జయగిరి సిపిఐ కార్యదర్శి గడ్డం చంద్రమౌళి, కనకయ్య, శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలి

**- మున్సిపల్ చైర్మన్ దుర్గాప్ప గారి అశోక్ గౌడ్**

**మెదక్ ప్రతినిధి సెప్టెంబర్ 27 నినాదం న్యూస్**
ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ దుర్గప్ప గారి అశోక్ గౌడ్ అన్నారు. నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా తెలంగాణ బాలుల గిరిజన కళాశాలలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ దుర్గప్ప గారి అశోక్ గౌడ్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేదించాలని, మన పరిసరాలు శుభ్రంగా ఉంటే ఊరు శుభ్రంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మునిసిపల్ కమీషనర్ డాక్టర్. రామకృష్ణ రావు, ప్రిన్సిపాల్ బలరాం, సానిటరీ ఇన్స్పెక్టర్ మురళి, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శ్రీకాంత్, వార్డ్ ఆఫీసర్స్ రాములు, సురేష్, దుర్గయ్య,పరుశరాములు రాజు, జవాన్ ఎల్లం మునిసిపల్ సిబ్బంది, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



## దేశం కోసం పని చేయడం గర్వకారణం

**- భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 27 నినాదం న్యూస్**
దేశం కోసం పనిచేయడం గర్వకారణమైన విషయమని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శుక్రవారం నాడు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఐడిఓసి కార్యాలయపు హాలులో ఉపాధి, శిక్షణ శాఖ ఆద్వర్యంలో నిర్వహించిన అగ్నిపత్ స్కీం ద్వారా అగ్ని వీర్ వాయు కార్యక్రమం గురించి విద్యార్థులకు, యువతి యువకులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొని విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశం కోసం పనిచేయడం గర్వకారణమైన విషయమని జిల్లా నుండి ఆర్మీ, నేవీ, ఏవియేషన్ లో చేరి దేశానికి సేవ చేయాలని తద్వారా తల్లిదండ్రులకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. 17 నుండి 21 సంవత్సరాల లోపు యువత అగ్నిపత్‌కు ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. విద్యార్థులకు యువతకు అవగాహన కల్పించడానికి హైదరాబాద్ ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అధికారులు క్లుప్తంగా తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థి, యువత దేశ సేవకు ముందుకు అడుగు వేయడానికి చక్కని సమయమని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీఈవో రాజేందర్, ఉపాధి కల్పన అధికారి శ్యామల, అగ్నిపత్ శిక్షకులు సందీప్, యువత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కోర్టు ప్రాంగణంలో స్వచ్ఛతా హి సేవా



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 27 నినాదం న్యూస్**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోర్టు ప్రాంగణం లో జరిగిన స్వచ్ఛ్ హై సేవా కార్యక్రమంలో జడ్జి పాల్గొని కోర్టు సిబ్బంది న్యాయవాదులతో కలిసి పరిసరాలను శుభ్రం చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకున్నప్పుడే ప్రజల ఆరోగ్యాలు బాగుంటా యని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. నారాయణ బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కే. జయరాం రెడ్డి, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి రామచంద్రా రావు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఏదులాపురం శ్రీనివాస్ న్యాయవాదులు మరియు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## మహాముత్తారం ఎంఈఓగా సంజీవరెడ్డి



**మహాముత్తారం, సెప్టెంబర్ 27 (నినాదం):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం ఎంఈఓగా ములుగుపల్లి ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పాశం సంజీవరెడ్డి శుక్రవారం పదవి బాధ్యతలు చేపట్టారు. గతంలో సంజీవరెడ్డి మండల నోడల్ అధికారిగా సేవలు అందించారు. ఎంఈఓ గా పదవీ బాధ్యతలు చేపట్టిన పాశం సంజీవరెడ్డిని మండలంలోని ఆయా ప్రభుత్వ పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు ఆయా ఉపాధ్యాయ సంఘాల లీడర్లు శాలువాలతో సత్కరించారు.

## పేదల ఇళ్లను కూల్చే హక్కు ప్రభుత్వానికి లేదు

**- మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్**



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 27 ( నినాదం న్యూస్)**
కష్టపడి నిర్మించుకున్న పేదల ఇళ్లను కూల్చే హక్కు ప్రభుత్వానికి లేదని మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్ అన్నారు. శుక్రవారం మందుల వాడ పరిసర ప్రాంతాలను పరిశీలించి కాలనీ వాసులకు ధైర్యం చెప్పారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూల్చి వేతల ద్వారా ప్రభుత్వం పేరు తెచ్చుకోవాలని భావిస్తున్నట్లుందని తెలిపారు. కూల్చివేతలు రాజ్యాంగ సహజ న్యాయ సూత్రాలకు వ్యతిరేకంగా ఉందని విమర్శించారు. వార్డులో ఇరిగేషన్ శాఖ మార్కింగ్ చేయడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని అన్నారు.అనంతరం వార్డులలో మార్కింగ్ చేయవద్దని ఆర్డీవోకు, ఇరిగేషన్ శాఖకు వినతి పత్రాన్ని అందజేశారు.

## వరద బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం : బిఆర్ఎస్

**కోదాడ (అనంతగిరి), సెప్టెంబర్ 27 (నినాదం న్యూస్):**
వరద బాధితులను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బిఆర్ఎస్ అనంతగిరి మండల అధ్యక్షులు నల్లా భూపాల్ రెడ్డి విమర్శించారు. ఈ మేరకు చనుపల్లి గ్రామంలోని సహాయం అందలేదంటూ వరద బాధితుల తరపున శుక్రవారం స్థానిక ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వరద బాధితులకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు .ఈ మేరకు స్థానిక ఎమ్మార్వో హిమబిందు కు వినతిపత్రం అందజేసినట్లుగా తెలిపారు. అందజేశారు లేనియడల బాధిత కుటుంబాలకు న్యాయం జరిగే వరకు వారి తరుపున పోరాటం చేయటానికి పార్టీ సిద్దంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు అఫ్జల్, సైదిరెడ్డి, అక్బర్ ,శివ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.







# కొండా లక్ష్మణ్ ఆశయాలను కొనసాగించాలి

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, సెప్టెంబర్ 27 (నినాదం న్యూస్):**
స్వార్థ ప్రయోజనాల కోసం కాకుండా ప్రజల కోసం పోరాటం చేసిన మహా వ్యక్తి స్వాతంత్ర సమరయోధులు, తెలంగాణ తొలి తుది ఉద్యమకారులు ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ అని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్క రూ కొనసాగించాలని జిల్లా కలెక్టర్ దివాకర్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సంక్షేమ భవనంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఒక చిన్న గ్రామంలో పుట్టిన ఆయన ప్రాథమిక విద్యను అదే గ్రామంలో కొనసాగించి ఉన్నత చదువుల కోసం హైదరాబాద్ చేరారని, ఆ సమయంలోనే స్వాతంత్రం కోసం నిరం కుశ నిజాం వ్యతిరేక ఉద్యమంలో పాల్గొన్నారని వివరించారు. బ్రిటిష్ కాలంలో ఎన్ని శిక్షలు వేసినా భయ పడకుండా పోరాటంలో ముందుకు సాగారని, విద్యార్థి దశలోనే అనేక కష్టాలు వచ్చినప్పటికీ పోరాట ప్రతిభను తగ్గించలేదని అన్నారు. తెలంగాణ ఏర్పాటు కోసం మంత్రి పదవిని త్యాగం చేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. బీసీ కులాల వర్గీకరణ జరిగిన పక్షంలో బీసీ కులాల అందరూ ఐక్యంగా ఉండాలని పిలుపు నిచ్చారని. గొప్ప నాయకులను ఆదర్శంగా తీసుకొని వారిని స్మరించుకుంటూ వారి ఆశయాలతో ముందుకు కొనసాగాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి సిహెచ్. రవీందర్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తుల రవి, పద్మశాలి కుల సంఘం నాయకులు డిపి జనార్ధన్, గుర్రపు శ్రీధర్, చిందం రాజమల్లు, కందగట్ల సారయ్య, బీసీ కులాల సంఘ నాయకుడు ముంజాల బిక్షపతి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

**మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజి**

**- భూపాల్ పల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు,**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 27 నినాదం న్యూస్**
తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్ష మేరకు ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలని 1969లో మంత్రి పదవిని తృణపాయంగా వదిలేసిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజి అని భూపాల్ పల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు , జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మలు అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఐడిఓసి కార్యాలయం లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి వేడుకల్లో ముఖ్య అతిధిగా పాల్గొని భూపాల్ పల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు , జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, వివిధ కుల సంగాల నాయకులతో కలిసి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం వారు మాట్లాడారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను సిద్ధాంతాల కొరకు మనందరం కృషి చేయాలని అన్నారు. ఆ మహనీయుని జయంతిని అధికారికంగా నిర్వహించుటకు ఉత్తర్వులు జారీ చేసిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. కొండా లక్ష్మణ్ బాపూజిని విద్యార్థులు ఆదర్శంగా తీసుకుని పట్టుదలతో సైంటిస్టులు, కలెక్టర్లు, ఎస్పీలు ఉపాధ్యాయులు, సాఫ్ట్ వేర్ ఇంజనీరులు, ప్రజాసేవకులు గాను, లాయర్లు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి శైలజ, డిపిఆర్వో శ్రీనివాస్, అన్నిశాఖల జిల్లా అధికారులు, వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**నిస్వార్థ సేవకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ : తాసిల్దార్**

**నూతనకల్ సెప్టెంబర్ 27 నినాదం న్యూస్**
తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం పరితపించిన నిస్వార్థ సేవకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ మహనీయుడని తాసిల్దార్ శ్రీనివాసరావు అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఐదు దశాబ్దాలు అలుపెరుగని కృషి చేశారని కొనియాడారు. కొండా లక్ష్మణ్ జయంతి సందర్భంగా ఆయనను స్మరించుకున్నారు. బహుభాష కోవిదుడైన బాపూజీ జీవితాంతం బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి పాటుపడ్డారని పేర్కొన్నారు. డిప్యూటీ తాసిల్దార్ వంశీరాజ్,ఆర్ఐ ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ రామచంద్రయ్య, ప్రగతి, భాగ్యలక్ష్మి, సరిత, ఆఫీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

**బలహీన వర్గాల ఆశాజ్యోతి కొండా లక్ష్మణ్**

**- తొర్రూరు తహసిల్దార్ జీ శ్రీనివాస్**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 27 (నినాదం న్యూస్):** తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధుడు, బడుగు, బలహీన వర్గాల స్ఫూర్తి ప్రదాత కొండా లక్ష్మణ్ బాపూజి అని తొర్రూరు తహసిల్దార్ జి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతిని పురస్కరించుకొని తహసిల్దార్ కార్యాలయం లో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ.. కొండా లక్ష్మణ్ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించు కోవడం అత్యంత గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమ ంలో డిప్యూటీ తహసిల్దార్ నరసయ్య, ఆర్ఐ బషీర్, సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ రెడ్డి, కార్యాలయ సిబ్బంది దూగుంట్ల శ్రీనివాసరావు, నర్మద, జ్యోతి, వనిత, ప్రసన్న, సందీప్, యశ్వంత్, రమేష్, సుధాకర్, జానీ, రవి, ధరణి ఆపరేటర్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

**చింతపల్లి తహసీల్దార్ కార్యాలయంలో**
కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రమా కాంత్ శర్మ బాపూజీ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ సునీత, జూనియర్ అసిస్టెంట్‌లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## విద్యుత్ అత్యవసర పనులను మార్చిలోపు పూర్తి చేయండి

**విద్యుత్ అధికారుల సమీక్షలో**

**ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**



**చౌటుప్పల్ సెప్టెంబర్ 27(నినాదం న్యూస్)**
విద్యుత్ అత్యవసర పనులను మార్చిలోపు పూర్తి చేయండి అని విద్యుత్ అధికారుల సమీక్షలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశించారు. మునుగోడు నియోజకవర్గంలోని యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో ఉన్న చౌటుప్పల్ మండలం చౌటుప్పల్ మున్సిపాలిటీ నారాయణపూర్ మండలంలో జరుగుతున్న విద్యుత్ పనులపై చౌటుప్పల్ లోని క్యాంపు కార్యాలయంలో విద్యుత్ అధికారులతో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఇటీవల విద్యుత్ అత్యవసర పనుల కోసం రూ.20 కోట్లు మంజూరు కాగా గ్రామాలలో ఎటువంటి విద్యుత్ పనులు చేపట్టాలనే దానిపై విద్యుత్ అధికారులకు సూచన చేశారు. విద్యుత్ లైన్ల మార్పిడి, కొత్త ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటు లూజు లైన్ల తొలగింపు, సబ్ స్టేషన్ లో పవర్ ట్రాన్స్ఫార్మర్ల కెపాసిటీ పెంపు పనులతో పాటు గ్రామాల వారీగా విద్యుత్తు అత్యవసర పనులను గుర్తించి వాటిని పూర్తి చేయాలన్నారు. ఇప్పుడు మంజూరైన రూ.20 కోట్లతో పాటు మరో ఏడు కోట్ల రూపాయలకు విద్యుత్ అధికారులు ప్రతిపాదన సిద్ధం చేశారు... అయితే గ్రామాలలో విద్యుత్తు లైన్లు అడ్డదిడ్డంగా ఉన్నాయని ఒక గ్రామంలో విద్యుత్ ను క్రమ పద్ధతిలో ఏర్పాటు చేసే విధానాన్ని తీసుకురావాలని, ఒక గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని ఆ విధానాన్ని అమలుపరచాలని కోరారు. ఒక గ్రామంలో గృహ అవసరాలకు, వ్యవసాయానికి, వాణిజ్యానికి అవసరమయ్యే లైన్లను, వాటికి అవసరమయ్యే ట్రాన్స్ఫార్మర్లను ఎక్కడ ఏర్పాటు చేయాలి ఎంత ఎత్తులో ఏర్పాటు చేయాలనే దానికి సంబంధించి గ్రామాలలో తిరిగి ప్రణాళిక రూపొందించా లన్నారు.గ్రామాలలో ఒకసారి ఈ విధానాన్ని అవలంబిస్తే నాణ్యత భద్రతతో కూడిన విద్యుత్ను ప్రజలకు అందించిన వాళ్ళం అవుతామని తెలిపారు.మున్సిపాలిటీలలో పోల్స్ ఎత్తు పెంచాలని, గుర్తింపు లేని సర్వీసులను తొలగించాలని అధికారులను ఆదేశించారు.ఈ సమీక్ష సమావేశంలో చౌటుప్పల్ ముఖ్య నాయకులు,యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్ ఈ సుధీర్ బాబు, చౌటుప్పల్ డి ఈ విజయభాస్కర్ రెడ్డి, ఏ డి ఈ శ్యాం కుమార్ లు పాల్గొన్నారు.

## గ్రామ నీటి సహాయకులకు శిక్షణ తరగతులు



**కోదాడ (నడిగూడెం), సెప్టెంబర్ 27 (నినాదం న్యూస్):**
మిషన్ భగీరథ శాఖ ఆధ్వర్యంలో తాగునీటి సరఫరాకు సంబంధించిన నాలుగు అంశాలపై గ్రామ నీటి సహాయకులకు శిక్షణ తరగతులు కొనసాగుతున్నాయని ఆ శాఖ ఈఈ శ్రీనివాసరావు తెలిపారు. నడిగూడెం మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం గ్రామ మంచినీటి సహాయకుడికి ఇచ్చే శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఆయన పాల్గొని, సలహాలు సూచనలు అందజేశారు. అనంతగిరి నడిగూడెం మండలాల్లో ఇప్పటికే శిక్షణ తరగతులు ప్రారంభం అయ్యాయన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో అక్టోబర్ 23 వరకు తరగతులు కొనసాగేలా ప్రణాళిక రూపొందించామన్నారు. ప్రతి గ్రామ పంచాయ తీ నుంచి ఒక వ్యక్తికి మండల స్థాయిలో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. చేతి పంపుల మరమ్మతులు, పైపులైను లీకేజీలు అరికట్టడం, పంపు సెట్లు, ప్యానల్ బోర్డుల నిర్వహణ, నీటి నాణ్యత పరీక్షలపై అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రిడ్ డి ఈ ఈ అభినయ్, పెరుమండలాల మిషన్ భగీరథ అధికారులు పాల్గొన్నారు.

## విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు




**- అడిషనల్ డిఆర్డిఓ శిరీష**

**కోదాడ (అనంతగిరి),సెప్టెంబర్27, (నినాదం న్యూస్):**
విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని అడిషనల్ డిఆర్డిఓ శిరీష అన్నారు. శుక్రవారం అనంతగిరి మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపీడీవో షేక్ సుష్మ అధ్యక్షతన 3వ విడత సామాజిక తనిఖీ నిర్వహించారు. అనంతగిరి మండలంలోని 19 గ్రామ పంచాయతీలకు సంబంధించి ఏప్రిల్ 1,2023 నుండి మార్చి 31,2024 సంవత్సరంలో 4కోట్ల 8 లక్షల రూపాయలతో జరిగిన ఉపాధి హామీ పనులపై ఎస్ఆర్పి రాఘవులు బృందం సామాజిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్డిఓ శిరీష మాట్లాడుతూ సామాజిక తనిఖీల్లో భాగంగా పెనాల్టీ రూ.19,000,రికవరీ 43,458తో కలిపి మొత్తం రూ.62,458 అవకతవకలు జరిగినట్లు సామాజిక తనిఖీ బృందం గుర్తించిందని వారు తెలిపారు. దీనిపై సంబంధిత వ్యక్తుల నుంచి వివరణ తీసుకోవాల్సి ఉన్నదని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని సిబ్బందికి వారు హెచ్చరించారు. అసిస్టెంట్ విజిలెన్స్ ఆఫీసర్ లింగారెడ్డి,అంబుడ్స్ మెన్ లచ్చిరాం నాయక్, ఎంపీడీవో షేక్ సుష్మ,ఏపీవో జి.శ్రీనివాసరావు, సోషల్ ఆడిటివ్ వింగ్ ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటక క్విజ్ పోటీల్లో విజేతగా కోదాడ తేజ విద్యాలయ



**కోదాడ, సెప్టెంబర్ 27( నినాదం న్యూస్):**
27 సెప్టెంబర్ 2024 ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా పర్యాటక ప్రదేశాలను సందర్శించడం ద్వారా మానసిక ప్రశాంతత, శాంతిని పొందవచ్చు అనే నేపథ్యంలో సూర్యాపేటలోని ప్రాథమికోన్నత మరియు ఉన్నత పాఠశాల స్థాయిలో సెప్టెంబర్ 27 క్విజ్ జిల్లాస్థాయి పోటీలను కలెక్టరేట్ నందు నిర్వహించారు. సూర్యాపేట జిల్లా స్థాయి పర్యాటక ప్రాంతాల క్విజ్‌లో కోదాడ తేజ విద్యాలయ విద్యార్థులు అన్నపురెడ్డి హరిహర కుమార్ రెడ్డి, నోముల సృజన్ గుప్త, నితీష్ రాజ్ ల జట్టు ప్రథమ స్థానం సాధించారు. విజేతలైన విద్యార్థులు జిల్లా విద్యాశాఖాధికారి అశోక్ సమక్షంలో సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ చేతుల మీదుగా జ్ఞాపికను అందుకున్నారు.

## పిడిఎస్‌యు కరపత్రం ఆవిష్కరణ



**నూతనకల్ సెప్టెంబర్ 27నినాదం న్యూస్**
విద్యార్థి ఉద్యమ బహుట ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్‌యు అర్థ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఈనెల 30న తిరుమలగిరి మండల కేంద్రంలో జరిగే డివిజన్ సభ కరపత్రంను శుక్రవారం నూతనకల్ మండల కేంద్రంలో ఆ సంఘం డివిజన్ కార్యదర్శి భరత్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థి అమరవీరుల స్ఫూర్తితో విప్లవ విద్యార్థి ఉద్యమాలను నిర్మించాలని సమానమైన విద్యను అందించే విధంగా జార్జి రెడ్డి వంటి నాయకుల త్యాగాలతో ఈ విద్యార్థి సంఘం ప్రారంభమై కోట్లాది విద్యార్థులకు మార్గదర్శంగా మారిందని తెలిపారు. విద్యా సమస్యపై నిరంతర పోరాటం చేస్తున్న ఈ సంఘం పేద విద్యార్థులకు సమానమైన శాస్త్రీయ విద్య అందించే లక్ష్యంతో పనిచేస్తుందన్నారు. అనిల్, శివ,రమేష్, మణి,రాజేష్, పాల్గొన్నారు.

## రుణమాఫీ కావడం అభినందనీయం

**- పిఎసిఎస్ అధ్యక్షులు దేగ బాబు**

**కోదాడ (అనంతగిరి), సెప్టెంబర్ 27 (నినాదం న్యూస్):**
రుణమాఫీ కావడం అభినందనీయం అని పిఎసిఎస్ అధ్యక్షులు దేగ బాబు అన్నారు. అనంతగిరి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నందు రుణం పొందిన రైతులకు రుణమాఫీ కావడం అభినందనీయమని సంఘం అధ్యక్షులు దేగ. బాబు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పిఎసిఎస్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంఘం ఆర్థిక అభివృద్ధి గురించి మాట్లాడుతూ సంఘం లాభాల బాటలో నడుస్తుందని అందుకు సహకరిస్తున్న సంఘ సభ్యులకు పాలకవర్గ సభ్యులకు బ్యాంక్ డిపార్ట్మెంట్ వారికి అభినందనలు తెలియజేశారు. సంఘం నందు రుణం పొందిన వారి అందరికీ రుణమాఫీ కావడం అభినందనీయమని అన్నారు. మాజీ సర్పంచులు ఎం కోటేశ్వరరావు బి కృష్ణారెడ్డి మాట్లాడుతూ సంఘం నందు రుణం పొందిన రైతులు ఆకస్మికంగా మరణిస్తే వారి దహన ఖర్చులకు పదివేల రూపాయలు సంఘం నుండి ఇవ్వాలని అన్నారు. సభ్యులు కొత్త రుణం పొందేటప్పుడు లోను సులభతరంగా వచ్చే ఏర్పాటు చేయాలని అన్నారు. సిహెచ్ విశ్వశ్వరావు పి.వీరయ్య కిష్టా నాయక్ ఎస్.విజయ జి. కాశయ్య బి.సత్యనారాయణ బి.నందా బి.గోవిందు నాయక్ జి. రాము బి.కృష్ణ రెడ్డి బి.వెంకటేశ్వర్లు ఎం.కోటేశ్వరరావు కె.నాగేందర్ రెడ్డి సంఘం రైతులు తదితరులు పాల్గొన్నారు.




## వ్యాసరచన పోటీల్లో విద్యార్థిని ప్రతిభ

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 27 (నినాదం న్యూస్)**
నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూరిజం ,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ టూరిజం సంస్థ శుక్రవారం నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని ఉజ్వల ప్రథమ బహుమతి గెలు పొందినట్లు కళాశాల ప్రిన్సిపాల్ పేరుమాళ్ళ యాదయ్య తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ విద్యార్థినికి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి బాలు నాయక్, ప్రసాద్, శ్రీనివాస్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



# మహనీయుల చరిత్రను భావితరాలకు అందిద్దాం

• కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**సెప్టెంబర్ 27(నినాదం న్యూస్ ):**
మహనీయుల చరిత్రను కాపాడుతూ వారి ఆశయాలను భావితరాలకు అందించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు, ఆదిలాబాద్ శాసనమండలి సభ్యులు దండే విఠల్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, పద్మశాలి, బి.సి., ఇతర సంఘాల నాయకులతో కలిసి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జీ బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం చేసిన కృషి



చిరస్మరణీయమని, తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమాలకు స్ఫూర్తి ప్రదాత అని అన్నారు. బాపూజీ ఈ ప్రాంత వాసి కావడం సంతోషంగా ఉందని, జిల్లాలోని ప్రభుత్వ వైద్య కళాశాలకు లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదన పంపించామని, బాపూజీ విగ్రహ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇలాంటి మహనీయుల చరిత్రను స్ఫూర్తిగా తీసుకొని భావితరాలకు అందించాలని అన్నారు. ఆదిలాబాద్ శాసనమండలి సభ్యులు మాట్లాడుతూ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ, కొమురం భీం వంటి మహనీయులు ఆసిఫాబాద్ ప్రాంతవాసులు కావడం గర్వంగా ఉందని, ప్రజల కోసం సాగించిన పోరాటాలు సదాస్మరణీయమని అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ కోసం తన మంత్రి పదవిని త్యాగం చేశారని, తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమాలకు ఆదర్శంగా నిలిచారని అన్నారు. వాంకిడి మండల కేంద్రంలో బాపూజీ పేరిట స్మృతి వనం, విగ్రహా ఏర్పాటుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి సజీవన్, పద్మశాలి సేవా సంఘం నాయకులు రాజయ్య, బి. సి. సంఘం నాయకులు రూప్ నార్ రమేష్, పి. ఎ. సి. ఎస్. అధ్యక్షులు అలీబిన్ అహ్మద్, ఎం. ఆర్. పి. ఎస్. నాయకులు రేగుంట కేశవరావు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కొండ లక్ష్మణ్ బాపూజీ చిరస్మరణీయుడు



**బెల్లంపల్లి సెప్టెంబర్ 27 (నినాదం న్యూస్):**
తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేని చిరస్మరణీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు చైర్ పర్సన్ ఆద్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన చేసిన సేవలను కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన తొలిదశ ఉద్యమంలో ఆయన అలుపెరుగని పోరాటాలు చేసి రాష్ట్ర ప్రజలకు పోరాట బాటలను నేర్పాడని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె శ్రీనివాసరావు రావు,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వార్డులో నెలకొన్న సమస్యలు పరిష్కరించండి



**బెల్లంపల్లి సెప్టెంబర్ 27 (నినాదం న్యూస్):**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణం 21వ వార్డు బూడిదిగడ్డ బస్తీలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని అవార్డు కౌన్సిలర్ కాంగ్రెస్ నాయకులు ఎలుక ఆకాష్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రావు కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. వార్డులో దోమల బెడద ఎక్కువైందని,అదేవిధంగా ఎక్కడపడితే అక్కడ పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి ప్రజలు సీజనల్ వ్యాధులు బారిన పడుతున్నారని పేర్కొన్నారు. అందుకు సానుకూలంగా స్పందించిన మున్సిపల్ కమిషనర్ వార్డులో నెలకొన్న సమస్యలపై దృష్టి సారించి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

## కౌటాలలో స్వచ్ఛత ర్యాలీ




**సిర్పూర్, సెప్టెంబర్ 27(నినాదం న్యూస్):**
ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు సిర్పూర్ నియోజకవర్గంలోని కౌటాల, చింతల మానేపల్లి, బెజ్జూర్, దహేగాం పెంచికలపేట మండలాల్లో శుక్రవారం స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించారు. కౌటాల మండల కేంద్రంలో స్వచ్ఛత కార్యక్రమాన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ అధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డి.ఆర్.డీ.ఏ దత్తు రామ్ పాల్గొని స్వచ్ఛత పై అవగాహన కల్పించారు. విద్యార్థులతో సిబ్బందితో స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేయించారు. మన చుట్టూ నివాస పరిసర ప్రాంతాలలో చెత్త చెదారం లేకుండా శుభ్రంగా ఉండేలా చూస్కోవాలని అపుడే వ్యాధులు రాకుండా కాపాడుకోవచ్చు అని అన్నారు. జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ వలెంటర్స్, విద్యార్థులు ఎంపీడీవో ప్రసాద్, కార్యదర్శి సాయి కృష్ణ, ఎంపీడీవో కార్యాలయం సిబ్బందితో కలిసి స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొని కౌటాల ప్రధాన రోడ్డు పక్కన గల చెత్తను తీసేసి శుభ్రంగా చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది, వైద్య సిబ్బంది, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు అశోక్ రాజ్,రంజిత్,శ్రీనివాస్ నాయక్,రామ్,మోతీలాల్, రాంబాబు,ఆంజనేయులు,పాపయ్య,తస్లీమా బేగం,రజిత,భాగ్యలక్ష్మీ, సుజాత,శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

### -అన్నదానం నిర్వహించిన దాసరి ఉష



**పెద్దపల్లి, సెప్టెంబర్ 27(నినాదం న్యూస్):**
కొండ లక్మన్ బాపూజీ జయంతి వేడుకలు శుక్రవారం పద్మ శాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బాపూజీ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నియోజక వర్గ ఇన్చార్జి దాసరి ఉష స్థానిక లైన్స్ క్లబ్ లో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల రాంమూర్తి , జిల్లా ముఖ్య సలహాదారుడు చీకట్ల మొండయ్య , జిల్లా ఉపాధ్యక్షుడు కలిపాక సతయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి అయిల రమేష్ , జిల్లా ప్రచార కార్యదర్శి బుర్ల ధనుంజయ, నాయకులు బత్తుల రమేష్ , అడిచర్ల స్వతంత్రకుమార్, చిప్ప భాస్కర్ , పాల్గొన్నారు.

## తెలంగాణ కోసం జీవితం అంకితం చేసిన మహనీయుడు

### -పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు

**పెద్దపల్లి, సెప్టెంబర్27( నినాదం న్యూస్):**
కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ కోసం జీవితం అంకితం చేసిన మహనీయుడని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు. శుక్రవారం పెద్దపల్లి కలెక్టరేట్లో



ఏర్పాటు చేసిన లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకల్లో విజయ రమణారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా అధికారులు, నాయకులతో కలిసి లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ కోసం నిబద్ధతతో పనిచేశారన్నారు. ఆయన ను ఆదర్శంగా తీసుకొని తెలంగాణ అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. నాడు తెలంగాణ కోసం మంత్రి పదవి కి రాజీనామా చేసి త్యాగం చేసిన ఘనత లక్ష్మణ్ బాపూజీకి దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు,జిల్లా పద్మశాలి నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలానికి కోర్టు అనుమతులు ఎలా వచ్చాయి

• విచారణ జరిపి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలి

**బెల్లంపల్లి సెప్టెంబర్ 27 (నినాదం న్యూస్):**
బెల్లంపల్లి పట్టణం13వ వార్డు కాల్ టెక్స్ ఏరియా అండర్ బ్రిడ్జి సమీపంలోని ప్రభుత్వ స్థలం కోర్టు వివాదంలో ఉందని బోర్డు ఏర్పాటు చేయడం హాస్యాస్పదంగా ఉందని కాంగ్రెస్ పార్టీ బెల్లంపల్లి పట్టణ మైనార్టీ అధ్యక్షులు ఎండి గౌస్,సీనియర్ నాయకులు ఆడెపు మహేష్ లు ఒక ప్రకటనలో తెలిపారు. వార్డులో ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాన్ని స్థానిక మహిళలు బతుకమ్మ ఆడుకోవటానికి కేటాయించాలని అవార్డు కౌన్సిలర్ బండి ప్రభాకర్ యాదవ్,స్థానిక నాయకులు,ప్రజలు బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ను కలసి ఆ స్థలం కేటాయించాలని కోరారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే ఆ స్థలంలో ఆడపడుచులు బతుకమ్మ ఆడుకోవచ్చుని తెలిపారని వారు పేర్కొన్నారు. కానీ ఆ స్థలానికి హైకోర్టు అనుమతులు ఉన్నాయని కొందరు వ్యక్తులు 26న రాత్రి రాత్రికే బోర్డు ఏర్పాటు చేయడంలోని ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదని వారు పేర్కొన్నారు. అయితే ఆ ప్రభుత్వ స్థలానికి మున్సిపల్ కమిషనర్ ఇల్లు లేకుండానే ఇంటి నంబర్ ఎలా కేటాయించారని,ఖాళీ స్థలానికి అలా ఇంటి నెంబర్ ఎలా కేటాయిస్తారని వారు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. సామాన్య ప్రజలు ఎవరైనా తమకు ఇంటి నంబర్ కావాలంటే వారిని ఇంటి ఫోటో,ఆధార్ కార్డు,ఇంటి పట్టా తదితర పత్రాలు తీసుకురమ్మని నానా ఇబ్బందులకు గురి చేస్తుంటారని,అలాంటిది ఏకంగా ప్రభుత్వానికి చెందిన ఖాళీ స్థలానికి మున్సిపల్ ఇంటి నంబరు ఎవరు కేటాయించారని వారు ప్రశ్నించారు. సంబంధిత అధికారులు ఈ విషయమై వెంటనే స్పందించి అక్కడి ఖాళీ స్థలాన్ని స్థానిక ప్రజల అవసరాల నిమిత్తం కేటాయించాలని




కోరారు. ప్రభుత్వ స్థలం వారికి ఏ విధంగా కేటాయించారు,అందుకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు ఎక్కడి నుంచి వచ్చాయో స్థానిక రెవెన్యూ డివిజనల్ అధికారి,తహసిల్దార్,మున్సిపల్ అధికారులు పూర్తి విచారణ జరిపి అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ స్థలాన్ని కాపాడి స్థానిక వార్డు ప్రజలకు వినియోగంలోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. తెలంగాణ రాష్ట్ర మహిళలు ఎంతో పవిత్రమైన బతుకమ్మ వేడుకలలో భాగంగా స్థానిక మహిళలు ఎంతో సంతోషంగా బతుకమ్మ వేడుకలు జరుపుకునేందుకు ప్రభుత్వ స్థలాన్ని మున్సిపల్ అధికారులు చదును చేసి కేటాయించబోతున్న తరుణంలో ఇలాంటి బోర్డులు ఏర్పాటు చేయడం సమంజసం కాదని ఈ విషయమై తక్షణమే సంబంధిత ప్రభుత్వ అధికారులు పూర్తి విచారణ జరిపి స్థానిక ప్రజలు,మహిళల మనోభావాలను దెబ్బతీస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించాలి

• మున్సిపల్ ఆదాయం పెంపుపై దృష్టి సారించాలి
• పెద్దపల్లి మున్సిపల్ అభివృద్ధి పై సమీక్షించి, పనులను
• పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 27( నినాదం న్యూస్):**
పెద్దపల్లి మున్సిపల్ పరిధిలో అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ లో పెద్దపల్లి మున్సిపాలిటీ అభివృద్ధిపై శుక్రవారం కలెక్టర్ అధికారులతో సమీక్షించారు. అలాగే పట్టణంలో అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణంలో పెండింగ్ ఉన్నటువంటి టి.యు.ఎఫ్.ఐ.డీ.సీ పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. పట్టణంలో అనుమతులు లేకుండా ఎలాంటి నిర్మాణాలు చేపట్ట రాదన్నారు. ఆదాయం పెంపుపై అధికారుల దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. మున్సిపాలిటీలో ప్రజలు ఇంటి పన్నులు సకాలంలో చెల్లించే చర్యలు తీసుకోవాలన్నారు. వాణిజ్య దుకాణాలను గుర్తించి, వాటి ప్రాపర్టీ టాక్స్ రివిజన్ చేసి టాక్స్ పెంపుదల ప్రక్రియ రెండు నెలల్లో పూర్తి చేయాలని కలెక్టర్



తెలిపారు. పట్టణంలోని దుకాణ యజమానులు ట్రేడ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. వార్డుల్లో పారిశుధ్య నిర్వహణ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని అన్నారు. పట్టణంలో నర్సరీల పై ప్రత్యేక దృష్టి సారించాలని, పట్టణంలో నాటిన మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ గౌరెడ్డి పేట సమీపంలోని మున్సిపల్ డంపింగ్ యార్డ్, వ్యవసాయ మార్కెట్ లోని నిర్మాణంలో ఉన్న వెజ్, నాన్ వెజ్ మోడ్రన్ మార్కెట్ , ఎస్సీ బాలికల హాస్టల్ లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు . ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, ఏఈ వినయ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు..

## మున్సిపల్ ఇంచార్జికమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆకుల వెంకటేష్

**సుల్తానాబాద్, సెప్టెంబర్ 27 (నినాదం న్యూస్):**
సుల్తానాబాద్ మున్సిపల్ ఇంచార్జి కమిషనర్ గా ఆకుల వెంకటేష్ శుక్రవారం బాధ్యతలు స్వీక రించారు. గతంలో మున్సిపల్ కమిషనర్ గా బా ధ్యతలు నిర్వహించిన శోభాశంకర్ హైదరాబాద్ కు బదిలీ కాగా పెద్దపల్లి లో విధులు నిర్వహిస్తు న్న వెంకటేష్ బాధ్యతలు చేపట్టారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి,రాజమల్లు ను మర్యాదపూర్వకంగా కలిసిపుష్పగుచ్చం అందించారు. పాలకవర్గం శాలువాలతో సన్మానిం చారు. పెద్దపల్లి మున్సిపల్ కమీషనర్ గా విధు లు నిర్వహిస్తున్న ఆకుల వెంకటేష్ కు జిల్లా కలె క్టర్ శ్రీ కోయ శ్రీహర్ష సుల్తానాబాద్ మున్సిపల్ ఇంచార్జి పూర్తి అదనపు భాధ్యతల ఉత్తర్వులు జారిచేసారు. బాధ్యతలు స్వీకరించిన సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు,మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు,వైస్ పర్సన్ బిరుదు స మత కృష్ణ, పాలకవర్గ సభ్యులతో కలిసి మున్సి పల్ అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు. రాను న్న రోజుల్లో ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకాన్ని అలాగే ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి సహ



కరిస్తానన్నారు.. అనంతరం మున్సిపల్ కార్యాల య సిబ్బంది కమిషనర్ కు శు భాకాంక్షలు తెలి పారు.

# పోరాట స్ఫూర్తికి లక్ష్మణ్ బాపూజీ నిదర్శనం


**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 27 ( నినాదం న్యూస్):**
తొలి, మలిదశ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమాల్లో కీలక భూమిక పోషించిన కొండా లక్ష్మణ్ బాపూజీ పోరాట స్ఫూర్తికి నిదర్శనమని పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ అన్నారు. లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను శుక్రవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ లో ఘనంగా నిర్వహించారు. సీపీ శ్రీనివాస్ లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కొండా లక్ష్మణ్ బాపూజీ మలిదశ తెలంగాణ ఉద్యమానికి తన ఇంటిని, ఆస్తులను దానం చేశారని కొనియాడారు. స్వాతంత్ర పోరాటం, నిజాం నిరంకుశ వ్యతిరేక ఉద్యమం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఐదు దశాబ్దాలుగా అలుపెరగని కృషి చేశారన్నారు. దేశసేవకు అంకితమైన గొప్ప వ్యక్తి గా అభివర్ణించారు. లక్ష్మణ్ బాపూజీ జీవితం భవిష్యత్ తరాలకు ఆదర్శం అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఇన్స్పెక్టర్ లు



రవీందర్, అజయ్ బాబు, ఆర్ఐ దామోదర్, మల్లేశం, శ్రీనివాస్, వామన మూర్తి, సంపత్, సూపరిండెంట్ ఇంద్రసేనారెడ్డి, మనోజ్ కుమార్ , సంధ్య పాల్గొన్నారు.

## అర్బన్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు ఘన సన్మానం

**సుల్తానాబాద్, సెప్టెంబర్ 27(నినాదం న్యూస్):**
గోదావరి అర్బన్ బ్యాంక్ సుల్తానాబాద్ బ్రాంచ్ కి తొలి సారిగా విచ్చేసిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింత కుంట విజయ రమణారావు ని బ్యాంక్ మేనేజ ర్ అంతటి చిరంజీవి ఘనంగాసన్మానించారు. పె ద్దపల్లి ఎమ్మెల్యే గావిజయం సాధించాక తొలి సారి బ్యాంక్ వారి ఆహ్వానం మేరకు విచ్చేసిన ఎమ్మెల్యే కి బ్యాంక్ సిబ్బంది పూల బొకే అంద



జేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గత పదేళ్లనుంచి అంచెలంచెలుగా ఎదుగుతూ కస్టమర్ల విశ్వసన్నీ చురగొంటు ఖా తాదారులకు మెరుగైన సేవలు అందిస్తున్నందు కు బ్యాంక్ వారిని అందించారు. ఎమ్మెల్యే వెంట నాయకులు అంతటి అన్నాయగౌడ్,సాయిరి మ హేందర్,ప్రకాశరావు, అబ్బయ గౌడ్,గుండా ముర ళి,చిలుక సతీష్,వేముల రామూర్తి,బ్యాంక్ మే నేజర్ అంతటి చిరంజీవి,అసిస్టెంట్ మేనేజర్ ఎ రుకొండ తిరుపతి, సిబ్బంది గుండా రమేష్,వర లక్ష్మి,కుమారస్వామి పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు



**బెల్లంపల్లి సెప్టెంబర్ 27 (నినాదం న్యూస్):**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని షంషీర్ నగర్ పి హెచ్ సి పరిధిలోని తాళ్లగురిజాల కెజిబివి పాఠశాలలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు శుక్రవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కెజిబివి లోని 9,10,ఇంటర్ ప్రథమ,ద్వితీయ సంవత్సర విద్యార్థులలో సుమారు 55మందికి హెచ్ బి పరీక్షలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్ బి ఎస్ కె టీం నుండి డాక్టర్ రామకృష్ణ,వైద్యాధికారి శిరీష,ల్యాబ్ టెక్నీషియన్ వినోద్,ఎఎన్ఎం లు సరిత,స్నేహ,కెజిబివి ఎస్ఓ రజిత లు విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని ఆరోగ్య రక్షణలో భాగంగా తీసుకోవలసిన జాగ్రత్తలు సలహాలు సూచనలు ఇచ్చారు. అదేవిధంగా పోషణ మాసంలో భాగంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి స్వరూప రాణి,ఐసిడిఎస్ సూపర్ వైజర్ వి ప్రసన్న,కె పుష్పలత,పి విష్ణుప్రియ,పి ప్రభావతి,పోషణ అభియాన్ జిల్లా కో ఆర్డినేటర్ రజిత,సుజాత,డి హెచ్ డబ్ల్యు వి మౌనిక,అంగన్వాడీ టీచర్ లు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి కృషి

### - కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల టౌన్ సెప్టెంబర్ 27 (నినాదం న్యూస్ ):**
జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి అధికారుల సమన్వయంతో కృషి చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కల్పన, జిల్లా యువజన క్రీడ అధికారి కీర్తి రాజ్ వీరు, లయన్స్ క్లబ్ ప్రతినిధులతో కలిసి ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అటవీ శాతం అధికంగా ఉందని, వివిధ పర్యాటక ప్రాంతాలు ఉన్నాయని, ఈ క్రమంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసే దిశగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో కవ్వాల్ టైగర్ రిజర్వ్, ఎల్లంపల్లి ప్రాజెక్టు, శివ్వారం మొసళ్ళ అభయారణ్యం, గాంధారి ఖిల్లా, పెద్దయ్య గుట్ట ఆలయం, బుగ్గ రాజేశ్వర స్వామి ఆలయం, ఎం. సి. సి. క్వారీ, గూడెం సత్యనారాయణ స్వామి ఆలయం, జలపాతాలు, అనేక పర్యాటక ప్రాంతాలు ఉన్నాయని తెలిపారు. ఈ ప్రాంతాలను మరింత అభివృద్ధి చేసి పర్యాటక రంగానికి ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చే విధంగా అధికారులు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ ఎంపవర్మెంట్ అధికారి అనిత, లయన్స్ క్లబ్ ప్రతినిధులు కట్కూరి సత్యనారాయణ, పైడాకుల రాజన్న, ఆదర్శ వర్ధన్ రాజు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మంచికి మరో పేరు బూరుగు పెద్ద మల్లయ్య

### -నేడే మల్లయ్య విగ్రహావిష్కరణ


**చింతపల్లి, సెప్టెంబరు 27(నినాదం న్యూస్):**
మండలం లోని నెల్వల్ పల్లి గ్రామానికి చెందిన స్వర్గీయ బూరుగు పెద్ద మల్లయ్య ను మంచితనానికి మారు పేరుగా ఆ గ్రామ ప్రజలతో పాటు పరిసర గ్రామాల ప్రజలు అభివర్ణిస్తూ అభిమానిస్తారు.

బూరుగు పెద్ద మల్లయ్య గత ఏడాది అక్టోబరు 9వ తేదీన ఆమెరికా లో బంధువుల ఇంట్లో జరిగిన శుభకార్యానికి వెళ్ళి ,వాతావరణం సరిపడక గుండెపోటుతో మరణించాడు. ఆయన భార్య ధనమ్మ ఆ గ్రామ ఎంపీటీసీ గా గెలుపొందారు. ఆయన కు ఇద్దరు కుమారులు, ఒక అమ్మాయి వున్నారు. పెద్ద కుమారుడు బూరుగు రవి కుమార్ ప్రసిద్ధి చెందిన ప్రణవ గ్రూప్ చైర్మన్ గా కొనసాగుతున్నారు. చిన్న కుమారుడు రాంబాబు లండన్ లో ఉద్యోగ%శీ% చేస్తూ ఇటీవల ఇండియాకు వచ్చారు. నేడు స్వర్గీయ బూరుగు పెద్ద మల్లయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహాన్ని వారి తోటలో ప్రతిష్టించనున్నారు. ఈ కార్యక్రమానికి కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, ఎంపీ రఘువీర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ తదితరులు హాజరు కానున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. తన తండ్రి స్వర్గీయ పెద్ద మల్లయ్య విగ్రహావిష్కరణకు విచ్చేసి తమను ఆశీర్వదించాలని కుమారులు రవికుమార్, రాంబాబు లు కోరారు.

# మాంసం ఇష్టం లేదా?

అవని

నేటి జీవన శైలి కారణంగా ఎప్పుడో 60 యేళ్లకు రావల్సిన మెడనొప్పి, నడుము నొప్పి, మోకాళ్ల సమస్యలు.. యువతలో కూడా కనిపిస్తున్నాయి. మరీ ఇంత చిన్న వయస్సులో ఎముకల వ్యాధులు రావడం అంత మంచిది కాదు.ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోకపోవడం, సరైన వ్యాయామం లేకపోవడం, అధిక శారీరక శ్రమ, తగినంత విశ్రాంతి తీసుకోకపోవడం వంటి అనేక సమస్యలు ఎముకల సమస్యలకు కారణమవుతాయి. ఎముకలు, కండరాలను జాగ్రత్తగా చూసుకోవడానికి బరువు తగ్గడం ఒక్కటే మార్గం కాదు. ఆహారంపై కూడా శ్రద్ధ పెట్టాలి. చేపలు, మాంసం తింటే కండరాలు, ఎముకలు బలపడతాయని చాలా మంది అనుకుంటారు. మాంసాహారంలో మాత్రమే పోషకాలు పుష్కలంగా ఉంటాయను కోవడం పొరబాటు. శాఖాహారం తీసుకోవడం ద్వారా కూడా ఎముకల ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చు.



### తాజా కూరగాయలు



పాలకూర, గుమ్మడికాయ, పొట్లకాయ, మెంతికూర వంటి ఔ వివిధ రకాల కూరగాయలు ఆరోగ్యానిక ఎంతో మేలు చేస్తాయి. ముఖ్యంగా ఈ కూరగాయల్లో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. ఇది ఎముకలను బలపరుస్తుంది. ఈ కూరగాయలు ప్రేగులు, చర్మానికి కూడా మేలు చేస్తాయి.

### పెరుగు



చాలామందికి పాలు అంటే ఇష్టం ఉండదు. ఇలాంటి వారు పెరుగు తినవచ్చు. పెరుగులో కాల్షియం, పొటాషియం, ఫాస్పరస్, విటమిన్ బి12 వంటి ఆరోగ్యకరమైన పదార్థాలు పుష్కంగా ఉంటాయి. పుల్లని పెరుగు ఎముకలను బలోపేతం చేయడమే కాకుండా, అనేక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. శరీరంలో రోగనిరోధక శక్తిని పెంపొందిస్తుంది.


### సిట్రస్ పండ్లు

నిమ్మ, ద్రాక్ష, పైనాపిల్ వంటి సిట్రస్ పండ్లు ఎముకలకు మేలు చేస్తాయి. ఇటువంటి పండ్లలో కాల్షియం, విటమిన్ సి అధికంగా ఉంటాయి. పుల్లటి పండ్లు తినడం వల్ల ఎముకల సమస్యలు కూడా రాకుండా ఉంటాయి.



### బాదం పప్పు

ప్రతిరోజూ ఉదయాన్నే ఒక గుప్పెడు బాదంపప్పు తినడం వల్ల ఎముకల సమస్యలను నివారించవచ్చు. ఈ గింజల్లో ప్రొటీన్లు పుష్కలంగా ఉంటాయి. బాదంపప్పులో కాల్షియంతో పాటు ప్రొటీన్లు, పొటాషియం అధికంగా ఉంటాయి. ఇవి ఎముకల క్షీణతను నివారించడంలో సహాయపడతాయి.





### డ్రై ఫ్రూట్స్

బాదంపప్పులతో పాటు వాల్‌నట్స్, జీడిపప్పు, ఎండుద్రాక్ష వంటి డ్రై ఫ్రూట్స్ కూడా ఎముకల ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఈ డ్రై ఫ్రూట్స్ ను రెగ్యులర్ గా తినడం వల్ల అనేక వ్యాధుల బారిన పడకుండా కాపాడుకోవచ్చు.



# రాత్రి నిద్రపోయే ముందు ..

**కానీ, మనం తీసుకునే ఆహారం, జీవనశైలి మార్పుల ద్వారా కూడా సులభంగా బరువు తగ్గేందుకు అవకాశం ఉందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అదేలాగో ఇక్కడ తెలుసుకుందాం..**



భోజనం మానేయడం, డైటింగ్ చేయడం వల్ల ఈజీగా బరువు తగ్గొచ్చు అనుకుంటారు చాలా మంది. కానీ, మనం తీసుకునే ఆహారం, జీవనశైలి మార్పుల ద్వారా సులభంగా బరువు తగ్గుతారని నిపుణులు చెబుతున్నారు. మీరు బరువు తగ్గాలనుకుంటే రాత్రి 7 గంటలలోపు తినడం అలవాటు చేసుకోవాలని చెబుతున్నారు.

రాత్రి భోజనానికి, నిద్రకు మధ్య దాదాపు 3 గంటల గ్యాప్ ఉండాలంటున్నారు ఆరోగ్య నిపుణులు. రాత్రిపూట లేట్‌గా భోజనం చేయడం వల్ల జీర్ణం సరిగా అవదు. దీంతో జీవక్రియ ప్రభావితం అవుతుంది. దీని కారణంగా శరీరంలో కొవ్వు పేరుకుపోతుంది. కాబట్టి మీరు బరువు తగ్గాలనుకుంటే, సాయంత్రం త్వరగా తినడం అలవాటు చేసుకోవాలంటున్నారు నిపుణులు.



అలాగే, రాత్రిపూట ఎల్లప్పుడూ లైట్‌ఫుడ్ తీసుకోవటం బెటర్ అంటున్నారు. బరువు తగ్గడానికి డిన్నర్‌లో ప్రోటీన్, ఫైబర్ అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవాలని చెబుతున్నారు. రాత్రిపూట మీరు పచ్చి కూరగాయలు, సూప్, సలాడ్, పప్పు తినవచ్చు. మీకు అర్ధరాత్రి ఆకలిగా అనిపిస్తే, కీర దోసకాయ లేదంటే యాపిల్ వంటి పండ్లను తినొచ్చు.

మనం త్వరగా నిద్రపోవడం వల్ల మెలటోనిన్ అనే హార్మోన్ మన శరీరంలో బ్రౌన్ ఫ్యాట్‌ని సృష్టించి కేలరీలను బర్న్ చేయడంలో సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు. రాత్రి బాగా నిద్రపోవడం వల్ల శరీరంలో మెలటోనిన్ ఉత్పత్తి పెరుగుతుంది, ఇది వేగంగా బరువు తగ్గడానికి సహాయపడుతుంది.

ఊబకాయం అనేది అటు నిద్రను కూడా ప్రభావితం చేస్తుంది. బరువు తగ్గడానికి కనీసం 7 గంటల గాఢ నిద్ర అవసరం. మీకు తగినంత నిద్ర లేకపోతే, అది మీ జీవక్రియను నెమ్మదిస్తుంది. దీంతో బరువు తగ్గడం కష్టంగా మారుతుంది. ఇక మంచి నిద్ర కోసం రాత్రి పుకునే ముందు పసుపు పాలు తాగడం అలవాటు చేసుకోండి. పసుపు పాలు బరువు తగ్గడానికి, మంచి నిద్రకు సహాయపడుతుంది.

# పచ్చి కొబ్బరితో సౌందర్య పోషణ..

### బ్యూటీపార్లర్‌తో పనేలేదు

**కొబ్బరిని ప్రతిరోజూ చట్నీ, సాంబార్ వంటి వివిధ ఆహారాలలో ఉపయోగించడమే కాకుండా, పచ్చిగా తినడం వల్ల కూడా చాలా ప్రయోజనాలు ఉన్నాయి. కొబ్బరిలో విటమిన్ ఇ, విటమిన్ బి, విటమిన్ సి, కాల్షియం, ఐరన్, ఫాస్పరస్, మినరల్స్ పుష్కలంగా ఉన్నాయి.**



కొబ్బరిలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీవక్రియను మెరుగుపరుస్తుంది. అపానవాయువు, మలబద్ధకం సమస్యను దూరం చేస్తుంది. జీర్ణక్రియ పనితీరును మెరుగుపరుస్తుంది. కొబ్బరిలోని విటమిన్లు, మినరల్స్ జుట్టు ఆరోగ్యాన్ని కాపాడటమే కాకుండా చర్మాన్ని ఆరోగ్యంగా, యవ్వనంగా కనిపించేలా చేస్తాయి. చర్మంపై ముడతలు, ముఖంపై మచ్చలు పోగొట్టి సూర్యకిరణాల నుంచి చర్మాన్ని కాపాడుతుంది.

కొబ్బరిలో ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రోటీన్లు, వివిధ విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. పచ్చి కొబ్బరిని తినడం వల్ల ఆరోగ్యకరంగా బరువు తగ్గవచ్చు. ఇది ఆకలిని నియంత్రిస్తుంది. అతిగా తినడాన్ని తగ్గిస్తుంది. తద్వారా అధిక కేలరీల తీసుకోవడం నిరోధించి బరువు తగ్గడంలో సహాయపడుతుంది.

కొబ్బరిలో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఇది మంచి కొలెస్ట్రాల్‌ను పెంచడం, చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడం ద్వారా కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది. పచ్చి కొబ్బరిలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి, యాంటీ బాక్టీరియల్ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. ఇది రోగనిరోధక వ్యవస్థను బలపరుస్తుంది. శరీరం అంటువ్యాధులు, వైరస్లు, హానికరమైన బ్యాక్టీరియాతో పోరాడటానికి సహాయపడుతుంది.

పచ్చి కొబ్బరిలో కాల్షియం, మెగ్నీషియం వంటి ముఖ్యమైన ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఎముకలను బలోపేతం చేయడంలో సహాయపడతాయి. అందువల్ల దీని రెగ్యులర్ వినియోగం బోలు ఎముకల వ్యాధితో సహా ఎముక సంబంధిత రుగ్మతలను నివారిస్తుంది.



నినాదం మార్కెట్

NINADAM MARKET

# రూ.లక్ష పెట్టుబడితో రూ.3.4కోట్లు పిండేశారు..

**మ్యూచువల్ ఫండ్స్ అంటే రిస్క్ అని అందరూ భావిస్తారు. అయితే దీర్ఘకాలంలో అవి చాలా ప్రయోజనకరంగానే ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా మ్యూచువల్ ఫండ్స్ లోని 'కాంపౌండింగ్' సామర్థ్యం వల్ల ఊహించని రాబడులు దీర్ఘకాలంలో వస్తాయి.**

గత కొన్ని సంవత్సరాలుగా ఇది చాలా సందర్భాల్లో నిరూపితమైంది కూడా. ర్యాపిడ్ వేగంతో మీ పెట్టుబడులను పెంచేసే శక్తి ఈ మ్యూచువల్ ఫండ్స్ లోని కాంపౌండింగ్ కు ఉంది. అందుకే దీనిని పవర్ ఆఫ్ కాంపౌండింగ్ లేదా మ్యాజిక్ ఆఫ్ కాంపౌండింగ్ అని పిలుస్తారు. ఈ మ్యాజిక్ తో కేవలం రూ. 1లక్ష పెట్టుబడితో కోటీశ్వరులను చేసిన ఓ మ్యూచువల్ ఫండ్ గురించి వివరిస్తున్నాం. దానిలో ఒక వ్యక్తి రూ. 1లక్ష పెట్టుబడి పెట్టగా.. అది 28 సంవత్సరాలలో ఏకంగా 3.4కోట్ల రాబడిని అందించింది. ఆ మ్యూచువల్ ఫండ్ స్కీమ్ పేరు హెచ్‌డీఎఫ్‌సీ ఈఎల్ఎస్ఎస్ ట్యాక్స్ సేవర్. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇప్పుడు చూద్దాం.




### మ్యాజిక్ ఆఫ్ కాంపౌండింగ్..

మ్యాజిక్ ఆఫ్ కాంపౌండింగ్ గురించి అర్థం కావాలంటే ఈ స్కీమ్ గురించి తెలుసుకోవాలి. ఈ మ్యూచువల్ ఫండ్ స్కీమ్ పేరు హెచ్‌డీఎఫ్‌సీ ఈఎల్ఎస్ఎస్ ట్యాక్స్ సేవర్. దీనిలో పెట్టుబడి పెట్టిన వ్యక్తులు ఇప్పుడు కోటీశ్వరులైపోయారు. ఒక వ్యక్తి 28ఏళ్ల క్రితం రూ. 1లక్ష పెట్టుబడి పెడితే ఇప్పుడు అది రూ. 3.4కోట్లను అందించింది. దీని రాబడి ఏడాదికి ఎలా ఉంది అని చూస్తే.. రూ. 1లక్ష పెట్టుబడి పెట్టగా మొదటి ఏడాది 45.38శాతం రిటర్న్ ఇవ్వగా.. ఆ మొత్తం రూ. 1.45లక్షలకు చేరింది. మూడేళ్లకు 26.62శాతం రాబడితో మొత్తం 2.03 లక్షలకు చేరింది. అలాగే ఐదేళ్లకు 22.37శాతం రాబడితో మొత్తం 2.74లక్షలకు చేరింది. పదేళ్లకు 14.47శాతం రాబడితో మీకు మొత్తం 3.86లక్షలకు చేరింది. అదే మొత్తం 28 ఏళ్లలో 22.84శాతం రాబడితో 3.41కోట్లకు చేరింది.

### హెచ్‌డీఎఫ్‌సీ ఈఎల్ఎస్ఎస్ ట్యాక్స్ సేవర్..

ఈ పథకం గురించిన పూర్తి వివరాలు ఒకసారి గమనిస్తే.. ఈ పథకం మార్చి 31, 1996న ప్రారంభమైంది. ఈ పథకంలోని టాప్ 10 హోల్డింగ్‌లు ఐసీఐసీఐ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, సిప్లా, భారతీ ఎయిర్‌టెల్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, హిందుస్థాన్ ఏరోనాటిక్స్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా , ఎస్బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, అపోలో హాస్పిటల్స్ ఎంటర్‌ప్రైజ్ వంటివి ఉన్నాయి. దీనిలో కనిష్ట ఎస్ఐపీ రూ. 500 , స్కీమ్ బెంచ్‌మార్క్ నిఫ్టీ 500 టోటల్ రిటర్న్ ఇండెక్స్ (టీఆర్ఐ). పథకం నిర్వహణలో ఉన్న ఆస్తులు (ఏయూఎం) రూ. 16,422 కోట్లు. రోషి జైన్, ధ్రువ్ ముచ్చల్ ఈ పథకాన్ని నిర్వహిస్తున్నారు.

## దలాల్‌స్ట్రీట్‌లో మళ్లీ రికార్డుల మోత



**ముంబై:** భారత స్టాక్ మార్కెట్లో బుల్ జైత్రయాత్ర కొనసాగుతోంది. ప్రామాణిక సూచీలు గురువారం సరికొత్త శిఖరాలకు ఎగబాకాయి. ఆసియా, ఐరోపా మార్కెట్ల సానుకూల సంకేతాల నేపథ్యంలో ఇన్వెస్టర్లు బ్యాంకింగ్, ఆటో, మెటల్ రంగ షేర్లలో కొనుగోళ్లు పెంచడం ఇందుకు దోహదపడింది. సెన్సెక్స్ ఒక దశలో 760.56 పాయింట్ల వృద్ధితో 85,930.43 వద్ద ఆల్‌టైం ఇంట్రాడే రికార్డును నమోదు చేసింది. చివరికి సూచీ 666.25 పాయింట్ల లాభంతో 85,836.12 వద్ద స్థిరపడింది. సూచీకిది సరికొత్త జీవితకాల గరిష్ఠ ముగింపు కూడా. అంతేకాదు, 86,000 మైలురాయిని చేరుకునేందుకు సూచీ కేవలం 69.57 పాయింట్ల దూరంలో ఉంది. కాగా, నిఫ్టీ వరుసగా ఆరో రోజూ బలపడింది. ఒక దశలో సూచీ 246.75 పాయింట్లు ఎగబాకి 25,250.90 సరికొత్త ఇంట్రాడే గరిష్ఠాన్ని నమోదు చేసింది. చివర్లో 211.90 పాయింట్ల లాభంతో 26,216.05 వద్ద ఆల్‌టైం రికార్డు ముగింపును సైతం నమోదు చేసుకుంది.

## అంబానీతో పాటు ఆ జాబితాలో పిల్లలు కూడా..

ఆసియాలోనే అత్యంత సంపన్నుడు ముఖేష్ అంబానీ తన సంపదతో వార్తల్లో ఉండగా, అతని కుటుంబ సభ్యులు కూడా వార్తల్లో నిలిచారు. గురువారం విడుదల చేసిన '2024 హురున్ ఇండియా అండర్-35' తొలి జాబితాలో ఆయన కుమార్తె ఇషా అంబానీ సత్తా కనిపించింది.

ఆమె అతి పిన్న వయస్కురాలైన మహిళా వ్యక్తిగత పారిశ్రామికవేత్తగా జాబితాలో చేర్చారు. మరోవైపు ఈ జాబితాలో ముఖేష్ అంబానీ పెద్ద కుమారుడు ఆకాష్ అంబానీకి చోటు దక్కింది.

**ఇషా అంబానీ 31వ స్థానంలో..**

గురువారం, హురున్ అండర్-35 జాబితాను విడుదల చేసింది. ఇందులో ముఖేష్ అంబానీ కుమార్తె ఇషా అంబానీ, టీచింగ్ అండ్ లెర్నింగ్ ప్లాట్‌ఫాం టోడిల్స్‌కు చెందిన పరిటా పరేఖ్ అతి



పిన్న వయస్కులైన మహిళా వ్యక్తిగత పారిశ్రామికవేత్తలుగా చేరారు. ఇషా అంబానీ రిలయన్స్ రిటైల్ వ్యాపారాన్ని నిర్వహిస్తుండటం, కంపెనీలో నాన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పాత్రలో వ్యాపారాన్ని ముందుకు తీసుకెళుతుండటం గమనార్హం. ఇషా అంబానీ 23 అక్టోబర్ 1991న జన్మించారని, ఆమెకు 32 ఏళ్లు. అతను హురున్ జాబితాలో 31వ స్థానంలో నిలిచాడు.

ఇషా అంబానీతో పాటు ఆమె సోదరుడు, రిలయన్స్ ఛైర్మన్ ముఖేష్ అంబానీ పెద్ద కుమారుడు, ఆకాష్ అంబానీ కూడా హురున్ కొత్త జాబితాలో చేరారు. షేర్‌చాట్‌కు చెందిన అంకుష్ సచ్‌దేవా, రిలయన్స్ జియో బాధ్యతలను నిర్వహిస్తున్న ఆకాష్ అంబానీ, అతి పిన్న వయస్కుడైన వ్యక్తిగత పారిశ్రామికవేత్తగా జాబితాలో చోటు దక్కించుకున్నారు. అతను జాబితాలో 32వ స్థానంలో నిలిచాడు.

**జాబితాలో చేర్చిన 150 మంది వ్యవస్థాపకులు:**

హురున్ ఇండియా ఈ జాబితాలో 35 సంవత్సరాల వయస్సు వరకు వ్యాపార ప్రముఖులు ఉన్నారు. ఇందులో 82 శాతం పారిశ్రామికవేత్తలు స్వీయ సంపన్నులు. ఇందులో ఎడ్టెక్ స్టార్టప్ అలఖ్ పాండే, కేశవ్ రెడ్డి, ప్రణవ్ అగర్వాల్, సిద్ధార్థ్ విజ్‌లతో సహా ఇతర పెద్ద పేర్లు ఉన్నాయి. ఇషా అంబానీ, పరిటా పరేఖ్‌లతో పాటు మామార్త్ యజమాని గజల్ అలగ్ కూడా హురున్ జాబితాలో చేరారు. ఈ హురున్ జాబితాలో 150 మంది వ్యక్తిగత వ్యవస్థాపకులు చేరారు.

## అధిక లోడుతో నడిచే ఇసుక లారీలను నియంత్రించాలి



**మంథని సెప్టెంబర్ 27 (నినాదం న్యూస్):** మంథని నియోజకవర్గంలో ఇసుక క్వారీల నుండి ఇసుకను విచ్చలవిడిగా అధిక లోడుతో వేగంతో నడిచే లారీలను సంబంధిత అధికారులు నియంత్రించాలని శుక్రవారం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇసుక క్వారీల నుండి నడిచే లారీలు టిప్పర్లు అధిక బరువు అధిక వేగం తో డ్రైవర్లు మద్యం సేవించడం ద్వారానే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. ఇసుక క్వారీ కాంట్రాక్టర్లు ధనార్జనే ధ్యేయంగా కనీస నిబంధనలను పాటించడం లేదని విమర్శించారు. గంగపురి వద్ద గురువారం జరిగిన లారీ బోల్తా ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. ఆ సమయంలో జనాలు లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పిందని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ ప్రాంతంలో నడిచే ఇసుక లారీలు టిప్పర్ల రవాణాపై నిఘా పెట్టి ఇసుక పాలసీని పటిష్టంగా అమలు చేసి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన వెంట వ్యవసాయ కార్మిక సంఘం సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాబు రవి ఉన్నారు.

## మంథని పట్టణ అభివృద్ధే మా లక్ష్యం
### -చైర్‌పర్సన్ పెండ్రి రమా



**మంథని సెప్టెంబర్ 27 (నినాదం న్యూస్):**
మంథని పట్టణ అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమ అన్నారు. శుక్రవారం మంథని మున్సిపల్ పరిధిలోని 4 వ వార్డు లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, రోడ్ల పనులను ఆమె ప్రారంబించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సహాయ సహకారములతో మంథని లో పలు అభివృద్ధి పనులు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. దానిలో భాగంగానే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, రోడ్ల నిర్మాణాలు చేపట్టినట్లు ఆమె తెలిపారు. స్వచ్ఛ మంథని గా తీర్చిదిద్ది ఆదర్శంగా నిలుపేందుకు అవసరమైన చర్యలు తీసుకోవడం ముఖ్యంగా పరిశుభ్రత పై ప్రత్యేక శ్రద్ధ తెసుకోవడం జరుగుతుందన్నారు. ఈ క్రమంలోనే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ రోడ్ల నిర్మాణ పనులు చేస్తుమని తెలిపారు. ఈ కార్యక్రములో పాలక వర్గ సభ్యులు గుండా విజయ లక్ష్మి పాపారావు కుర్ర లింగయ్య, నక్క నాగేంద్ర శంకర్, చొప్పకట్ల హనుమంతు, వి.కే రవి కాంగ్రెస్ నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

**ఫ్రైడే డ్రైడే..**
మంథని మున్సిపల్ పట్టణంలోని మహిమాన్విత మహాలక్ష్మి దేవాలయం వెనుక గల రావుల చెరువులో వరల్డ్ టూరిజం డే సందర్బంగా శుక్రవారం స్వచ్ఛత హి సేవ 2024 క్లీనింగ్ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమ అధ్యక్షతన ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ % చీ%. మనోహర్ నిర్వహించారు. ఈ సందర్బంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ మంథని లోనీ చెరువులను, వాగులను, గోదావరీ నది అందరూ తమ వంతు బాధ్యతగా పరిశుభ్రంగా ఉంచుకోవాలనీ వీటి వల్ల జల వనరులు స్థిరంగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలక వర్గ సభ్యులు పాల్గొన్నారు.

## నిలిచిన ఏటీఎం సేవలు కస్టమర్లకు తప్పని తిప్పలు




**మంథని సెప్టెంబర్ 27( నినాదం న్యూస్):**
ముత్తారం మండల వ్యాప్తంగా ఉన్నది ఒకటే ఏటీఎం అ ఏటీఎం కూడా పనిచేయకపోవడంతో కస్టమర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఖాతాదారులకు 24 గంటలు బ్యాంకింగ్ సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు బ్యాంకులు ఏటీఎం సేవలను అందిస్తున్నాయి. ఈ సేవలకు గాను ఖాతాదారుల నుంచి సంవత్సరానికి ఒకేసారి సర్వీస్ చార్జీలు వసూలు చేస్తున్న విషయం తెలిసిందే. గత కొద్ది కాలం పాటు ఏటీఎం ఖాతాదారులకు బాగానే సేవలు అందించింది. అయితే కొన్ని నెలలుగా ఈ సేవలు ఖాతాదారులకు అందుబాటులో లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం రుణమాఫీ చేసినందున నిత్యం బ్యాంకులు రైతులతో కిటకిటలాడుతున్నాయి. దీనికి తోడు వివిధ రకాల లావాదేవీలు నిర్వహించేందుకు వచ్చే ప్రజలతో రద్దీగా ఉంటుంది. బ్యాంకుల్లో డిపాజిట్లు, విత్ డ్రాలకు ఎంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కస్టమర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై నినాదం పత్రి వివరణ కోరగా ఏటీఎం మిషన్ ప్రాబ్లం ఉంది మా పై అధికారులకు నేను తెలియజేశాను ఇంకా 15 రోజులు గడువు లోపూ కొత్త మిషన్ ఏర్పాటు చేయడం జరుగుతుందని బ్యాంక్ మేనేజర్ రమేష్ తెలిపారు.

## జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు క్రీడ పాఠశాల విద్యార్థినుల ఎంపిక



**ఆసిఫాబాద్ సెప్టెంబర్ 27(నినాదం న్యూస్ ):**
34వ సబ్ జూనియర్ జాతీయ స్థాయి ఖో ఖో ఛాంపియన్షిప్ ,తెలంగాణ ఖో ఖో జట్టుకు కు కొంరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా లోని గిరిజన క్రీడ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినిలు హైదరాబాదులోని మౌలాలిలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఖో ఖో పోటీలో అత్యంత ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచి నలుగురు క్రీడాకారులు రాష్ట్ర జట్టు శిక్షణ శిబిరం ఈనెల 18 నుండి 25 వరకు కల్లూరులో నిర్వహించబడిన రాష్ట్ర క్యాంపులో అత్యంత ప్రతిభ కనబరిచి రేపటి నుండి జర?ండ్ లో జరిగే 34వ సబ్ జూనియర్ జాతీయ స్థాయి ఖో ఖో ఛాంపియన్షిప్ ఎంపిక కావడం జరిగిందనీ గిరిజన క్రీడల అధికారి బండమీనా రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జంగు తెలిపారు. ఎంపికైన విద్యార్థులను మరియు అద్భుతమైనటువంటి శిక్షణ ఇస్తున్న శిక్షకుడు వీ తిరుమల్ ని ఐ టి డి ఏ పి ఓ కృష్ణ గుప్తా, ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ ఆ రమాదేవి, ఏసీఎంఓ పి ఉద్దవ్, జీసీడి ఓ శకుంతల, ఎటి డి ఓ చిరంజీవి, పాఠశాల అధ్యాపక బృందం అభినందించారు

# పద్మశాలీల సంక్షేమానికి కృషి : ఎమ్మెల్యే విజయరమణారావు

- **సుల్తానాబాద్‌లో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు**



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 27 (నినాదం న్యూస్):** పద్మశాలి సంక్షేమానికి కృషి చేస్తానని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు హా మీఇచ్చారు. శుక్రవారంమండలకేంద్రంలోనిపూసాల రోడ్డులో స్వర్గీయ కొండ లక్ష్మణ్ బాపూజీ 109 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించా రు. పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పెద్ద పల్లి ఎమ్మెల్యే చింతకుం ట విజయ రమణారావు హాజరై మాట్లాడుతూ, పెద్దపల్లి నియోజకవర్గంలో పద్మశాలి సామాజిక భవనాలు నిర్మించడానికి నిధులు కేటాయిస్తాన ని హామీ ఇచ్చారు. శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ తె లంగాణ కోసం నిబద్ధతతో పనిచేసే తన జీవితా న్ని అంకితం చేశారని కొనియాడారు. అతడిని ఆ దర్శంగా తీసుకొని తెలంగాణ అభివృద్ధిలో భాగ స్వాములు కావాలనిపిలుపునిచ్చారు. పద్మశాలీ ల కోసం కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. చేనేత సహకార సంఘాల్లో సభ్యులైన వారికే కాకుం డా ఈ వృత్తి లో ఇతరత్రా పనులు చేస్తున్న అందరికీ పెన్షన్లు ఇవ్వాలని పలువురు ఎమ్మెల్యేనుకోరగా ఆయనసానుకూలంగా స్పం దించారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసు కు వెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ చైర్ పర్సన్ గా జుల లక్ష్మి రాజమ ల్లు,జిల్లా పద్మ శాలి సంఘం అధ్యక్షుడు వేముల రామ్మూ ర్తి,జిల్లా ప్రధాన కార్యదర్శి ఐల రమేష్,జిల్లా ఉ పాధ్యక్షుడు సాయిరి మహేందర్,జిల్లా ముఖ్య సలహాదారుడుచీకట్ల మొండయ్య,జిల్లా యు వజన సంఘం అధ్య క్షుడు మేరుగు యాదగిరి, మండల సంఘం అధ్యక్షుడు గుండా మురళి, సీ నియర్ జర్నలిస్టు సామల హరి కృష్ణ,పోపా జి ల్లా ప్రధాన కార్యదర్శి సామల రాజేంద్రప్రసాద్, తుమ్మ రాములు,సీనియర్ కాంగ్రెస్ నాయ కులు మినుపాల ప్రకాష్ రావు,అంతటి అన్నయ్య గౌ డ్,చిలుక సతీష్, వేగోళంఅబ్బయ్యగౌడ్,ముస్త్యా ల రవీందర్, కుమార్ కిషోర్,పద్మశాలి సంఘం నాయకులు ఆడెపు అంబ దాసు,కామని వెంకట రమణ,ఎలిగేటి రమేష్,గాదాసు రవి, పెగడ పర శురాములు,కొండ సత్తయ్య,దూడం ఆంజనేయు లు,దూడం లింగ మూర్తి పాల్గొన్నారు.

## వైరల్ జ్వరాల నియంత్రణకు అవసరమైన పరీక్షలు నిర్వహించాలి

- **ఆసుపత్రి అభివృద్ధి సమావేశం నిర్వహించి దుకాణాల అద్దె పెంపుకు ప్రతిపాదనలు సిద్ధం**
- **సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించి, పనితీరును సమీక్షించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 27 (నినాదం న్యూస్):** వైరల్ జ్వరాలను నియంత్రించేందుకు ఆసుపత్రి కి వచ్చే రోగులను పరిశీలించిన తర్వాత అవస రమైన వారందరికీ వైద్య పరీక్షలు నిర్వహించా లని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శుక్ర వారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించారు. ఆసుపత్రి పని తీరుపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఆస్పత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు వివరాలను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఆసుపత్రి అభివృద్ధి సమా వేశాన్ని నిర్వహించుకోవాలని,ఆసుపత్రి దుకా ణాలకు సంబంధించి అద్దె పెంపు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. ఆసుప త్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిం చాలని కలెక్టర్ అన్నారు. ఆసుపత్రి పనితీరుపై రివ్యూ నిర్వహించిన కలెక్టర్ ప్రతి అంశానికి సం బంధించిన రిపోర్టు క్షుణ్ణంగా పరిశీలించారు. ఆ సుపత్రికి దాదాపు 400 మంది అవుట్ పేషెంట్లు రెగ్యులర్ గా వస్తున్నారని, వీరికి మెరుగైన సేవ లు అందిస్తున్నారని తెలిపారు. ఈ సమావేశం లో సుల్తానాబాద్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమాదేవి, సంబంధిత అధికారులు తది తరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



**ఆసిఫాబాద్ సెప్టెంబర్ 27(నినాదం న్యూస్ ):**
కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా లో శుక్రవారం రోజున జిల్లా పోలీస్ కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ గారి 106వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ముందుగా కొండా లక్ష్మణ్ బాపూజీ గారి ఫోటో కి పూలమాల అలంకరించి నివాళులు అర్పించారు. అనంతరం ఎస్పీ, మాట్లాడుతూ...కొండా లక్ష్మణ్ బాపూజీ గారు ఒక నిస్వార్థ జీవి అని, ప్రజాసేవకే తన జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత వ్యక్తి అని, గాంధీజీ గారి స్ఫూర్తితో భారతదేశ స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని అవే విలువలను తమ జీవితాంతం పాటించి, తెలంగాణ రాష్ట్ర సాధనలో తొలి,మలి ఉద్యమాలలో పోరాడిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ దేశం గర్వించదగ్గ నేత అని , బడుగు బలహీన వర్గాల స్ఫూర్తి ప్రదాత, ప్రజాస్వామ్యకవాది మానవతావాది అయినటువంటి కొండా లక్ష్మణ్ బాపూజీ గారు మన జిల్లాలోని వాంకిడి మండలంలో జన్మించడం మన అదృష్టం అని తెలియజేశారు. ప్రతి ఒక్క గొప్ప వ్యక్తి నుంచి మనం కొన్ని అంశాలు నేర్చుకొని జీవితంలో అలవర్చుకోవాలని లక్ష్మణ్ గారు కూడా 1969 లో తెలంగాణ ఉద్యమం లో తన మంత్రి పదవిని తృణప్రాయంగా వదిలేసిన గొప్ప వ్యక్తి, అదేవిధంగా మలి దశ తెలంగాణ ఉద్యమంలో కూడా తను మరణించే వరకు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన గొప్ప వ్యక్తి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐలు కేశవులు, మార్కండేయ, ఆర్ ఐ లు పెద్దయ్య, అంజన్న, జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది మరియు పోలీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## వృద్ధుల సంక్షేమ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి



**ఆసిఫాబాద్ సెప్టెంబర్ 27(నినాదం న్యూస్ ):**
వయోవృద్ధుల పోషణ సంరక్షణ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలో నిర్వహిస్తున్న వయోవృద్ధుల వారోత్సవాలలో భాగంగా జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయం ఆవరణలో జిల్లా మహిళ, శిశు, వయోవృద్ధుల, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వాకథాన్ ర్యాలీ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు, ఆదిలాబాద్ శాసనమండలి సభ్యులు దండే విఠల్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, వివిధ సంఘాల నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వయోవృద్ధుల సంక్షేమం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని, వయోవృద్ధుల సంక్షేమ, సంరక్షణ చట్టాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. వయోవృద్ధుల పోషణ, సంక్షేమం పట్ల నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సి డి పి ఓ లు, అంగన్వాడి ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహనీయులు ఆచరించి చూపిన మార్గం ఆదర్శనీయం





- **కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల టౌన్ ఆగస్టు 27 (నినాదం న్యూస్ ):** మహనీయులు తాము ఆచరించి చూపిన సన్మార్గం అందరికీ ఆదర్శనీయమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావాత్ మోతిలాల్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి వినోద్ కుమార్ లతో కలిసి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహనీయుల చరిత్రను కాపాడుతూ వారి ఆశయాలను భావితరాలకు అందించాలని, ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమాలకు స్ఫూర్తి ప్రదాత అని, మహనీయుల చరిత్రను స్ఫూర్తిగా తీసుకొని భావితరాలకు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి చిలువేరు సదానందం, నాయకులు గుండేటి యోగేశ్వర్, చిలగాని సుదర్శన్, గడ్డం సుధాకర్, బండి మల్లికార్జున్, దోమల రమేష్, టి.పి.సి.సి. జిల్లా అధ్యక్షుడు వేముల రమేష్, బి.సి. సంఘాల నాయకులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వయోవృద్ధుల సంరక్షణపై ప్రత్యేక చర్యలు



**మంచిర్యాల టౌన్ సెప్టెంబర్ 27 (నినాదం న్యూస్ ):** వృద్ధుల సంరక్షణపై ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావాత్ మోతిలాల్ అన్నారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా జిల్లాలో నిర్వహిస్తున్న వారోత్సవాలలో భాగంగా శుక్రవారం జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఓవర్ బ్రిడ్జి నుండి ముఖరం చౌరస్తా వరకు చేపట్టిన వాకథాన్ ర్యాలీని జిల్లా సంక్షేమ శాఖ అధికారి స్వరూపారాణితో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వయోవృద్ధుల పోషణ సంరక్షణ చట్టాలను పక డ్బందీగా అమలు చేయా లని, వయోవృద్ధుల సంక్షే మ చట్టాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం అందరిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సి.డి.పి.ఓ. రేష్మ, చందన, రెస్పాన్స్ ఆఫీసర్ ఎండీ.ఫర్జానా బేగం, డి. హెచ్. ఈ. డబ్ల్యూ. సమన్వయకర్త సౌజన్య, పోషణ్ అభియాన్ బృంద ప్రతినిధులు, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి



**కాగజ్ నగర్ సెప్టెంబర్ 27 (నినాదం న్యూస్ ):**
కొమరం భీం జిల్లా కాగజ్ నగర్ పట్టణ పద్మశాలి భావణంలో శుక్రవారం కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు నిర్వహించారు .ఈ సందర్భంగా పట్టణ అధ్యక్ష కార్యదర్శులు కుడికల రాజమొగిలి, హనుమల్ల కేదరి మాట్లాడుతూ ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు నిజం నిరంకుశ పాల కు రజాకార్ల దాష్టికాలకు వ్యతిరేకంగా సాయుధ గెరిల్ల పోరాటం చేసిన గొప్ప నాయకుడు తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు తన మంత్రి పదవిని హైదరాబాద్ లోని జల సాధనలోని తన సొంత ఇంటిని త్యాగం చేసిన ఉద్యమ యోధుడు కొండ లక్ష్మణ్ బాపూజీ అని,తన చివరి శ్వాస వరకు తెలంగాణ రాష్ట్ర సాధనే ద్యేయంగా అలుపెరుగని పోరాటాలు చేసిన బాపూజీ కృషి మరువనిదని పేర్కొన్నారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్ల కనకయ్య, జిల్లా కార్యదర్శి దేవదాస్ మల్లయ్య, వారు మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాబు విజయ రాష్ట్ర ప్రభుత్వం అధికారిక మండలం చాలా సంతోషంగా ఉంది అనీ అన్నారు అలాగే స్వతంత్ర సమ్మరయోధుడు, పద్మశాలి కుల బంధముల ఆశాజ్యోతి, పద్మశాలి తలెత్తుకొని చేసుకోవడానికి చేసిన యుద్ధ వీరుడు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో లొ పద్మశాలి కూలబంధవులు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొంగ సత్తాన్న,సామల రాజన్న, ఎన్న0. అశోక్ ,దుబ్బ సత్తన, నాగేశ్వర్ రావు, రామకృష్ణ, బండారి వెంకన్న, వోడ్నాల వెంకన్న, బొగ సత్తాన,

## జిల్లా స్థాయికి ఎంపికైన కౌటాల కేజీబీవీ జట్టు

**సిర్పూర్, సెప్టెంబర్ 27(నినాదం న్యూస్):**



సిర్పూర్ నియోజకవర్గం కాటాల మండల కేంద్రంలోని జడ్పీఎస్ పాఠశాలలో శుక్రవారం మండల స్థాయి కళోత్సవం కార్యక్రమం పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొని జానపద నృత్యాలను ప్రదర్శించారు. కౌటాల మండల కేంద్రానికి చెందిన కేజీబీవీ విద్యార్థుల జట్టు జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైనట్లు మండల విద్యాధికారి గావుడే హనుమంతు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌటాల జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు నారాయణ సింగ్, న్యాయ నిర్ణేతలు శ్యామ్ రావు, భువనేశ్వరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రహదారి అధ్వానం... కాలినడికే శరణ్యం



**సిర్పూర్, సెప్టెంబర్ 27(నినాదం న్యూస్):**
గ్రామాలు అభివృద్ధి చెందాలంటే రహదారి సౌకర్యం బాగుండాలి. గత కొన్నేళ్లుగా పాలకులు మారుతున్న రహదారుల పరిస్థితి మాత్రం రోజురోజుకు దిగజారి పోతుంది. కౌటాల మండలంలోని ముత్తంపేట నుంచి పార్డి, సాండ్గా మీదుగా కౌటి గ్రామం వరకు గత 20 ఏళ్ల క్రితం మొరం రోడ్డు వేశారు. ముత్తంపేట సమీపంలో రహదారికి ఇరువైపులా నాలుగు స్టోన్ క్రషర్లు ఉన్నాయి. ప్రతిరోజు క్వారీల నుంచి రాళ్లను తీసుకురావడానికి తయారైన కంకరను ఇతర ప్రాంతాలకు తరలించడానికి పరిమితికి మించి భారీ వాహనాలు 40నుంచి 60 టన్నులు బరువుతో నడుపుతున్నారు. దీంతో మట్టి రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పాడటంతో రోడ్డు పక్కనే ఉన్న మట్టి వేసి గుంతలు పూడుస్తూ ఉన్నారు. వర్షాలకు రోడ్డుపై వేసిన మట్టి బురదమయంగా మారడంతో నడక కూడా నరకప్యాయంగా మారింది. సాండ్గాం, వీరవల్లి, కౌటి గ్రామ పంచాయతీల ప్రజలు పార్డి గ్రామం వరకు ఆటో, ద్విచక్ర వాహనాల ద్వారా చేరుకొని, అక్కడ నుండి ముత్తంపేట గ్రామం వరకు దాదాపు 5 కిలోమీటర్లు దూరం కాలినడకన రావాల్సి వస్తుంది. ఈ రహదారిపై ప్రతిరోజు విద్యార్థులు వివిధ గ్రామాల నుంచి మండల కేంద్రానికి రావడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రతిరోజు లక్షల ఆదాయం గడిస్తున్న కంకర క్రషర్ యజమానులు రహదారి పరిస్థితిని పట్టించుకోకపోవడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. రహదారి పరిస్థితి అధ్వానంగా ఉండడంవల్ల అత్యవసర సమయాలలో ఈ గ్రామాలకు అంబులెన్స్ కూడా రాలేని దయనీయ పరిస్థితి నెలకొంది. అధికారులు పాలకులు స్పందించి రహదారికి మరమ్మతులు చేపట్టి ఇబ్బందులు తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

నినాదం
శనివారం ⁝ తెలంగాణ
28 . 9 . 2024
www.ninadam.co.in

# అట్టహాసంగా ప్రారంభమైన సీఎంఆర్ వస్త్రాలయం

## సందడి చేసిన ప్రముఖ సినీహీరో రామ్, హీరోయిన్ పాయల్ రాజ్ పుత్




**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 27(నినాదం న్యూస్) :** నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సిఎంఆర్ వస్త్రాలయంను సినీ హిరో రామ్ పోతినేని, హిరోయిన్ పాయల్ రాజ్ పుత్ లు శుక్రవారం ప్రారంభిం చారు. నిజామాబాద్ నగరంలోని హైదరాబాద్ రోడ్డులోని సర్వాంగా సుందరంగా రూపుదిద్దుకున్న సీఎంఆర్ వస్త్రాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్, అర్బన్ ఎమ్మె ల్యే ధనాపాల్ సూర్యనారాయణ నగర మేయర్ దండు నీతు కిరణ్‌లు హాజర య్యారు. ఎంపీ ధర్మపురి అరవింద్ సీఎంఆర్ వస్త్రాల యాన్ని ప్రారంభించి జ్యోతి ప్రజ్వలన చేశారు. ప్రముఖ సినీ హీరో రామ్ పోతినేని, ప్రముఖ సినీతార కుమారి పాయల్ రాజ్ పూత్‌లు సిఎంఆర్ షాపింగ్ మాల్ లో సందడి చేశారు.






## నిష్కలంక దేశభక్తుడు లక్ష్మణ్ బాపూజీ : ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**జగిత్యాల, సెప్టెంబర్ 27 (నినాదం న్యూస్):** ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు తొలి దశ మలిదశ తెలంగాణ ఉద్యమ కెరటం కొండ లక్ష్మణ్ బాపూజీ నిష్కలంక దేశభక్తుడు అని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కొనియాడారు. శుక్రవారం కొండ లక్ష్మణ్ 109వ జయంతి సందర్భంగా మల్యాల మండల కేంద్రంలోని కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర పోరాటంలో నిస్వార్థంగా పాల్గొని తెలంగాణ విముక్త పోరాటంలో రెండు దశాల్లోనూ అవిశ్రాంతంగా పోరాడిన మహాయోధుడు కొండ లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు గోడ గోవర్ధన్, మాజీ ఎంపీపీ లు భోగ రాజలింగం,అగంతపు రవళి మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, పద్మశాలి సంఘం నాయకులు పాల్గొన్నారు.

## చెస్ క్రీడాకారులకు సిఎం అభినందన



**అర్జున్, హారికలకు 25లక్షల చొప్పున నజరానా**

**హైదరాబాద్, (నినాదం న్యూస్) :** జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని చెస్ ఒలంపియాడ్ లో స్వర్ణపథకం సాధించిన తెలంగాణ ఆటగాళ్లు మర్యాదపూర్వకంగా కలిసారు. చెస్ ఒలంపియాడ్‌లో స్వర్ణపథకాలు సాధించిన తెలంగాణ ఆటగాళ్లను సిఎం రేవంత్ అభినందించారు. వారికి 25 లక్షల చొప్పున నగదు బహుమతనిని ప్రకటించారు. భారతదేశం తరపున మొదటిసారి స్వర్ణపథకాలు సాధించిన తెలంగాణ ఆటగాళ్లు అర్జున్ (హన్మకొండ), ద్రోణవల్లి హారిక (ఖమ్మం). ఇద్దరు ఆటగాళ్లకు చెరో రూ.25లక్షలు నగదు ప్రోత్సాహకం ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారిని అభినందించారు. సెప్టెంబర్ 10 నుంచి 23 వరకు బుడా పెస్ట్, హాంగరీలో జరిగిన చెస్ ఒలంపియాడ్‌లో వీరు స్వర్ణపతకాలు సాధించారు.

## ఢీకొన్న ఇంజనీరింగ్ కాలేజీల బస్సులు

### డ్రైవర్ మృతి...20 విద్యార్థులకు గాయాలు



**మెదక్, (నినాదం న్యూస్:** మెదక్ జిల్లాలో నర్సాపూర్ సవిరీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. పట్టణ శివారులోని క్లాసిక్ గార్డెన్ వద్ద బీవీఆర్ఐటీ కళాశాలకు చెందిన రెండు బస్సులు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో ఇద్దరు డ్రైవర్లు తీవ్రంగా గాయపడ్డారు. డ్రైవర్ బస్సుల్లో ఇరుక్కుపోవడంతో బయటకు తీయడానికి శ్రమించాల్సి వచ్చింది. వారిలో నాగరాజు (50) మృతిచెందారు. 20 మందికి పైగా విద్యార్థులకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ఆస్పత్రులకు తరలించారు. ఘటనాస్థలానికి నర్సాపూర్ సీఐ జాన్ రెడ్డి, ఎస్సై లింగం చేరుకుని పరిశీలించారు. ఈ ప్రమాదంతో నర్సాపూర్ సంగారెడ్డి మార్గంలో భారీగా వాహనాలు నిలిచిపోయాయి. ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేందుకు పోలీసులు, కళాశాల సిబ్బంది చర్యలు చేపట్టారు.

## 'దేవర' బెనిఫిట్ షో ఆలస్యం థియేటర్ ధ్వంసం


### పాల్వంచలో కట్టలు తెంచుకున్న అభిమానుల ఆగ్రహం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి (నినాదం) :** జూనియర్ ఎన్‌టీఆర్ హీరోగా నటించిన దేవర సినిమా బెనిఫిట్ షో ఆలస్యం కావడంతో అభిమానుల ఆగ్రహం కట్టలు తెంచుకుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో ఎన్‌టిఆర్ అభిమానులు వెంకటేశ్వర థియేటర్‌ని ధ్వంసం చేశారు. బెనిఫిట్ షో జాప్యా న్ని భరించలేని అభిమానులు ఆగ్రహంతో థియేటర్ అద్దాలు బద్దలు కొట్టి ఫర్నీచర్ ధ్వంసం చేశారు. ఉదయం 6.30 గంటలకు ప్రారంభం కావాల్సిన షో దాదాపు రెండు గంటలు ఆలస్యం కావడంతో అభిమానులు కోపంతో రగిలిపోయి తమ ప్రతాపం థియేటర్‌పై చూపించారు. జూనియర్ ఎన్‌టిఆర్ అభిమా నుల ఆగ్రహం చూసి థియేటర్ మేనేజ్‌మెంట్ ఆశ్చర్యపోయారు. టెక్నికల్ ప్రోబ్లమ్ వలన షో లేట్ అవుతోందని చెప్పినా అభిమానులు వినిపించుకోలేదు. కోపంతో చేయాల్సిన నష్టం చేశారు. అయితే అభిమానుల తీరుపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. తొందరపడి నష్టం చేశారు. జరిగిన నష్టం ఎవరు భరిస్తారు. నిజమైన అభిమానులు తమ నాయకుడికి చెడ్డపేరు తెచ్చే విధంగా ప్రవర్తించరనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమౌతోంది.

## కనువిందు చేస్తున్న శ్వేత కలువలు

మా క్లిక్ మీ లుక్ నినాదం



తెలంగాణలో మహిళలు అత్యంత వైభవంగా జరుపుకునే బతుకమ్మ వేడుకలలో కలువ పూలకు ప్రత్యేక స్థానం ఉంటుంది. 'ఒక్కేసి పువ్వేసి చందమామ' అని పాడుకుంటూ ఆ పూలతో కూడా బతుకమ్మలను అలంకరిస్తుంటారు. కానీ ఇక్కడ ఓ చెరువు నిండా కలువ పూలను ఎవరో పేర్చినట్టుగా పూసి చూపరులను ఆకట్టుకుంటున్నాయి. త్వరలో జరగబోయే బతుకమ్మ వేడుకలకు అందరికీ అందనున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆళ్లపల్లి మండలం మర్కోడు గ్రామ రేగడి చెరువు లోని దృశ్యం ఇది.

– (అంబోజు ప్రవీణ్, ఆళ్లపల్లి రిపోర్టర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా)

## దేవర విడుదలతో ఎన్టీఆర్ జోష్

### అభిమానులకు ఎక్స్ వేదికగా కృతజ్ఞతలు



ఎన్టీఆర్ హీరోగా కొరటాల శివ దర్శకత్వం వహించిన చిత్రం 'దేవర'. జాన్వీకపూర్, సైఫ్‌అలీఖాన్ కీలక పాత్రలు పోషించారు. ఎన్నో అంచనాల మధ్య ఈ చిత్రం శుక్రవారం విడుదలైంది. ఈనేపథ్యం లోనే 'దేవర' రిలీజ్‌ను పురస్కరించుకొని సినీ ప్రియులు, అభిమానులను ఉద్దేశించి ఎక్స్ (ట్విటర్) వేదికగా ఎన్టీఆర్ పోస్ట్ పెట్టారు. తాను ఎంతోకాలం నుంచి ఎదురుచూస్తున్న రోజు వచ్చిందని పేర్కొన్నారు. అభిమానులు చూపించే ప్రేమకు ఎప్పుడూ రుణపడి ఉంటానని అన్నారు. మా సినిమాపై మీరు చూపిస్తోన్న అభిమానాన్ని చూసి చాలా సంతోషంగా ఉంది. అద్భుతమైన డ్రామా, భావోద్వేగాలతో 'దేవర' తీర్చిదిద్దినందుకు థ్యాంక్యూ కొరటాల శివ. మై బ్రదర్ అనిరుధ్.. నీ మ్యూజిక్‌తో మా ప్రపంచానికి ప్రాణం పోశావు. ఈ చిత్రానికి బలమైన సపోర్ట్‌గా నిలిచిన మా నిర్మాతలు మిక్కిలినేని సుధాకర్, హరికృష్ణ.కె, అద్భుతంగా వర్క్ చేసిన సినిమాటోగ్రాఫర్ రత్నవేలు, సాబు సిరిల్‌తోపాటు టెక్నీషియన్స్ అందరికీ కృతజ్ఞతలు. నా అభిమానుల వేడుకలు చూసి నా మనసు నిండింది. మీ ప్రేమాభిమానాలకు నేను ఎప్పుడూ రుణపడి ఉంటా. నాలానే మీరూ ఈ చిత్రాన్ని ఎంజాయ్ చేయడం చూస్తుంటే సంతోషంగా ఉంది. మీకు మరెంతో వినోదాన్ని అందిస్తానని మాటిస్తున్నా పేర్కొన్నారు.

## దేవర సినిమాను వీక్షించిన రాజమౌళి



అరవింద సమేత తరవాత దాదాపు ఆరేళ్లకు ఎన్టీఆర్ నటించిన దేవర సోలో మూవీ కావడంతో ఆయన అభిమానులు ఫుల్ ఖుష్‌లో ఉన్నారు. ఈనేపథ్యంలో సినిమాహాళ్ల వద్ద పండుగ వాతావరణం నెలకొంది. ఇదిలాఉండగా, తాజాగా ఈ చిత్రాన్ని ప్రముఖ దర్శకుడు రాజమౌళి వీక్షించారు. కుటుంబసభ్యులతో కలిసి బాలానగర్‌లోని మైత్రీ విమల్ థియేటర్‌కు వచ్చిన ఆయన.. అక్కడి సినీప్రియులకు అభివాదం చేశారు. అనంతరం వారితో కలిసి సినిమా చూశారు. దీనికి సంబంధించిన పలు వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. నిర్మాత దిల్‌రాజు, దర్శకుడు అనిల్ రావిపూడి శ్రీరాములు థియేటర్‌లో సినిమా చూశారు. మరోవైపు, చెన్నైలోని ఓ థియేటర్‌లో ఫ్యాన్స్‌తో కలిసి చిత్ర సంగీత దర్శకుడు అనిరుధ్ సినిమా చూశారు. చిత్రంలోని ఫియర్ సాంగ్‌ను ఆలపించి.. ఫ్యాన్స్‌లో జోష్ నింపారు. ఎన్టీఆర్ – కొరటాల శివ కాంబినేషన్‌లో తెరకెక్కిన చిత్రం 'దేవర' యాక్షన్ థ్రిల్లర్ మూవీగా ఇది రూపుదిద్దుకుంది. దేవర, వర అనే పాత్రల్లో ఎన్టీఆర్ నటించారు. శ్రీదేవి కుమార్తె జాన్వీకపూర్ ఈ చిత్రంతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చారు. సైఫ్ అలీఖాన్ కీలకపాత్ర పోషించారు. అనిరుధ్ స్వరాలు అందించారు. ఎన్టీఆర్ యాక్టింగ్‌కు సినీప్రియులు ఫిదా అవుతున్నారు. అనిరుధ్ మ్యూజిక్, సినిమాటోగ్రఫీ అద్భుతంగా ఉన్నాయని పలువురు కామెంట్స్ చేస్తున్నారు.



# డైరెక్టర్‌కు అస్వస్థత

## రకుల్ హిందీ షూటింగ్ రద్దు

కెరటం సినిమాతో తెలుగు ప్రేక్షకులకు హాయ్ చెప్పింది ఢిల్లీ భామ రకుల్ ప్రీత్ సింగ్. హీరోయిన్‌గా వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ సినిమాతో టాలీవుడ్‌లో మంచి బ్రేక్ అందుకుంది. తెలుగు, తమిళం, హిందీ భాషల్లో స్టార్ హీరోలతో సినిమాలు చేస్తూ వన్ ఆఫ్ ది లీడింగ్ హీరోయిన్‌గా కొనసాగిన ఈ భామ తెలుగు సినిమాలో కనిపించక చాలా కాలమే అవుతుంది. ప్రస్తుతం హిందీ ప్రాజెక్టులపైనే ఫోకస్ పెట్టింది. ఈ భామ అజయ్ దేవ్‌గన్, టబు ప్రధాన పాత్రలు పోషిస్తున్న దే దే ప్యార్ దే 2లో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ చిత్ర షూటింగ్ కొన్ని రోజులుగా పాటియాలో జరుగుతుంది. అయితే అనుకోకుండా సినిమా షూటింగ్ రద్దయినట్టు ఓ వార్త బయటకు వచ్చింది. తాజా టాక్ ప్రకారం మూడీ డైరెక్టర్ అన్షుల్ శర్మ అస్వస్థతకు లోనవడంతో రెండు రోజులపాటు చిత్రీకరణ నిలిపేసినట్టు తెలుస్తోంది. అన్షుల్ వర్మ డెంగ్యూ అని నిర్ధారణ కాగా.. ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స తీసుకుంటున్నాడని బీటౌన్ సర్కిల్ సమాచారం. అన్షుల్ శర్మ ఆరోగ్య పరిస్థితుల దృష్ట్యా సినిమా మరో నెలపాటు వాయిదా వేసినట్టు తెలుస్తోంది. దేదే ప్యార్‌దే 2 షూటింగ్ మళ్లీ నవంబర్‌లో మొదలు కానున్నట్టు ఇన్‌సైడ్ టాక్. రకుల్ ప్రీత్ సింగ్ వన్ ఆఫ్ ది ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోన్న ఇండియన్ 3 పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది.

## తొలి కన్నడ సినిమాకి జరిగిన సమావేశం నన్ను భయపెట్టింది



తమిళంలో కొన్ని సినిమాల్లో నటించి ఫేమస్ అయిన నటి శృతి హరిహరన్ 4 ఏళ్ల క్రితం తనకు ఎదురైన చేదు అనుభవం గురించి వెల్లడించిన సమాచారం సౌత్ ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో సంచలనం సృష్టించింది. కేరళకు చెందిన నటి శ్రుతి హరిహరన్ 2012లో విడుదలైన మలయాళ చిత్రం 'సినిమా కంపెనీ'తో హీరోయిన్‌గా తెరంగేట్రం చేసింది. ఆ తరువాత లూసియా, దయోతిరి మరియు సావరి 2 వంటి కన్నడ చిత్రాలలో నటించాడు. అలాగే తమిళంలో 'నెరుంగి వా ముత్తమీదతే', 'నిల', 'నిపుణన్', 'సోలో' వంటి సినిమాల్లో నటించిన శ్రుతి నటుడు అర్జున్ సర్జా తనను కౌగిలిం చుకున్నాడని వివాదానికి తెర లేపింది. దీనిపై పోలీస్ డిపార్ట్‌మెం ట్‌లో ఫిర్యాదు చేయగా, అర్జున్ సర్జాపై చేసిన ఫిర్యాదు సరైన సాక్ష్యాధారాలతో రుజువు కాకపోవడంతో కేసు కోర్టుకు వెళ్లిన తర్వాత కొట్టివేసింది. ఇక ఇప్పుడు 5 మంది తమిళ నిర్మాతలు తన కోసం వలవేశారని చెప్పి షాక్ ఆమె షాక్ ఇచ్చింది. జస్టిస్ హేమ కమిటీ నివేదిక నేపథ్యంలో 2018లో శ్రుతి వెల్లడించిన విషయాలు మళ్లీ చర్చనీయాంశమయ్యాయి. తమిళ నిర్మాత ఒకరు తనను లైంగికంగా లొంగదీసుకోవడానికి కమిట్మెంట్ అడిగారని, సినిమాకు ఐదుగురు నిర్మాతలు కాబట్టి ఐదుగు రికి కమిట్మెంట్ ఇవ్వాలని అడిగారని, తాను అభ్యంతరం వ్యక్తం చేయడంతో తనకు తమిళం నుంచి మంచి సినిమా లు రాలేదని శృతి తెలిపింది.

అప్పట్లో హైదరాబాద్‌లో జరిగిన ఇండియా టుడే కాన్‌క్లేవ్‌లో శృతి హరిహరన్ మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు. "తొలి కన్నడ సినిమాకి జరిగిన సమావేశం నన్ను భయపెట్టింది. నా వయసు 18 సంవత్సరాలు. కాస్టింగ్ కౌచ్ షాక్‌తో నేను చాలా ఏడ్చాను. ఈ ఘటన జరిగిన నాలుగేళ్ల తర్వాత నా కన్నడ సినిమా రీమేక్ రైట్స్‌ని ఓ ప్రముఖ తమిళ నిర్మాత కొన్నారు. కన్నడలో నేను చేసిన పాత్రనే తమిళంలో కూడా ఇస్తానని నిర్మాత హామీ ఇచ్చారు. కమిట్మెంట్ అడగడంతో నా చేతిలో చెప్పులు ఉన్నాయని బదులిచ్చా, తర్వాత తమిళం నుంచి మంచి పాత్రలు రాలేదు" అని శ్రుతి అన్నారు.

## సందడి లేకుండా పని పూర్తి చేసిన పూజా హెగ్డే

నినాదం సినిమా



చేసే పనులన్నీ సైలెంట్‌గా చేస్తున్నపుడు ఇంక ప్రమోషన్స్ ఎందుకు చెప్పండి..? పూజా హెగ్డే చేస్తున్నదిదే. కొన్నేళ్లుగా ఈమె కెరీర్ మునపట్లా అయితే లేదు.. అందులో ఎలాంటి అనుమానాలక్కర్లేదు కూడా. అలాగని ఖాళీగా ఉన్నారా అంటే అదీ లేదు. చడీ చప్పుడూ లేకుండా ఓ పాన్ ఇండియన్ పూర్తి చేసారు. ఆ ఏంటి..? అసలు పూజా కెరీర్ ఎలా ఉందిప్పుడు..? చేసే పనులన్నీ సైలెంట్‌గా చేస్తున్నపుడు ఇంక ప్రమోషన్స్ ఎందుకు చెప్పండి..? పూజా హెగ్డే చేస్తున్నదిదే. కొన్నేళ్లుగా ఈమె కెరీర్ మునపట్లా అయితే లేదు.. అందులో ఎలాంటి అనుమానాలక్కర్లేదు కూడా. అలాగని ఖాళీగా ఉన్నారా అంటే అదీ లేదు. చడీ చప్పుడూ లేకుండా ఓ పాన్ ఇండియన్ పూర్తి చేసారు. ఆ ఏంటి..? అసలు పూజా కెరీర్ ఎలా ఉందిప్పుడు..? మూడేళ్ళ కింది వరకు పూజా హెగ్డే కెరీర్ ఫుల్ స్పీడ్ మీదుండేది. కానీ 2022 తర్వాత ఈమె కెరీర్ తిరగబడిపోయింది. ఆ ఏడాది రాధే శ్యామ్, ఆచార్య, బీస్ట్, సర్కస్ అంటూ వరస ఫ్లాపులిచ్చారు పూజా. 2023లో కిసీకా భాయ్ కిసీకా జాన్‌లో మాత్రమే నటించారు. 2024లోనూ పూజా చేతిలో ఒకట్రెండులు మాత్రమే ఉన్నాయి. పూజా హెగ్డే ప్రస్తుతం సూర్య 44లో నటిస్తున్నారు. కార్తిక్ సుబ్బరాజ్ తెరకెక్కిస్తున్న ఈ చిత్ర షూటింగ్ వేగంగా జరుగుతుంది. ఆసక్తికరమైన విషయమేంటంటే.. ఇందులో పూజా హెగ్డే పోర్షన్ పూర్తైంది. సూర్య 44 షూట్ మొదలైన విషయమే చాలా మందికి తెలియదు..

అలాంటిది పుడు ఏకంగా పూజా పోర్షన్ పూర్తైందని చెప్పడం షాకే. ఈ విష యాన్ని స్వయంగా ఈమె చెప్పింది. చడీ చప్పుడు లేకుండా ఇంత పెద్ద లో తన పోర్షన్ పూర్తి చేసారు పూజా హెగ్డే. హిందీలో షాహిద్ కపూర్‌తో దేవాలో నటిస్తున్నారు. ఇవి హిట్టైతేనే పూజాకి ఆఫర్స్ వస్తాయి. తెలుగులో నాగ చైతన్య, కార్తిక్ దండులో పూజా హీరోయిన్‌గా నటించే అవకాశాలున్నాయి.

## దేవర మూవీ చూస్తూ ... అభిమాని హఠాన్మరణం

ఎన్టీఆర్ నటించిన 'దేవర' చిత్రం థియేటర్లలోకి రావడంతో అభిమానులు ఎంతో ఉత్సాహంగా తమ అభిమాన హీరో సినిమా చూసేందుకు థియేటర్ల బాట పట్టారు. అదే విధంగా ఓ అభిమాని కూడా ఎన్టీఆర్ సినిమా చూసేందుకు థియేటర్‌కు వెళ్లాడు. సినిమా చూస్తూ ఎంతో ఎంజాయ్ చేశాడు. ఈలలు, కేకలు వేస్తూ సందడి చేస్తూ ఒక్కసారి కూప్పకూలిపోయాడు. అనుహ్యంగా ఒక్కసారిగా జరిగిన ఓ ఘటనతో థియోటర్లోని ప్రేక్షకులు అవాక్కయ్యారు. ఈ ఘటన కడప జిల్లాలో చోటు చేసుకుంది. నగరంలోని అప్సర థియేటర్‌లో 'దేవర' చిత్రం విడుదల సందర్భంగా అపశృతి చోటు చేసుకుంది. సినిమా చూస్తున్న క్రమంలో ఓ అభిమాని కేకలు వేస్తూ ఒక్కసారిగా కుప్పకూలాడు. వెంటనే అతడిని హుటాహుటిన ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. వ్యక్తిని పరీక్షించిన వైద్యులు అప్పటికే అతడు మృతి చెందినట్లు ధృవీకరించారు. మృతుడు సీకే దీన్నే మండలం జమాల్ పల్లికి చెందిన మస్తాన్ వలిగా గుర్తించారు. ఎంతో ఉత్సాహంగా తమ అభిమాన హీరో జూనియర్ ఎన్టీఆర్ నటించిన 'దేవర' సినిమాను చూసేందుకు వచ్చిన అభిమాని ఇలా హఠాన్మరణం చెందడం అక్కడి వారిని తీవ్రంగా కలిచివేసింది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741